సంపుటము–IV
సమావేశము–III - 15వ శాసన సభ
సంచిక 2

వెల : రూ.11–00
09 డిసెంబరు, 2019
సోమవారం (మొదటి రోజు)
(శక సంవత్సరము–1941
మార్గశిర – 13)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00 లకు)	....	01–01
2.	గౌరవ సభాపతిచే ప్రకటనలు	....	01–01
3.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01–36
4.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	36–37
5.	వాయిదా తీర్మానం – తిరస్కరణ (రాష్ట్రంలో ఉల్లిపాయ ధరలు మరియు నిత్యావసర వస్తువుల ధరల గురించి)	....	38–38
6.	రాష్ట్రంలో మహిళల భద్రతపై స్వల్ప వ్యవధి చర్చ	....	38–88
7.	సభ వాయిదా(మ.2.23 ని.లకు)	....	88–88

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	ః	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	ః	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శి	ః	శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీమతి ఆర్.ఎస్. శైలజ

– – –

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

సోమవారం, డిసెంబర్ 9, 2019

* * *

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

(జాతీయ గీతాలాపనతో సభ ప్రారంభమైనది)

MR.SPEAKER: Now, I would like to make some announcements.

ANNOUNCEMENT - 1

I am to announce to the House lunch is being provided to all the Members in the newly constructed Annexe building ground floor till the end of the session.

ANNOUNCEMENT - 2

I am to announce to the House issuing of visitors and gallery passes is regularised keeping in view of the security and the space constraint in the Legislature building. Members are requested to cooperate.

Question Nos.577(1) and 539(2) are postponed at the request of the Members. Now, Question No.509.

సూళ్లూరుపేట–తిరుపతి మధ్య రహదారి

ప్రశ్న నం.509(3)

శ్రీ కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్యే

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) సూళ్లూరుపేట నుంచడి తిరుపతికి వెళ్లే ఆర్ అండ్ బి రహదారి (సూళ్లూరుపేట–సంతవెల్లూరు రోడ్డు) పూర్తిగా దెబ్బతిన్న కారణంగా సదరు రోడ్డుపై వాహనదారులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు రోడ్డుకు మరమ్మతులు చేపట్టి వెడల్పు చేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా;

ఇ) అయితే, ఎప్పటిలోగా సదరు రోడ్డుకు మరమ్మతులు చేసి వెడల్పు చేయడమవుతుంది?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ ధర్మాన కృష్ణదాస్):

అ) అవునండీ.

ఆ) అవునండీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ట్రాఫిక్‌కు అనువుగా చేయడానికి సంబంధించిన నిర్వహణ పనిని ఏజెన్సీకి అప్పగించడమైనది. పని పురోగతిలో ఉంది. తదుపరి రోడ్డును రెండు వరసలకు వెడల్పు చేయడంకోసం తేది.22.11.2019గల రవాణా, రోడ్లు, భవనాల శాఖ (రోడ్లు.1) శాఖ, జీవోఆర్‌టి నం.304ద్వారా ఎన్‌డిబి సహాయ ఆంధ్రప్రదేశ్ మండల అనుసంధాన మరియు గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు కింద పనిని మంజూరు చేయడమైనది.

ఇ) నిర్వహణ పని 28.02.2020నాటికి పూర్తవుతుంది. రోడ్డు వెడల్పు పనికోసం త్వరలో టెండర్లను పిలవడమవుతుంది. పనిని అప్పగించిన తేదీనుండి రెండు సంవత్సరాల లోపల పనిని పూర్తి చేయడమవుతుంది.

శ్రీ కిలివేటి సంజీవయ్య(SRI KILIVETI SANJEEVAIAH)(సూళ్ళూరుపేట)ః అధ్యక్షా, ధన్యవాదాలు. ముందుగా మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి మా సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సూళ్లూరుపేట–సంతవెల్లూరు రోడ్డు సింగిల్ రోడ్డు కావడంవలన గత అయిదు సంవత్సరాల నుంచి అనేక పర్యాయాలు అనేక ప్రతిపాదనలు ఈ రోడ్డు గురించి అడిగినా కూడా గత ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం చేసింది. ఈ రోడ్డు ప్రధానంగా తిరుపతి వెళ్లే రోడ్డు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో శ్రీ సిటీ సెజ్, మాంబట్టు సెజ్‌లు ఉండడంవలన అక్కడా చాలా ఎక్కువ ట్రాఫిక్ ఉంది. అక్కడ అభివృద్ధి పనులు జరుగుతుండడం వలన ప్రతి రోజూ సుమారు నాలుగువేల నుంచి అయిదువేల భారీ కమర్షియల్ వాహనాలు తిరుగుతుంటాయి. ఆ రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉండడంతో ఆ రోడ్డును డబుల్ రోడ్డు చేయాలని నేను గతంనుంచి ఎన్నో ప్రయత్నాలు చేశాను. కానీ గత ప్రభుత్వానికి కనికరం కూడా కలగలేదు. వారానికి రెండు మూడు ప్రమాదాలు జరిగి కాళ్లు చేతులు విరిగిపోతున్నా, నెలకు కనీసం ఒకరు రోడ్డు ప్రమాదాల్లో చనిపోతుంటే గత ప్రభుత్వంలోని రోడ్డు, భవనాల శాఖ మంత్రిగారు మా జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్నా కూడా ప్రతిపక్ష శాసనసభ్యులు ప్రతిపాదిస్తే ఎందుకు చేయాలా అని ఆ రోడ్డుకు ఎపుడు ప్రతిపాదనలు పంపినా పక్కన పెట్టేవారు. కానీ మా ప్రభుత్వం వచ్చిన తరవాత ముఖ్యమంత్రిగారు ఇలాంటి రోడ్డును వెంటనే వెడల్పు చేయాలనే ఉద్దేశంతో ఎన్‌డిబి ఫండ్స్‌ద్వారా రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయడం చాలా సంతోషం. సూళ్లూరుపేట మండలానికి సంబంధించి సగం పంచాయతీలు అంటే తొమ్మిది పంచాయతీల ప్రజలు ఆ సింగిల్ రోడ్డును బాగా వినియోగిస్తున్నారు.

మా నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన షార్ కేంద్రానికి బెంగళూరు నుంచి వచ్చే శాస్త్రవేత్తలు ఆ రోడ్డు గుండానే ప్రయాణిస్తుంటారు. బెంగళూరు నుంచి షార్ కేంద్రానికి వచ్చే పరికరాలు కూడా ఆ రోడ్డు గుండానే రావాలి. తిరుపతికి వెళ్లడానికి నాయుడుపేట నుంచి వెళ్లాలంటే మరలా 35, 40 కి.మీ. అదనపు దూరం అవుతుంది. అలాంటి ఈ రోడ్డును మంజూరు చేసినందుకు రోడ్లు, భవనాల శాఖమంత్రిగారికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోడ్డు మాత్రమే కాకండా మా నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్లు చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నాయి.

కొండూరు-మాంబట్టు-కాదలూరు రోడ్డును కూడా రెండు వరసలుగా చేయాల్సిన అవసరముంది. సెజ్‌లో ఎపిఐఐసి కేవలం నాలుగు కిలోమీటర్లు మాత్రమే రెండు వరుసలుగా మార్చారు. ట్రాఫిక్ పెరిగింది కాబట్టి మిగిలిన రోడ్డు కూడా రెండు వరుసలుగా మార్చాల్సిన అవసరముంది. కాబట్టి మంత్రిగారు ఆ రోడ్డు విషయాన్ని కూడా సానుకూలంగా ఆలోచించాల్సిన అవసరముంది. ఇటీవల కురిసిన వర్షాలకు తారు రోడ్లు అన్నీ గుంతలు పడిపోయాయి. చాలా రోడ్లు నడవలేని పరిస్థితిలో ఉన్నాయని, ద్విచక్ర వాహనాలు కూడా నడవలేని పరిస్థితిలో రోడ్లు ఉన్నాయని నిన్న పత్రికల్లో కూడా వచ్చింది. కాబట్టి ఈ రోడ్లకు మరమ్మతులు చేస్తే ప్రజలకు ఉపయోగముంటుందని తెలియజేస్తూ ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ **(SRI DHARMANA KRISHNADAS)**: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు వాస్తవమే. గతంలో ప్యాచ్‌వర్క్‌కు కి.మీ.కు రూ.25వేలు ఉంటే దానిని ప్రస్తుతం రూ.40వేలకు పెంచి నాణ్యతా ప్రమాణాలతో ప్యాచ్‌వర్క్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశించడం జరిగింది. రాష్ట్రంలోని పదమూడు జిల్లాలలో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. వారు చెప్పిన రోడ్డు వెడల్పు చేయడానికి నిధుల ప్రాప్తికి వీలైనంత తొందరగా చేసేందుకు ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

విద్యుచ్ఛక్తి రంగంపై కమిటీ

ప్రశ్న నం.489(4)

సర్వశ్రీ మంతెన రామరాజు, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు కింజరాపు, డా.నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు
గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని విద్యుత్ రంగంపై గోపాల్ రెడ్డి కమిటీ నివేదిక వివరాలేమిటి;
ఆ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయ ఇంధన శాఖ మంత్రి (శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి):

అ) విద్యుత్ రంగంపై గోపాల్ రెడ్డి కమిటీ నివేదిక అందింది. నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉంది. కమిటీ సిఫారసులు ఇంకా పరిశీలనలోనే ఉన్నందున ఈ దశలో ప్రభుత్వం వివరాలను వెల్లడించలేదు.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మంతెన రామరాజు(కలవపూడి రాంబాబు) (SRI MANTENA RAMARAJU)(KALAVAPUDI RAMBABU) (ఉండి)ః అధ్యక్షా, విద్యుచ్ఛక్తి రంగంపై నియమించిన గోపాలరెడ్డి కమిటీ నివేదిక ఇంకా అందలేదన్నారు. ఏపీఈఆర్సీ ఆమోదించిన మేరకు అప్పటి ప్రభుత్వంతో విద్యుదుత్పత్తి సంస్థలు, ప్రభుత్వం మధ్య విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వంలో ఎవరున్నా రూల్ పొజిషన్ ప్రకారమే ఒప్పందాలు జరుగుతాయి. ఆ విధంగా విద్యుత్ ఒప్పందాలు జరిగాయి. ఆ కమిటీ నివేదిక వచ్చిన తరవాత మంత్రివర్యులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు) ః అధ్యక్షా, ధన్యవాదాలు. రాష్ట్రంలో విద్యుత్ రంగం చాలా ప్రాధాన్యత గల రంగం. నిత్యావసర వస్తువులాగా మనకు నిత్యం విద్యుత్ అవసరమున్నది. ఒక పూట భోజనం లేకపోయినా ఉండగలం గానీ ఒక గంట కరెంట్ లేకపోతే ఉండలేని పరిస్థితి ఈరోజు ఈ రాష్ట్రంలో ఉంది. 2014లో రాష్ట్ర విభజననాటికి మన రాష్ట్రంలో 22మిలియన్ యూనిట్ల లోటు ఉంటే 2019నాటికి మిగులు విద్యుత్ ఉండే విధంగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అప్పటి ప్రభుత్వం కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాల మీద కమిటీలు వేస్తామని, అవినీతి జరిగిందని అసత్యాలు చెబుతూ వాస్తవాలను వక్రీకరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో.............

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః రామానాయుడుగారూ, మీరు అడిగింది రిపోర్టు కోసం, మంత్రిగారు అందుకు సమాధానం చెప్పారు.

ఉ. 9.10

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) ః అధ్యక్షా, ఇప్పుడు ఆ రిపోర్టు కోసమే నేను చెబుతున్నాను. ఏదైతే మీరు కమిటీలు వేస్తున్నారో, రివర్స్ టెండరింగ్ అంటున్నారో, మీరు చేస్తోన్న పద్ధతులు ఏవైతే ఉన్నాయో, వీటిమీద ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే ముందుకొచ్చే పరిస్థితిలో ఎవరూ ఉండడం లేదు. "అవినీతిని వెలికితీస్తాం, పిపిఏల్లో ఉన్న అవినీతిని వెలికితీస్తాం, అందుకే గోపాల్‌రెడ్డి కమిటి వేశామని" మీరు ఆరోజు ఎంతో ఘనంగా చెప్పారు. ఇప్పుడు మేము అడుగుతున్నాం. ఆరు నెలలు అయింది. ఆరు నెలల్లో మీ గోపాల్‌రెడ్డి కమిటి మీద మీరు ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారు? అంటే గత ఐదు సంవత్సరాల్లో నీతివంతంగా విద్యుత్ ఒప్పందాలు జరిగాయనే వాస్తవాలు మీముందు ఉన్నట్లే కదా.

(మైకు కట్ చేయబడింది)

క్వశ్చన్‌కు సంబంధించిన సమాధానం గురించి గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, మనకున్న ప్రజాస్వామ్య పద్ధతుల్లో కేబినెట్ సబ్‌కమిటీ అనేది వెరీ హై కమిటి. ఈ హై కమిటీ ఒకపక్క నివేదికలు ఇచ్చే పరిస్థితిలో ఉంటే, ఒకపక్క అన్నీ పరీక్షిస్తూ ఉంటే అంత తొందరపడి ఏదో డెడ్‌లైన్ పెట్టినట్లు, ఆ టైంఫ్రేమ్ లోపలే ఏదో చేయాలీ అన్నట్లు వారికి ఆత్రుత ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఏదైనా గానీ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారంగా నిజాలన్నీ కూడా వెలికితీసి, వాటిని పరిశీలించి, ఒక నివేదికను సమర్పించాలన్నప్పుడు ఆటోమేటిక్‌గా టైం పడుతుంది. లేదా ఒకవేళ ఉద్దేశపూర్వకంగా వేరే మలాఫైడ్ ఇంటెన్షన్‌తో చేసేటట్లయితే తొందరతొందరగా ఇచ్చేదానికి కూడా అవకాశం ఉంది. ఇక్కడ ఒక పద్ధతి ప్రకారంగా చేస్తున్నారు. ఈ నివేదిక పేరు గోపాల్‌రెడ్డి నివేదిక కాదు. ఆ నివేదిక ఏమంటే, ఈ Power Purchase Agreements (PPA) ఏవైతే లాస్ట్ మినిట్‌లో హడావిడిగా చేసి ఉన్నాయో, especially Renewable Sector లో దానిమీద ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీలో గోపాల్‌రెడ్డి అన్న ఆయన ఒక సభ్యుడు అని చెప్పి తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి, ప్రతిపక్ష పార్టీ ఉపనేత శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

MR.SPEAKER: Government has given reply. ఆళ్ల రామకృష్ణా రెడ్డి గారు.

(ప్రతిపక్ష పార్టీ ఉపనేత శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఏమి సమాధానం చెప్పింది సర్ అని, ప్రతిపక్ష నేత డా.నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గోపాలరెడ్డి కమిషన్ నివేదిక రాలేదని, రిపోర్టు రాకుండానే సచివాలయంలో సిఎంఓ అధికారులు అక్కడ ప్రెస్‌మీట్ పెట్టి అవినీతి జరిగిందని ఎట్లా చెబుతారు అని, సిఎంఓ అధికారులు ఎందుకు చెప్పారని, , సిఎంఓ ఆఫీసులో ఉన్న ఒక ఉన్నతాధికారి ఎట్లా చెబుతారని అన్నారు.)

ప్రభుత్వం ఏమి చెబుతుందో వినండి. రామానాయుడుగారూ కూర్చోండి. మినిస్టరుగారూ చెప్పండి. Minister is on his legs. ప్రభుత్వం ఏమి చెబుతుందో వినండి.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (SRI BALINENI SRINIVASA REDDY): అధ్యక్షా, ERC చెప్పినట్లుగా గత ప్రభుత్వంలో అమలుచేశామని ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. నేను అడుగుతున్నాను. 2017వ సంవత్సరంలో తేదీ:22.02.2017న ముఖ్య కార్యదర్శిగారు ఎటువంటి PPAలను చేయవద్దని డిస్కమ్స్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఎందుకనంటే అప్పటికి లక్ష్యాలను చేరుకున్నారు, పవన విద్యుత్ రేట్లు పడిపోయాయనే ఉద్దేశంతో ERC ముందు ఉంచిన అప్పటి PPA లను తిరిగి తీసుకోమని చెప్పడం జరిగింది. అధ్యక్షా, అప్పుడు APSPDCL, ERC PPA లను తిరిగి ఇవ్వమని కోరారు. ERC తేదీ:20.03.2017న పిపిఏల ప్రతిపాదనను వెనక్కి ఇచ్చేసింది. తేదీ:04.07.2017న PPA లను మరలా ఆమోదించమని ముఖ్య కార్యదర్శిగారు ఆదేశాలు ఇచ్చారు. అప్పుడు దానిని

కేబినెట్‌లో పెట్టి మళ్లీ రాటిఫికేషన్ చేయడం కూడా జరిగింది. అధ్యక్షా, పై ఆదేశాలకు అనుగుణంగా APSPDCL తేదిః04.08.2017న పిపిఏలను మరలా ERC ముందుంచి ఆమోదం కోరారు. అంటే, కేబినెట్‌లో ఏదైతే ఆరోజు ముఖ్య కార్యదర్శిగారు చెప్పిన దానిని వెనక్కి తీసుకుని రాటిఫై చేసి, మరలా పిపిఏలను వెనక్కి ఇవ్వమని కోరటమనేది ఎంతవరకు సమంజసం? ERC ని కూడా పక్కదోవ పట్టించే పరిస్థితులున్నాయి. గత ప్రభుత్వంలో చేసిన తప్పులన్నీ గమనించాల్సిన అవసరం ఉంది. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇంకా చాలా ఉన్నాయి. గోపాల్‌రెడ్డి కమిషన్ త్వరలోనే నివేదిక ఇవ్వడం జరుగుతుంది. ముందు దానికి వాళ్లని సమాధానం చెప్పమనండి. ERC ఇచ్చినదానికి కట్టుబడి ఉన్నామని ఈరోజు ప్రతిపక్షం మాట్లాడుతోంది. ERC ని తప్పుదోవ పట్టించే పరిస్థితులు ఉన్నాయి. ముఖ్య కార్యదర్శిగారు ఇచ్చినదానిని కూడా కేబినెట్‌లో మార్చి రాటిఫై చేసి ఇవ్వటం కూడా జరిగింది. దానికి ప్రతిపక్షం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి)ః అధ్యక్షా, ఇప్పుడే ఆర్థిక శాఖామంత్రిగారు ఇంటర్‌వీన్ అయి ఒక అత్యున్నతమైన కేబినెట్ సబ్‌కమిటీ వేశాం, చర్చలన్నీ జరుగుతున్నాయి, దానికి తొందర ఎందుకు అని అంటున్నారు. నేను ప్రశ్నకు సంబంధించి అడుగుతున్నాను. మీరు కూడా కొంచెం.. క్వశ్చన్‌లో రాసి ఉన్నదే చెప్పాలంటే, కొద్దిగా అటూ ఇటు రెఫరెన్స్‌లు ఉంటాయి. చెప్పేందుకు కొంచెం మీరు అవకాశం ఇవ్వాలి. మీరు కమిటీ వేశారు. నేను నేరుగా మంత్రిగారిని అడుగుతున్నాను. మీరు కమిటీ వేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో పిపిఏలను సమీక్షించడానికి కేంద్రప్రభుత్వం ఒక కమిటీ వేసింది. ఈ కమిటీ వల్ల ఆంధ్రప్రదేశ్‌కే కాదు, దేశానికి తీవ్రమైన నష్టం జరుగుతుంది.

(అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ ఆ నష్టం మీవల్లే జరిగిందని అన్నారు)

రేపు భవిష్యత్తులో సోలార్, విండ్ పవర్ ఈ దేశంలో ఉత్పత్తయ్యే సమస్య వస్తుందని చెప్పి మీకు కేంద్రప్రభుత్వం నుంచి మంత్రిగారు గాని, కార్యదర్శిగారు గాని లేఖ రాసిన విషయం వాస్తవమేనా? లేఖ రాస్తే, కేంద్రప్రభుత్వం ఏ లేఖ రాసిందో మీరు సభలో చెప్పమని కోరుతున్నాను. ఇది క్వశ్చన్ అధ్యక్షా. ఇంత స్ట్రెయిట్‌గా క్వశ్చన్ అడుగుతున్నాను. ఎందుకు లేఖ రాశారు? రెలవెన్స్ ఏంటి? ఆంధ్రప్రదేశ్‌లో పిపిఏలను సమీక్షించడానికి కమిటీ వేశారు కాబట్టే పిపిఏల సమీక్ష ఎక్కడ జరిగినా సరే అది దేశానికి నష్టం జరుగుతుంది, రేపు భవిష్యత్తులో ఎవరు కూడా ముందుకు రారు, ఇది ప్రమాదకరం అని చెప్పి నాలుగైదు సార్లు ఉత్తరాలు రాశారు. రాస్తే ఏమని రాశారు, మీరు కేంద్రప్రభుత్వానికి ఏమి సమాధానం చెప్పారు? నేను ఫైనాన్స్ మినిష్టరుగారి దారిలోకే వస్తున్నాను. కమిటీ వేసేటప్పుడు కమిటీ రిపోర్టు వచ్చేనంతవరకు ఎవరూ మాట్లాడకూడదు. కమిటీ రిపోర్టు ప్రభుత్వానికి ఇవ్వాలి, తర్వాత ప్రభుత్వం మాట్లాడాలి. ఈరోజు కమిటీ వేశారు. ఆఫీసర్లు ప్రెస్‌మీట్ పెట్టడం చరిత్రలో ఎక్కడా లేదు. అది కూడా రిటైర్ అయిన తర్వాత పనిచేస్తోన్న వ్యక్తులు ఒక సమావేశం పెట్టి "చంద్రబాబునాయుడు పిపిఏలు

అడ్డగోలుగా ఇచ్చారు, ఇంత అవినీతి జరిగింది, ఇంత దోచుకున్నారు" అని మాట్లాడటం ఎంతవరకు సబబు అధ్యక్షా? మేము ఎందుకు అడుగుతున్నామంటే.. (బెల్)

(మైకు కట్ చేయబడింది)

ఒక్క నిమిషం అధ్యక్షా, నేను మాట్లాడటం ఇంకా పూర్తి కాలేదు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః అచ్చెన్నాయుడుగారూ దయచేసి కూర్చోండి. మైకు ఇస్తాను కూర్చోండి. ఫైనాన్స్ మినిస్టరుగారు.

(పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రెస్‌మీట్లు పెట్టే కుటుంబరావు మీ బాబాయా అని అన్నారు)

(సభలో నవ్వులు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) ః అధ్యక్షా, ఈ సమీక్ష అనేది ఎక్కడి నుంచి ప్రారంభం అయిందనేది అందరూ గమనించాలి. ఎందుకంటే సభ, సభతోపాటు రాష్ట్రమంతా కూడా చూస్తున్నారు. మనకు పవన విద్యుత్, సౌర విద్యుత్ ప్రపంచవ్యాప్తంగా మంచివే. ఎందుకంటే పెట్రోలు, డీజిల్ అనేవి వాడకం మంచిది కాదు, అవి ఏదో ఒకరోజు అయిపోయినప్పుడు ఇబ్బందిపడతామనేది ప్రపంచంలో అందిరికీ తెలిసిందే. కాకపోతే పవన విద్యుత్, సౌర విద్యుత్ మనకు రెన్యువబుల్ ఎనర్జీ ఏవైతే ఉన్నాయో వాటికి నేటికి కూడా చాలా ఎక్కువ ధర పడుతోంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా మిగతా దేశాలతో జరిగిన ఒప్పందం ప్రకారం ఈ సంవత్సరానికి ఇంత శాతం చొప్పున మనం రెన్యువబుల్ ఎనర్జీకి వెళతాము, 2020కి మరో ఇంత శాతానికి, 2023కు ఇంత శాతానికి వెళతామని 17శాతం, 12శాతం అని ఈవిధంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది ప్రపంచవ్యాప్తంగా తీసుకున్న నిర్ణయం. అయితే ఇక్కడ మనకేం అయిందంటే గత ప్రభుత్వం ఏ షరతులు అయితే పెట్టిందో, ఏ ఒప్పందం ప్రకారం ఇంత శాతం, అంటే ఒకవేళ 12శాతం అని అనుకోండి. ఎగ్జాట్ ఫిగర్స్ 12, 17శాతాలను సంవత్సరాల వారీగా తర్వాత పేపర్ చూసి చెప్పగలను.

ఉ. 9.20

ఏ శాతమైతే ఉందో ఆ శాతాన్ని దాటి హడావిడిగా అర్ధరాత్రి 41 శాతానికి ఒప్పందం చేశారు. మేము మిగిలిన దేని గురించి ఎంక్వైరీ చేయడం లేదు. 2017లో మార్చి నెలకు జనరేషన్ బేస్డ్ ఇన్సెంటీవ్, జిబిఐ అంటారు. అంటే రెన్యూవబుల్ ఎనర్జీని ఉత్పత్తి చేసే వాళ్లకు ఒక యూనిట్‌కి రూ.50 పైసలు ఇస్తారు. మార్చి 2017కు ఆ కాల పరిమితి ముగిసిందని 15 రోజుల్లో 41 పిపిఏలు ఎంటర్‌పైపోయారు. ఆ ఒప్పందం కూడా ఏ విధంగా ఎంటరయ్యారంటే, ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత మార్చి 31 లోపల ఉత్పత్తి కూడా జరగాలని ఒప్పందం చేసుకున్నారు. ఎక్కడైనా ఒక పవన విద్యుత్తు ప్లాంటును ఏర్పాటు

చేసి ఉత్పత్తిని ప్రారంభించే దానికి 15 రోజుల లోపల వీలు పడుతుందా? పట్టదు. సుమారు ఒకటిన్నర సంవత్సరం పడుతుంది. ఒకటిన్నర సంవత్సరం పట్టే కార్యక్రమాన్ని 15 రోజుల లోపల పూర్తి చేస్తామని ధరఖాస్తు చేసుకుంటారు. దానిని శాంక్షన్ కూడా చేస్తారు. అయితే ఈ లోపు ఏపీడీసీఎస్, ఇపిడిసిఎల్ రేటు ఎక్కువ పడుతుంది అన్నారు. ఎందుకంటే ఒక ప్రక్క రెన్యూవబుల్ ఎనర్జీకి ఇంచుమించు రూ.4.84 ఖర్చవుతుంది. అయితే బొగ్గుతో తయారుచేసే థర్మల్ పవర్‌కి రెండు రూపాయల చిల్లర దాదాపు మూడు రూపాయలు ఖర్చవుతుంది. అప్రాక్సిమేట్‌గా రూపాయి చిల్లర తేడా ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో డిస్కామ్స్ ఏమన్నారంటే, ఇంత ఖర్చుతో కూడిన విద్యుత్‌ను మేము కొనుగోలు చేయలేము అనేది ఒకటి. రెండోది మామూలు బొగ్గుతో తయారు చేసే థర్మల్ పవర్ కంటే ఎక్కువ, దాదాపు ఒక యూనిట్‌కి దాదాపు రూపాయిన్నర రెండు రూపాయల ధర ఎక్కువ పడే దానిని మేము ఇప్పుడు కొనే పరిస్థితిలో లేము. పైగా ఇందులో మరొకటి ఉంది. ఈ రెన్యూవబుల్ ఎనర్జీ అనేది కేవలం ఒక సీజన్‌లో మాత్రమే లభిస్తుంది. అంటే ఎండ బాగున్నప్పుడు సౌర విద్యుత్ బాగుంటుంది. ఎండ లేనప్పుడు సౌర విద్యుత్ జీరో అవుతుంది. గాలి బాగున్నప్పుడు పవన విద్యుత్ బాగుంటుంది. గాలి లేనప్పుడు అది జీరో అవుతుంది. అది జీరో అయినప్పుడు ఇమ్మీడియట్‌గా మళ్లా బొగ్గు నుంచి ఉత్పత్తిని ప్రారంభించాల్సి ఉంటుంది. ఈ బొగ్గు నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌కు ఫిక్స్‌డ్ కాస్ట్ అనేది ఉంటుంది. అంటే మనం వాడినా వాడకపోయినా జనరేటింగ్ కంపెనీలకు ఏదైతే ఇవ్వాలో అది ఫిక్స్‌డ్ కాస్ట్. వాడుతున్నప్పుడు ఇచ్చేది వేరియబుల్ కాస్ట్. ఎప్పుడైతే రెన్యూవబుల్ ఎనర్జీని మనం వాడుకుంటామో అప్పుడు ఆటోమేటిక్‌గా బొగ్గు నుంచి చేసే ఉత్పత్తిని ఆపేయాల్సి ఉంటుంది. బొగ్గు నుంచి చేసే ఉత్పత్తిని ఆపేసిన తర్వాత కూడా బొగ్గుకు సంబంధించిన ఫిక్స్‌డ్ కాస్ట్‌ను రూపాయి చిల్లర చెల్లించాల్సి ఉంటుంది. అంటే ఒక ప్రక్క రూపాయి రూపాయిన్నర ఎక్కువ పవన్ విద్యుత్‌కు పే చేస్తునే మరోప్రక్క ప్యారలల్‌గా బొగ్గు నుంచి చేసే ఉత్పత్తిని ఆపేసినందుకు మనం వాడకపోయినా రూపాయి చిల్లర మనం కట్టాల్సి ఉంటుంది. ఒక యూనిట్‌కు రెండు రూపాయల చిల్లర పడుతుంది. అంటే మనం కొనుగోలు చేసే దాంట్లో సగభాగం పడుతుంది. దీనితోపాటు మరొక ఇబ్బంది ఏమంటే, ఎప్పుడు బ్యాక్‌డౌన్ కావాలో ఎప్పుడు ముందుకు పోవాలో మనకు తెలియదు. సడెన్‌గా ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. కాబట్టి ఇవన్నీ పరిగణనలోనికి తీసుకునే కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాలతో ఒప్పందాలను కుదుర్చుకున్నప్పుడు 2017కు ఇంత శాతం, 2020కి ఇంత శాతం, 2024 నాటికి ఇంత శాతమని ఒప్పందాలను చేసుకున్నారు. ఆ శాతం దాటి ఇంచుమించు డబుల్‌కు వెళ్లిపోయింది. మేమెవ్వరం ఈ రెన్యూవబుల్ ఎనర్జీని తప్పని అనడం లేదు. కాకపోతే దాంట్లో ప్రాక్టికాలిటి కూడా ఉంటుంది. ప్రాక్టికల్‌గా దానిని అమలు చేసే పరిస్థితి ఉండాలి. ప్రాక్టికల్‌గా మన దగ్గర ఆ డబ్బులుండి దానిని కొనే పరిస్థితిలో ఉండాలి. స్వీడాన్, ఫిన్లాండ్ లాంటి దేశాలలో ఖర్చులేమి పెద్దగా ఉండవు. వారి జనాభా చాలా తక్కువ ఉంటుంది. ఆర్థికంగా బ్రహ్మాండంగా బాగుంటారు. వాళ్లకు మూడు రూపాయలు కాకపోతే ఆరు రూపాయలు పెట్టి పవన విద్యుత్‌ను కొనే శక్తి ఉంటుంది. మన దేశానికి మన రాష్ట్రానికి ఆ శక్తి లేదు. ఆ శక్తి ఇంకా తక్కువ ఎందుకు అయ్యిందంటే, వాళ్ల ప్రభుత్వం (తెలుగుదేశం ప్రభుత్వం) అధికారంలో

ఉన్నప్పుడు విచ్చలవిడిగా వేల కోట్ల రూపాయలను, ఇంచుమించు దానిని నష్టాల్లోకి తీసుకొచ్చి డిస్కామ్‌లను కుప్పకూల్చే పరిస్థితికి తెచ్చారు. వాళ్లు కట్టాల్సిన బిల్లులు రూ.4900 కోట్లను గత నెలలో ఈ ప్రభుత్వం చెల్లించింది. ఇటువంటి పరిస్థితుల్లో మనం ఏమన్నామంటే, ఒక్కసారి పరిశీలించి, ఏదైతే ఎక్కువ రేట్లకు ఒప్పందాలను చేసుకున్నామో, వాళ్లు గానీ మనం గానీ కూర్చొని దానిని సమానంగా, అంటే ప్రభుత్వం కొనేదానికి అవకాశం ఉండేటట్లు వాళ్లు ఇచ్చే దానికి అవకాశం ఉండేటట్లు, బొగ్గుతో ఆల్‌రెడీ ఉన్న సంస్థలు జరిగేదానికి అవకాశం ఉండేట్లు ఇవన్నీ కూర్చొని చేయాలని ఒక నివేదికను తెప్పించుకుంటే, దానికి పొద్దున లేచినప్పటి నుంచి ఏదో తప్పు జరిగిపోయిందంటూ, అంటే వాళ్ల ఉద్దేశమేమిటి? వాళ్లు ఏమి దోపిడీ చేసినా మేము ఊరకుండాలి చప్పట్లు కొట్టాలి. వాళ్లు ఏమన్నా చేయనీ ఆ డిస్కామ్‌లతో ఏమి జరిగినా మేము సంతోషపడి అబ్బా బ్రహ్మాండంగా చేశారని చెబితే అప్పుడు వాళ్లు సంతోషపడతారు. వాస్తవాలను చెబితే మాత్రం వాళ్లు సంతోషపడరు. రెండోది 2014–15కు డిస్కామ్‌ల నష్టాలు రూ.9 వేల కోట్లు. 2018–19 వారి అయిదు సంవత్సరాల పరిపాలన తర్వాత డిస్కామ్‌ల నష్టాలు రూ.29 వేల కోట్లు. అంటే వారి అయిదు సంవత్సరాల పరిపాలనా కాలంలో డిస్కామ్‌లను రూ.20 వేల కోట్ల నష్టాల్లోకి తీసుకొచ్చి మళ్లా పవన విద్యుత్‌ని కొనండి, సౌర విద్యుత్‌ని కొనండి అంటే కొనేదానికి మాకేమి ఇబ్బంది లేదు. కానీ కొనే దానికి మన దగ్గర డబ్బులు ఉండాలి కదా! ఇది గాక మళ్లీ కొత్తగా.. కేంద్రం లేఖలో ఏమని రాసింది? ఒకవేళ ఏదైనా అవినీతి అంటూ జరిగి ఉంటే దానిని పరిశీలించి చర్యలు తీసుకోండని కూడా ఆ లేఖలో ఉంది. అది వాళ్లు చూసుకున్నట్లు లేరు. తర్వాత వాళ్లు ఏమంటారంటే, అధికారులు ఎందుకు అంటారు. కొన్ని కొన్ని సబ్జెక్టులను అవసరమైనప్పుడు స్పెషలిస్టులు ఆటోమేటిక్‌గా అటెండ్ చేస్తారు. చేసి ఉంటారు. మినిస్టర్ గారికి బిజినెస్ రూల్స్‌లో అధికారాలు ఉన్నాయి. **Minister can ask the Secretary and Government officials to represent, it is there in Rules. There is nothing wrong in it.**

వాళ్ల ప్రభుత్వంలో ఐటీ గ్రిడ్స్ కేసు జరిగినప్పుడు ఆర్‌టిజిఎస్ సిఇఓ విజయానంద్ గారు, అహ్మద్‌బాబు గారు ఎందుకు ప్రెస్‌మీట్ పెట్టారు. సేమ్ లాజిక్ కదా! వాళ్లకొక రూలు మనకొక రూలా? ఎట్లా ఉంటుంది? ఆ రోజు వాళ్లు కూడా చేశారు కదా అంటే వాళ్లు చేస్తేనేమో బాగుంటుంది, వేరే వాళ్లు ఏమి చెప్పినా తప్పుగా ఉంటుంది. వాళ్ల రూల్స్ బుక్ అది. సపరేట్ బిజినెస్ రూల్స్ వాళ్లకు ఉన్నాయి. వాళ్లు ఏ తప్పు చేసినా కరెక్టు, వాళ్లు ఏది చేసినా అందరూ మెచ్చుకోవాలి. మేము ఎంత కరెక్టుగా చేసినా అది తప్పు. వాస్తవానికి రెన్యూవబుల్ ఎనర్జీ అనేది కరెక్టు, దానిని ఎవ్వరం కాదనడం లేదు. కాకపోతే విచిత్రమైన విపరీతమైన స్థాయిలో దానిని పర్చేజ్ చేయడం, మనం డబ్బులను కట్టలేని పరిస్థితుల్లో చేయడం, దాని వల్ల మొత్తం డిస్కామ్‌లను కుప్పకూల్చే పరిస్థితుల్లోకి తీసుకురావడం జరుగుతుంది. అట్లా కాకుండా బ్యాలెన్స్‌లోకి తీసుకొచ్చి, అన్నీ సిస్టమేటిక్‌గా జరగాలనే విధానాన్ని అనుసరించేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

అలాగే విద్యుత్‌ను ఉత్పత్తి చేసి మనకు సరఫరా చేస్తున్న జెన్‌కో మరియు వివిధ ప్రైవేటు కంపెనీలకు కట్టాల్సిన బాకీల వివరాలను చూద్దాము. 2014-15 సంవత్సరానికి రూ.3910 కోట్లు, 2018-19కి వచ్చేటప్పటికి రూ.21,540 కోట్లను కట్టాల్సిన పరిస్థితిని తీసుకొచ్చారు. డిస్కామ్‌లకు అంటే సరఫరా చేసే కంపెనీలకు రూ.9 వేల కోట్ల నష్టాలు ఉంటే 2018-19కి వచ్చేసరికి రూ.29 వేల కోట్లు చేశారు. అంటే రూ.9 వేల కోట్ల నుంచి రూ.29 వేల కోట్లకు పెంచారు. ఇక్కడ ఇరవై వేల కోట్లు, అక్కడ ఇరవై వేల కోట్లు, ఇది గాక అందరికీ తెలుసు పవర్ కంపెనీలకు ఇచ్చే సబ్సిడీ అనేది నాలుగు వేల చిల్లర కోట్లో అయిదు వేల కోట్లో అప్పుడు ఖర్చయ్యేది. ఇప్పుడు అది పది వేల కోట్లు కావాల్సి ఉంటుంది. ఇవన్నీ ఉన్నాయని తెలిసి కూడా గత సంవత్సరం వాళ్లు కేటాయించింది రూ.2500 కోట్లు. దాంట్లో రూ.1250 కోట్లను కూడా ఖర్చు చేయలేదు. సబ్సిడీకి ఇంత కేటాయించాలని తెలిసి కూడా సరైన కేటాయింపులను చేయలేదు. ఈ రోజు డిస్కామ్‌లను పెట్టాలి, కరెంటు సరఫరా చేయాలంటే ఎక్కడ నుంచి చేయగలుగుతారు? రెండు నెలల క్రితం ఒకసారి సడెన్‌గా కొద్దిగా బ్రేక్‌డౌన్స్ వచ్చాయి. అప్పుడు ఏదో చాలా జరిగిపోయిందని అల్లరల్లరి చేశారు. ఎందుకు జరిగింది? ఇదిగో ఇందువల్ల జరిగింది. 9 వేల కోట్లు ఏదైతే డిస్కామ్‌లకు ప్రభుత్వం కట్టాల్సిన డబ్బులు ఉన్నాయో, రూ.29 వేల కోట్లకు వాళ్లు అప్పులు తీసుకొచ్చారు కాబట్టి మనం బయటి నుంచి కొనేదానికి ఇబ్బందైయింది. ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి గారు సమీక్షించి రైతులకు ఇబ్బందవుతుందని చెప్పిన తర్వాత అప్పటికప్పుడు అర్ధరాత్రి రూ.4900 కోట్లను చెల్లించి, పోయిన నెల ఒకటో తారీకు నుంచి సక్రమంగా విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకున్నామని తమరికి మనవి చేస్తున్నాను. దయచేసి గౌరవ ప్రతిపక్ష సభ్యులు ప్రతి దానిని రాజకీయం చేయకుండా సిస్టమేటిక్ ప్రశ్నలడిగితే సిస్టమేటిక్‌గా సమాధానం చెప్పడం జరుగుతుంది.

(గౌరవ ప్రధాన ప్రతిపక్షనేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

MR.SPEAKER: Government has given elaborate reply. దీని మీద మీరు మళ్లీ మాట్లాడాలనుకుంటే you can come in another form, Government has given sufficient reply.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైక్ లేకుండా): ఈ ప్రశ్నతో ఆర్థికశాఖా మంత్రిగారికి సంబంధం లేకపోయినా ఆయన సమాధానం చెప్పారు.

MR.SPEAKER: Government has a collective responsibility.. అది మీరు తెలుసుకోండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైక్ లేకుండా): మంత్రి గారు అర గంటసేపు మాట్లాడారు. మా నాయకుడికి కూడా అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): మీరు వేరే రూపంలో రండి.

(గౌరవ ప్రధాన ప్రతిపక్షనేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): చంద్రబాబు నాయుడు గారూ ప్రభుత్వం వారి దగ్గర ఉన్న సమాధానాన్ని ఎలాబరేట్‌గా చెప్పారు. దాని మీద మీరు మాట్లాడాలనుకుంటే మరొక రూపంలో రండి. ఇబ్బంది ఏమి లేదు.

(అంతరాయం)

ఉ. 9.30

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

ప్రశ్న నంబరు : 625(5)

సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే
గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :
(అ) ప్రసుత్తమున్న ఉపాధ్యాయ ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేసేందుకు మెగా డిఎస్‌సి నిర్వహణకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా :
(ఆ) రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించే వరకు విద్యా వాలంటీర్ల నియామకానికి ఏదైనా ప్రతిపాదనలు ఉన్నాయా :
(ఇ) అయితే, ఆ వివరాలేమిటి ?

గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి (డా. ఎ.సురేష్) :
(అ) లేదండీ
(ఆ) అవునండీ
(ఆ) 7028 మంది విద్యా బోధకుల (సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు గాను 4094 మంది మరియు స్కూల్ అసిస్టెంట్లు / భాషా పండిట్లకు గాను 2934 మంది) నియామకానికి సంబంధించిన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH): అధ్యక్షా, ఖాళీల భర్తీ విషయమై గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చిన వెంటనే భర్తీ చేయడం జరుగుతుందని హామీ ఇచ్చి ఉన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో అవసరం మేరకు ఖాళీలను భర్తీ చేయుటకు క్యాలెండర్ ఇయర్‌ను రూపొందించాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అది కేవలం విద్యా శాఖకు సంబంధించినదే కాదు అన్ని శాఖలకు సంబంధించిన ఖాళీలను భర్తీ చేయడానికి ఒక రోడ్ మ్యాప్‌ను కూడా వేసుకోవడం జరిగింది. అందులో భాగంగానే ఈ రోజు వాలంటీర్లను నియమించాము. సుమారు ఏడు వేల మంది అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్‌ను నియమించుకునేందుకు మూడు నెలల క్రితమే ప్రతిపాదనలు తయారు చేసి ఆర్థిక శాఖకు పంపించడం జరిగింది. తదుపరి కార్యక్రమంలో వీటిని భర్తీ చేస్తాం. గౌరవ సభ్యులు అడిగినట్లు ఇప్పుడు ఉన్న మెగా డీఎస్‌సీ 2018 ప్రకారం త్వరలోనే ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది, 7900 ఖాళీలకు సంబంధించి సర్టిఫికేట్ పరిశీలన పూర్తి అయింది, కోర్టు కేసులు ఉన్న కారణంగా వీటిని ....

శ్రీ నారా చంద్రబాబు నాయుడు **(SRI NARA CHANDRABABU NAIDU)** : అధ్యక్షా, దీనిమీద **Truth alone will endure, all the rest will be...... (mike cut)**

మిస్టర్ స్పీకర్**(MR.SPEAKER)**: మీరు ప్రొటెస్ట్ చేయాలి సార్... మినిస్టర్ గారు చెప్పిన రిప్లైతో మేము ఏకీభవించడం లేదు అందుకు మేము నిరసన తెలియజేస్తున్నామని మీరు వెళ్లవచ్చు. **Dont go in details.**

శ్రీ నారా చంద్రబాబు నాయుడు **(SRI NARA CHANDRABABU NAIDU)** : అధ్యక్షా, అదే చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్**(MR.SPEAKER)**: ప్రొటెస్ట్ చేసే అధికారం మీకు ఉంది. మీరు **detailed**గా మాట్లాడాలంటే **come in another form** అన్నాను.

(సభ్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి తమ స్థానం నుండి లేచారు.)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి **(SRI ANAM RAMANARAYANA REDDY)**(వెంకటగిరి): అధ్యక్షా, విద్యుత్ శాఖ పీపీఏల పై సంబంధిత శాఖ మంత్రి గారు సమాధానం చెప్పడం జరిగింది. గౌరవ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ కొన్ని ప్రత్యేకమైన ప్రశ్నలు లేవనెత్తడంతో ఆర్థికశాఖ మంత్రి గారు కొంత సమాధానం చెప్పాల్సిన అవసరం వచ్చింది. ఎందుకంటే అర్థిక వనరులు, గత ఐదు సంవత్సరాలలో పెట్టిన పెట్టుబడులు, వచ్చిన నష్టాలు, ప్రభుత్వంపై ఆర్థిక భారం, ఇటీవలి కాలంలో రైతుల సంక్షేమం కోసం నిధులను తిరిగి డిస్కామ్స్‌కు ఇవ్వడంలో ప్రభుత్వం ఏ విధంగా పనిచేసిందన్న విషయంలో ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ మంత్రి గారు సవివరంగా సభ ద్వారా చెప్పడం జరిగింది. విద్యుత్ శాఖ మంత్రి గారే సమాధానం చెప్పాలి, ఆర్థిక శాఖ మంత్రి గారు ఎందుకు చెప్పాలి అంటే ఆయన ఆర్థిక శాఖతో పాటుగా శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా కూడా పనిచేస్తున్నారు. ఈ సభలో ముఖ్యమంత్రి గారి తరువాత సభ నిర్వహణలో ప్రధానమైన పాత్ర నిర్వర్తించాల్సింది శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారే అధ్యక్షా. ఆ క్రమంలో ఆర్థిక శాఖా మంత్రి గారు ఉన్న విషయాలను ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తే దానికి ఆయన ఎవరు

చెప్పడానికి, ఎందుకు చెప్పాలి అనడం సరైనది కాదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు కానీ సభ్యులు కానీ తెలుసుకోవాలి. వారు కూడా సీనియర్ సభ్యులు. వారికి సభ నడిచే విధానం తెలుసు. వారు ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఈయమని అడుగుతున్నారు, మీ అభీష్టం మేరకు, మీ ఆలోచన మేరకు మీరు ప్రొటెస్ట్ చేయడానికి మీరు అనుకుంటే అవకాశం ఇవ్వచ్చు. నాకు తెలిసినంత వరకు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రొటెస్ట్ చేసేటటువంటి పద్ధతి లేదు. కొత్త సంప్రదాయానికి తెర తీస్తున్నారు. మీరు అనుమతించే పని అయితే దానిని మేము ఎవరము కాదనలేము. కాని ఇటువంటి కొత్త సంప్రదాయాలను మీరు ప్రారంభిస్తే మా సభ్యులు కూడా అనేక సందర్భాల్లో ఈ కొత్త సాంప్రదాయాలనే కోరుతారు. మరొక రకమైన సాంప్రదాయాన్ని కూడా మీరు ప్రవేశపెట్టవలసి వస్తుంది. వీటన్నింటినీ పరిగణన లోకి తీసుకుని ప్రొటెస్ట్‌కు అవకాశం ఉందా లేదా అనే విషయాన్ని మీరు పరిశీలన చేయాలి. మీరు ప్రతిపక్ష నాయకులకు పదేపదే చెప్పారు. మీరు వేరే రూపంలో రండి మీకు సభలో ప్రసంగించేందుకు అవకాశం ఇస్తామని చెబుతుంటే ఆ అవకాశాన్ని వదులుకొని ప్రొటెస్ట్ పేరుతో సభను తప్పుదారి పట్టించే పరిస్థితిలో ఉన్నారు. ప్రొసీజర్‌ను డీవియేట్ చేసే పరిస్థితులు ఉన్నాయి కాబట్టి గౌరవ శాసనసభాపతి గారిని లేనటువంటి సంప్రదాయంలో తమరు భాగస్వాములు కావద్దని నేను కోరుతున్నాను.

ఉ. 9.40

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): రామకృష్ణారెడ్డి గారూ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానం ముందు నిలబడి మా నాయకుడి ప్రసంగాన్ని మధ్యలో ఆపారు, మా నాయకుడికి మైకు ఇవ్వండి అన్నారు)

MR.SPEAKER: No please... You please come in another form. నేను ఇంతకు ముందే చెప్పాను.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (మైకు లేకుండా): సార్, మధ్యలో మైకు కట్ చేశారు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): నేను మొట్టమొదట్లోనే చెప్పాను. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రొటెస్ట్ ఉండదని చెప్పాను. అయినా మీరు ప్రొటెస్ట్ పేరుతో మరలా సబ్జెక్టు లోకి వెళుతున్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) (మైకు లేకుండా): సంప్రదాయాలు లేవా అండీ?

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): రామకృష్ణా రెడ్డి గారూ చెప్పండి.

శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే) (SRI ALLA RAMAKRISHNA REDDY)(RK)(మంగళగిరి)ః ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు ముందుగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి ప్రత్యేక ధన్యవాదాలు మేము తెలియచేసుకుంటున్నాము. ఎందుకంటే వచ్చే సంవత్సరం నుంచి.....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః చంద్రబాబు నాయుడు గారూ, ఏ సంప్రదాయమైనా bad precedent కాకూడదు. No, I am not allowing you.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) (మైకు లేకుండా)ః ఇది పద్ధతి కాదు. నా అభిప్రాయం చెప్పాలి కదా?

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః మీ అభిప్రాయం చెప్పండి. You come in another form.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) మైకు లేకుండా)ః ఇంకో ఫార్మ్‌లో వస్తాము. మీరు అనుమతిస్తారా, లేదా అది వేరే విషయం.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః మీరు క్వశ్చన్ అవర్‌ని స్టాల్ చేయడం మంచిది కాదు. చంద్రబాబు నాయుడు గారూ, చాలా ప్రశ్నలున్నాయి. దయచేసి వాళ్ల అవకాశాలను, వాళ్ల హక్కులను మీరు గ్రాబ్ చేయకండి. It is not correct. చాలా మంది సభ్యుల ప్రశ్నలున్నాయి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) (మైకు లేకుండా)ః మీరు మా హక్కులను హరిస్తున్నారు.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (మైకు లేకుండా)ః ఇది మా ప్రశ్న సార్.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః నేను కాదనడం లేదు. కాకపోతే ప్రశ్నోత్తరాల సమయంలో ప్రొటెస్ట్‌ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదు.

శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే) (SRI ALLA RAMAKRISHNA REDDY)(RK)(మంగళగిరి)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మేము ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాము. ఎందుకంటే వచ్చే సంవత్సరం నుంచి ఒకటో తరగతి నుంచి

ఆరో తరగతి వరకు ఇంగ్లీషు మీడియమ్‌లో బోధన చేయించడమన్న దానిని ప్రవేశ పెట్టడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్న చర్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. మెగా డిఎస్సీ మీద అడిగిన ప్రశ్నకు సంబంధించి గౌరవ మంత్రి గారు చాలా స్పష్టంగా మెగా డిఎస్సీ అనేది చెబుతూ ప్రతీ సంవత్సరం జనవరి నెలలో....

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) (మైకు లేకుండా)ః నాకు మాట్లాడటానికి అవకాశమివ్వరా? అంటే మిమ్మల్ని పొగిడితే.... కాదండీ ఏకపక్షంగా మాట్లాడటానికి మీరు అవకాశాలు ఇస్తున్నారు. రాష్ట్రంలో ***. వీళ్లు కూడా *** (కొంత మంది అధికార పక్ష సభ్యులనుద్దేశించి).

(శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః ముందు ఆయన చెప్పేది వినండి. కావాలంటే మీరు తరువాత మాట్లాడుదురు.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) ః లీడర్ ఆఫ్ అపోజిషన్‌కి అవకాశం ఇవ్వరా సార్?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) (మైకు లేకుండా)ః ఇది పద్ధతి కాదు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః దయచేసి మీరు గమనించండి. సభ్యులు ఎవరైనా మధ్యలో మాట్లాడుతుంటారు. శాసనసభలో జరుగుతూ ఉండేదే. ఎక్కడైనా జరుగుతూ ఉంటే ***అని గౌరవ సభ్యులను సాక్షాత్తూ ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం గౌరవప్రదం కాదు.

(ఇది గౌరవప్రదమా అంటూ శ్రీ నారా చంద్రబాబు నాయుడు తమ స్థానం నుండి ప్రక్కనే ఉన్న శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి స్థానం వైపుకు వచ్చారు)

MR.SPEAKER: Please restrain your seats.

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి (SRI ANAM RAMANARAYANA REDDY): సార్, దయచేసి నా సీటు మార్చండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): రామనారాయణ రెడ్డి గారు మాట్లాడుతున్నారు. దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) (మైకు లేకుండా): స్పీకర్ గారూ మీరు మా మాట కూడా వినాలి.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి (SRI ANAM RAMANARAYANA REDDY): దయచేసి నా సీటు మార్చండి. మీరు నా సీటు మార్చకపోతే ఏమవుతుందంటే, నా వద్దకు సభ్యులు వస్తే పరవాలేదు మాట్లాడతాను. ప్రతిపక్షనాయకుడే నా పక్కకు వచ్చి నిలబడితే నేను ఏమి మాట్లాడగలను? మీరు గమనించండి. పై నుంచి మీరు చూస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు గారు నా సీటు పక్కకు వస్తే నాకు మాట్లాడేంత ధైర్యం ఉందా? నాకు అంత శక్తి ఉందా? వారి ముందు నేను చాలా చిన్నవాణ్ణి. ఆయన వచ్చి నా పక్కన నిలబడితే నేను ఎక్కడ మాట్లాడేది? దయచేసి ***అనే పదాన్ని వారు ఉపసంహరించుకుంటే గౌరవంగా ఉంటుంది. లేకుంటే తమరైనా రికార్డుల్లో నుంచి తొలగించండి. అధ్యక్షా, మీరైనా ***అన్న పదాన్ని తొలగించండి. లేకుంటే వారిని ఉపసంహరించుకోమనండి. ఇది ఈ సభకు గౌరవప్రదం కాదు. ఇంత అన్యాయం అయితే ఎట్లా సార్, అంత పెద్దాయన వచ్చి నా పక్కన నిలబడితే నేనేమి మాట్లాడతాను సార్? ఇది ఈ సభలో జరిగే పనేనా?

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): ***అన్న పదాన్ని expunge చేస్తున్నాను.

(టిడిపి సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): మీరు బిజినెస్ నడిపించండి ప్లీజ్. దయచేసి కూర్చోండి.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY) : సార్, క్వశ్చన్ అవర్‌లో వాళ్లు గోపాల్ రెడ్డి కమిటీ గురించి అడిగారు. అప్పుడు మంత్రి గారు చాలా సావధానంగా సమాధానం ఇచ్చారు. తరువాత రామానాయుడు గారు, అచ్చెన్నాయుడు గారు లేచి ప్రభుత్వం పైన బురదచల్లే కార్యక్రమం చేశారు. అంటే విద్యుచ్ఛక్తి సమస్యలన్నీ మావల్లే వచ్చాయని బురదచల్లుతున్నది వాళ్లా, కాదా? బురదచల్లే కార్యక్రమం అంతా వాళ్లు చేసిన తరువాత ఫైనాన్స్ మినిస్టర్ గారు చాలా

*** Expunged as ordered by the Chair

స్పష్టంగా ఏరకంగా వాళ్లు డిస్కమ్‌లను గానీ, అన్నింటినీ నిర్వీర్యం చేశారో వివరంగా చెప్పారు. వాళ్ల బాధేమిటి? మరలా ఏదో విధంగా ఈ సభను డిస్టర్బ్ చేయాలి. ***పదం వాడటం, తరువాత ఒక గౌరవ సీనియర్ సభ్యుడి దగ్గరకు వెళ్లి దౌర్జన్యం చేయడం ఇదా వాళ్ల సంస్కృతి? ఈ రకంగా వాళ్లు సభను ఏ విధంగా డిక్టేట్ చేస్తారు? మిమ్మల్ని కూడా బెదిరిస్తున్నారు.

(శ్రీ అంబటి రాంబాబు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

శ్రీ అంబటి రాంబాబు (**SRI AMBATI RAMBABU**) (సత్తెనపల్లి)ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు ....

(టిడిపి సభ్యులచే అంతరాయం)

మీరు (టిడిపి సభ్యుల నుద్దేశించి)ఒక్క మాట సావధానంగా వింటే బాగుంటుంది. మీ తరపునే చెబుదామని అనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్(**MR.SPEAKER**)ః చెప్పండి. క్రాస్ టాక్ ఎవరూ చేయవద్దు.

శ్రీ అంబటి రాంబాబు (**SRI AMBATI RAMBABU**) ః రామానాయుడు గారంటే మాకు చాలా అభిమానం. గౌరవ ప్రతిపక్ష నాయకులు చాలా సీనియర్ సభ్యులు. ఏ విధమైన సందేహం లేదు. ఈయన ఎవరో ఎక్కడో మాట్లాడితే ఆయనతో ఈయన మాట్లాడతారేంటి ఒకటి. రెండవది రామనారాయణ రెడ్డి గారు మాట్లాడుతుంటే ఏమిటి, ఏమిటి అని చంద్రబాబు నాయుడు గారు ఆయన స్థానం వైపు వెళ్లడమేమిటండీ నాకర్థం కాదు. ఇది ధర్మమేనా? అచ్చెన్నాయుడు గారు అడ్డం వచ్చారు. అడ్డం రాకపోతే ఏమి జరిగి ఉండేదో నాకర్థం కాలేదు. పక్కసీటులో ఉన్న రామనారాయణ రెడ్డి గారు మాట్లాడుతుంటే గౌరవ సభ్యులు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి ఏమిటి, ఏమిటి అని వారి స్థానం వద్దకు వెళితే ఇది సభా సంప్రదాయమేనా, నాకు అర్థం కాలేదు. **It is very serious matter.** చంద్రబాబు నాయుడు గారు అడుగులు ముందుకు వేసి **gesture** చేసి వారి మీదకు వస్తుంటే మీరు పిల్లకాయ కాక పెద్దకాయ ఎట్లా అవుతారో చెప్పమని నేను అడుగుతున్నాను. మీరు ఆ రకంగా **gestures** ఇస్తు నిండు శాసనసభలో ఆ విధంగా మాట్లాడటం ధర్మమేనా? దీనికి తక్షణమే ప్రధాన ప్రతిపక్ష నాయకుడు క్షమాపణ చెప్పవలసిన బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను. వారు ఆ విధంగా మాట్లాడటం ధర్మం కాదని మనవి చేస్తున్నాను. మీదకు వెళ్లిపోతారా, నాకు అర్థం కాదు. ఏంటీ వెళ్లలేదా? ఒకసారి రెవ్యూ చేయండి. అచ్చెన్నాయుడు గారు వచ్చి అడ్డం పడ్డారు కాబట్టి సరిపోయింది గానీ లేదంటే **gestures** ఏమిటండీ నాకు అర్థం కాలేదు. ఇది ధర్మం

*** Expunged as ordered by the Chair

కాదు. ఏదో రకంగా బెదిరించాలని మా మాజీ ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తే బెదరడానికి ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరు అని గుర్తు పెట్టుకోమని మనవి చేస్తున్నాను. ఏమిటండీ ఇది? ముందుకు జరుగుతారా, తమ సీటులో నుంచి బయటకు వస్తారా? దీనికి వారు క్షమాపణ చెప్పాలి.

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH) : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సప్లిమెంటరీలో మెగా డిఎస్సీకి సంబంధించి వారు అడగటం జరిగింది. ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా ప్రతీ సంవత్సరం ఖాళీలు ఏవైతే ఉన్నాయో ఖాళీలన్నీ అంచనా వేసి లేటెస్ట్ వేకెన్సీ పొజిషన్ తీసుకుని ఒక క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్ తయారు చేసుకుంటూ నిర్దిష్ట కాలంలో రిక్రూట్‌మెంటు చేయాలి. ఇది విద్యాశాఖకు సంబంధించే కాదు. ప్రతీ శాఖకు క్యాలెండర్ ఆఫ్ రిక్రూట్‌మెంటు ఒకటి తయారు చేయాలని చెప్పడం జరిగింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఆరు నెలల కాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారు దీర్ఘకాలంగా పరిష్కారం కాని ఉపాధ్యాయుల స్థితిగతులను మెరుగుపరచే దిశగా 15,000 పదోన్నతులకు ఆదేశాలివ్వడం జరిగింది. 16 సంవత్సరాల నుంచి పరిష్కారం కాని సమస్యలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా తెలుగుభాష మీద వారు మాట్లాడుతున్నారు. తెలుగు భాష నశిస్తున్నది, తెలుగు భాషను తొక్కేస్తున్నారని చెబుతున్నారు. తెలుగుభాషా పండితులకు 16 సంవత్సరాల నుంచి ఎందుకు ప్రమోషన్లు ఇవ్వలేదో వారు సమాధానం చెప్పవలసిన అవసరముంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): సార్, సభ గౌరవం పోతున్నది.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): సభా గౌరవాన్ని నిలబెట్టే విషయంలో మీరు నాకు చెప్పవలసిన అవసరం లేదు. సభా గౌరవాన్ని ఏ విధంగా కాపాడాలో నాకు తెలుసు. దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) (మైకు లేకుండా): స్పీకర్ గారూ ఇది కరెక్టు కాదు. సభా గౌరవాన్ని మీరు కాపాడతారని అంటున్నారు. సభా గౌరవాన్ని కాపాడటమనేది సభ్యులందరి కలెక్టివ్ రెస్పాన్సిబులిటీ.

ఉ. 9.50

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

డా.ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH): గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చిన రెండు నెలల్లోనే ఆ ఫైల్‌ను తీసుకొనిరమ్మన్నారు. 12,000 భాషా పండితులకు మా ప్రభుత్వం ప్రమోషన్స్ ఇచ్చిందన్న విషయాన్ని ఈ సభాముఖంగా అందరికీ తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఎక్కడా లేనివిధంగా 12,000 పోస్టులను మంజూరుచేయడమే కాదు, ఇప్పటికే తొమ్మిది వేల మందికి ప్రమోషన్స్ ఇచ్చాం. రెండువేల మంది ఎస్‌జీటీలకు కూడా ప్రమోషన్స్ ఇచ్చాం. మొత్తంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉపాధ్యాయుల స్థితిగతుల్ని ఏవిధంగా మెరుగుపరచాలని మేనిఫెస్టోలో చెప్పామో దాన్ని అక్షర సత్యంగా, తూ.చా.తప్పకుండా పాటిస్తూ, ఆరు నెలల కాలంలోనే మేము చేసి చూపించామని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. స్కూల్ అసిస్టెంట్స్‌కే కాదు, గ్రేడ్ టూ హెచ్‌ఎంలకు కూడా ప్రమోషన్స్ ఇచ్చాం. స్కూల్ అసిస్టెంట్స్, గ్రేడ్ టూ హెచ్‌ఎంలు 15,000 పోస్టులు ఉంటే వాటిని అప్‌గ్రేడ్ చేస్తూ అనుమతులిస్తే, ఇప్పటికి 6,500 పోస్టులకు ప్రమోషన్స్ ఇచ్చామని, ప్రమోషన్స్ పొందినవారు వారి వారి స్థానాల్లో పనిచేస్తున్నారనీ మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు పోడియంను వదలి వారి వారి సీట్లల్లో ఆసీనులయ్యారు)

అలాగే భాషా పండితుల ప్రమోషన్స్ ఏవైతే ఉన్నాయే వారి సమస్యల్ని, ఇబ్బందుల్ని కచ్చితంగా పరిష్కారం చేయాలని రెండుసార్లు ముఖ్యమంత్రి గారు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈరోజు రాష్ట్రమంతటా భాషా పండితులు ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకుంటున్నారు. 18 సంవత్సరాల నుంచి పరిష్కారం కాని ఈ సమస్యని ఒక్క క్షణంలో ముఖ్యమంత్రి గారు పరిష్కారం చేసి 12,000 మందికి స్కూల్ అసిస్టెంట్స్‌గా ప్రమోషన్స్ ఇచ్చారని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

స్టూడెంట్స్ టీచర్స్ నిష్పత్తి ప్రకారం ఇంకా కొన్ని పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. వీటిని ఈ విద్యా సంవత్సరంలో భర్తీ చేస్తాం. 2018 డీఎస్సీ ఇంకా పూర్తికాలేదు కనుక, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఉండాలని అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్‌ని కూడా నియమించుకోడానికి ప్రతిపాదనలు తయారుచేసుకున్నాం. సుమారు ఏడు వేల పోస్టుల పైచిలుకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్‌ని, జిల్లాల వారీగా స్కూల్ అసిస్టెంట్స్‌లను, ఎస్‌జీటీలను నియమించుకొనే దస్త్రం కూడా ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్ళింది. వారి ఆమోదంతో త్వరలోనే ఈ పోస్టులను కూడా భర్తీ చేస్తాం. మూడు నెలల కాలానికి సుమారు రూ.12 కోట్ల ఖర్చుతో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్‌ని త్వరలోనే నియమిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే)(SRI ALLA RAMAKRISHNA REDDY) (RK) : ముందుగా గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా. ఎందుకంటే వచ్చే సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టడం అన్నది చాలా గొప్ప నిర్ణయమని మేమంతా భావిస్తున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అంతేకాదు నా ప్రశ్న ద్వారా ఇవాళ మెగా డీఎస్సీ నిర్వహించం, అది లేకుండా ప్రతి సంవత్సరం జనవరి నెలలో అన్ని ప్రభుత్వ శాఖలతోపాటు విద్యాశాఖకు సంబంధించి ఖాళీలు లేకుండా చూస్తామని చెప్పడం చాలా గొప్ప విషయమని నేను భావిస్తున్నాను. అయితే నేను అడిగిన ప్రశ్నలో ఒక సమాధానంగా గౌరవ మంత్రి గారు చెప్పిన విషయాన్ని ఒకసారి పునఃపరిశీలించాలని కోరుతున్నాను. సుమారు ఏడు వేల మంది విద్యావాలంటీర్స్ ఉన్నారో, ఆ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పడం కరెక్ట్ కాదేమో అని ఒకసారి గమనించమని కోరుతున్నాను. విద్యావాలంటీర్స్‌ను భర్తీచేసుకోవడమంటే, వచ్చే సంవత్సరం జనవరి నుంచి రెగ్యులర్ టీచర్స్ నియామకానికి ఇబ్బంది అవుతుందేమోనని ఒకసారి గమనించమని కోరుతున్నాను. మా జిల్లాకు సంబంధించి సుమారు 1,300 టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందులో మరీముఖ్యంగా గణితశాస్త్రం, సోషల్, సైన్స్, తెలుగు పోస్టులకు సంబంధించి ఖాళీలు ఎక్కువగా ఉన్నాయి. ఖాళీలు లేకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

అదేవిధంగా విద్యాసంస్థల్లో నాన్ టీచింగ్ పోస్టులు కూడా భర్తీ చేయకపోవడం వల్ల చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వాటిని కూడా భర్తీ చేయాలని గౌరవ మంత్రి గారిని నేను కోరుతున్నాను. ప్రతీ స్కూల్‌కు వాచ్‌మెన్ లేకపోవడం వల్ల, ప్రభుత్వ పాఠశాలల్లో అసాంఘిక కార్యక్రమాలు చాలా జరుగుతున్నాయి. వాటిని కూడా నిరోధించడానికి ప్రతి స్కూల్‌కు నైట్ వాచ్‌మెన్ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యను నేను పూర్తిగా సమర్థిస్తూ, చాలా గొప్ప నిర్ణయంగా భావిస్తున్నాను. నేను ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివాను. గుంటూరు ఏ.సి. కాలేజీలో ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం తీసుకోవడం వల్ల మొదటి సంవత్సరంలో మాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్ట్స్‌లో ఫెయిల్ అయ్యాను, తరువాత ఆయా సబ్జెక్ట్స్ పాస్ అయ్యాను. పదో తరగతి వరకు తెలుగు మీడియంలో చదువుకుని ఒక్కసారిగా ఇంగ్లీష్ మీడియంలోకి వెళ్ళేసరికి సబ్జెక్ట్స్ అర్థం కాక ఇబ్బందులు పడిన పరిస్థితులు నా వరకు నేను స్వయంగా చూశాను కాబట్టి అలాంటి పరిస్థితులు ఎవరికీ రాకూడదని భావిస్తున్నాను. నలభై సంవత్సరాల అనుభవం ఉన్న వ్యక్తి కూడా ఇవాళ 'మన వాళ్లు దే బ్రీఫ్‌డ్‌మీ' అని వచ్చీరాని ఇంగ్లీష్‌లో మాట్లాడే పరిస్థితులు రాబోయే రోజుల్లో ఎవరికీ రాకూడదు, అందరు కూడా ఇంగ్లీష్‌ను బాగా చదువుకుని అభివృద్ధిలోకి రావాలని గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయానికి మరొక్కసారి మేమందరం కూడా హర్షిస్తున్నాం.

('శభాష్ జగన్మోహన్ రెడ్డి'అని సభ్యులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు)

వచ్చే సంవత్సరం నుంచి ఒకటో తరగతి నుంచి ఆరో తరగతి వరకు పోస్టులు ఖాళీలు లేకుండా చూడాలని కోరుతున్నాను. విద్యాశాఖ ప్రారంభం రోజు నాటికి అందరికీ యూనిఫామ్స్, షూలు, సాక్సులు, పుస్తకాలు స్కూల్స్ ప్రారంభమయ్యే రోజునే అందజేయాలని 'అమ్మఒడి'తోపాటు గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇవన్నీ జరుగుతున్నప్పుడు ఏ ఒక్క స్కూల్‌లో ఖాళీలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అలాంటి చర్యలు తీసుకొనేటప్పుడు ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని తెలియజేస్తున్నాను.

అలాగే కేంద్రప్రభుత్వం కూడా జాతీయ విద్యావిధానం-2019 గురించి చాలా స్పష్టంగా చెబుతోంది. దానిప్రకారం 2025 కి ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ప్రతి పిల్లవాడు బడికి వెళ్లాలని, 2030 వచ్చేసరికి భారతదేశం వంద శాతం అక్షరాస్యతను సాధించాలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'జాతీయ విద్యావిధానం-2019' ప్రకటించింది. అదేవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ 'జాతీయ విద్యావిధానం-2019' ముసాయిదాను అందుకొనేవిధంగా అడుగులు వేస్తున్న తరుణంలో విద్యావ్యవస్థలో ఏ ఒక్క చిన్న లోపం ఉండకూడదనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

డా.ఆదిమూలపు సురేశ్ (DR. ADIMULAPU SURESH)ః విద్యావాలంటీర్స్ means 'Academic Instructors'. సభ్యులు కొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. వాటి గురించి ఏమీ వర్రీ కావాల్సిన అవసరం లేదు. డీఎస్సీపై ముఖ్యమంత్రి గారు సమగ్రమైన సమీక్ష నిర్వహించి ఒక plan of action ఇచ్చారు. Vacancies arise కావడం, నోటిఫికేషన్ ఇవ్వడం తరువాత ప్రిపరేషన్‌కు కొంత సమయం పడుతుంది. పైపెచ్చు 2018 డీఎస్సీపై కొన్ని కోర్టు కేసులు ఉన్నాయి. మొట్టమొదటిసారిగా ఈ ప్రభుత్వం కోర్ట్ కేసులపై కూడా సమీక్ష నిర్వహించింది. త్వరలోనే ఈ కోర్ట్ కేసుల్ని పూర్తిచేసుకున్న తరువాత డీఎస్సీ-2018 ద్వారా ఉన్న ఖాళీలను నోటిఫై చేస్తాం, వాటిని భర్తీ చేసి ఆ ఖాళీలు latest position కు arrive కావాలి. కనుక ఈ transit period కోసం అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్‌ని వాడుకోవడం జరుగుతుంది. మూడు నెలల కాల పరిమితిలోనే శాంక్షన్స్ తీసుకున్నాం. అవసరం మేరకు దీనిని పొడిగించడం జరుగుతుంది. ప్రధానంగా student teacher ratio ను కచ్చితంగా ఫాలో కావాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

ఈరోజు ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో జరుగుతున్న సంస్కరణల వల్ల యావత్ భారతదేశం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. సభ్యులు new education policy 'right to education' గురించి చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక అడుగు ముందుకేసి it is right to education కాదు it is right to English Education అని అందరికీ సాధికారత

కల్పించేవిధంగా ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌ను అందరికీ, పేద, బడుగు బలహీనవర్గాలు, అట్టడుగు వర్గాలు, గ్రామీణ ప్రాంతాల వారికి అందుబాటులోకి తీసుకురావడమన్నది మామూలు విషయం కాదు.

ఉ. 10.00

ఇది ఒక చరిత్ర. యావత్తు భారతదేశమంతా దీనివైపు చూస్తోంది. దీనికి మేము సమాయత్తం అవుతున్నాం. ఉన్న ఖాళీలు భర్తీ చేసే విషయంపై మేము ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకొని ముందుకు పోతున్నాం.

శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే) (SRI ALLA RAMAKRISHNA REDDY)(RK): గౌరవ మంత్రిగారికి ఒక చిన్న సూచన తెలియజేస్తున్నాను. ఎయిడెడ్ స్కూల్స్‌లో పనిచేస్తున్న రిటైర్ అయిన ఉపాధ్యాయుల స్థానంలో వేరే అభ్యర్థులను నియమించడానికి 2001 నుంచి బ్యాన్ ఉంది కాబట్టి ప్రతీ ఎయిడెడ్ స్కూల్‌లో పిల్లలు ఉన్నా, ఉపాధ్యాయులు లేకుండా పాఠశాల నడుస్తున్నాయి. కాబట్టి ఎయి డెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీని పరిగణనలోకి తీసుకోవాలని కోరుకుంటున్నాను. జూన్ 12వ తారీఖున స్కూల్స్ తెరిచే సమయానికి గౌరవ ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఉపాధ్యాయులను నియమిస్తే పిల్లలు సంతోషంగా బడికి వెళతారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో టీచర్లకు సంబంధించి పిఆర్సీ, డిఏ బాకీలను క్లియర్ చేసే విధంగా ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతు న్నాను. అప్పుడు ఉపాధ్యాయులు కూడా ఆనందంగా స్కూల్‌కి వెళ్లి బోధిస్తారని తెలియజేస్తున్నాను. ఉపాధ్యాయులకు సంబంధించిన ఇబ్బందులను క్లియర్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.522

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం సమస్యలను పరిష్కరించుట

ప్రశ్న నెం. 522 (6)

సర్వశ్రీ అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు కింజరపు, కరణం బలరామ కృష్ణ మూర్తి, పయ్యావుల కేశవ్, నిమ్మ కాయల చినరాజప్ప, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2014, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 9,10 షెడ్యూళ్లకు సంబంధించిన అంశాలను పరిష్కరించడానికి తెలంగాణ ముఖ్యంమంత్రిగారితో జరిపిన అనేక సమావేశాలలో తీసుకున్న నిర్ణయాల వివరాలు ఏమిటి; మరియు

ఆ) కేంద్ర ప్రభుత్వం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక కేటగిరీ హోదాను పొందడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి (శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి) తరఫున వ్యవసాయశాఖామంత్రి శ్రీ కురసాల కన్నబాబు:

అ) 2014, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 9వ షెడ్యూలులో ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్ల జాబితా పొందుపర్చబడి వుంది. 91 సంస్థలకుగాను 68 సంస్థల విషయంలో నిపుణుల కమిటీ సిఫారసుల అమలుకు తెలంగాణ ప్రభుత్వం వారి అంగీకారాన్ని తెలియపర్చింది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశీలనలో ఉంది. 2014, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని షెడ్యూలు –IX లో 89 సంస్థలను జాబితా పర్చడమయింది. ఈ సంస్థల ఆస్తులు, అప్పులు, ఉద్యోగాల విభజనపై సిఫారసులను అందించే బాధ్యతను డాక్టర్ షీలాభిడే, ఐ.ఏ.ఎస్. (రిటైర్డు) గారి నేతృత్వంలోని నిపుణుల కమిటీకి అప్పగించడమయింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొననట్టి మరో రెండు సంస్థలు అంటే, (1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సహకార సంస్థల సమాఖ్య లిమిటెడ్ (2) మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార గ్రామీణ సాగునీటి సంస్థల విషయాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సమ్మతితో నిపుణుల కమిటీకి అప్పగించడమయింది. 2014, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని Xవ షెడ్యూలులో 142 సంస్థలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు షెడ్యూలు – X కు సంబంధించిన అంశాలను సామరస్యంగా పరిష్కరించడానికి గల మార్గాలను అన్వేషించే ప్రక్రియలో ఉన్నాయి.

ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక కేటగిరీ హోదా పొందడానికి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరాయంగా,ధృడ సంకల్పంతో చర్యలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్నది. రాష్ట్ర విభజన సమయంతో రాష్ట్రానికి వాగ్దానం చేసిన ప్రతేక కేటగిరీ హోదాను మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలిలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించి, ఈ తీర్మానాన్ని 18-06-2019 తేదీన ఏకగ్రీవంగా ఆమోదించడమయింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ప్రత్యేక కేటగిరి హోదాకు సంబంధించి గౌరవ ప్రధానమంత్రిగారితో జరిపిన అనేక ప్రత్యుత్తరాలలో విజ్ఞప్తులను చేయడం కూడా జరిగింది. అంతేగాక, ఈ విషయాన్ని న్యూఢిల్లీలో గౌరవ ప్రధానమంత్రి గారితో జరిగిన వివిధ సమావేశాల్లోనూ విశదీకరించడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రిగారు 15-06-2019 తేదీన గౌరవ ప్రధానమంత్రిగారి అధ్యక్షతన న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ పాలకమండలి యొక్క 5వ సమావేశంలో ఈ అంశాన్ని కూడా ప్రస్తావించడం జరిగింది. ప్రత్యేక కేటగిరీ హోదాను ఇవ్వకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఏర్పడుతున్న ఆటంకాలను తెలియజేశారు.

15వ ఆర్థిక సంఘానికి సమర్పించిన సవరించిన మెమోరాండంలో ప్రత్యేక కేటగిరీ హోదా మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన బలమైన వాదనను వినిపించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక కేటగిరీ హోదాను మంజూరు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసే అంశాన్ని పరిశీలించవలసిందిగా సంఘాన్ని కోరడమయింది. ఈ సమాధానం గౌరవ ముఖ్యమంత్రి ఆమోదం పొందినదని తెలియజేస్తున్నాను.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD) : థ్యాంక్యూ స్పీకర్ సర్. గౌరవ మంత్రివర్యులు రెండు పేజీల సుదీర్ఘమైన సమాధానం చెప్పారు. ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ వాసుల ప్రజల కోరిక వారి మనోభావాల గురించి మనం మాట్లాడుకోవలసిన అవసరముంది. ఎందుకంటే, మన పవిత్ర శాసనసభ ద్వారా ఏమి అనుసరిస్తున్నామో, ఈ ప్రభుత్వం ఏమి చెప్పబోతోందని భావితరాలందరూ కూడా ఎదురుచూస్తున్నారు. షెడ్యూల్ 9,10 గురించి చెప్పారు. షెడ్యూల్ 9కి సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు ఉదాహరణకి 89 స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్, జెన్‌కో, ట్రాన్స్‌కో వంటివి ఉన్నాయి. అలాగే 10వ షెడ్యూల్లో 142 ఎంసిఆర్ హ్యూమన్ రిసోర్సెస్, స్టడీ సర్కిల్స్, పోలీసు అకాడమీ వంటివి ఉన్నాయి. ఈ మొత్తాన్ని షీలా భిడే కమిటీకి ఇచ్చామని చెప్పారు. అయితే ఈ సమస్యలన్నీ కూడా పరిష్కారం కాకుండానే షీలా భిడే కమిటీ కాలపరిమితి పూర్తైన విషయాన్ని మంత్రి గారు ప్రస్తావించలేదు. ఆ విషయం గురించి మంత్రిగారు ప్రస్తావించవలసిన అవసరముంది. అలాగే ఈ సంస్థల్లో ఉన్న ఆస్తులతోపాటు అక్కడ ఉద్యోగస్తుల భవిష్యత్తుకి సంబంధించి క్లారిటీ ఇవ్వవలసిన అవసరముంది. మంత్రిగారు సమాధానం చెబుతూ పక్క రాష్ట్రాలతో మనం సామరస్యంగా ఉండాలని చెప్పారు. తప్పకుండా పక్క రాష్ట్రాలతో, పక్క ఇళ్లతో, పక్క పార్టీలతో కూడా సామరస్యంగా ఉండడంతో పాటు ఇచ్చిపుచ్చుకోవలసిన అవసరం ఉంది. కాకపోతే మన రాష్ట్రానికి సంబంధించి జరిగిన ఆరునెలల్లో, మనకు సంబంధించి సచివాలయం, మనకు సంబంధించి హెచ్‌వోడి ఆఫీసులో ఏకపక్షంగా మనం ఇచ్చాం కానీ మనం అక్కడ నుంచి ఏమి తెచ్చుకున్నామో వాటికి సంబంధించి కూడా క్లారిటీ ఇవ్వవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఎంతగానో ఉంది. ఎందుకంటే, మనం నష్టపోతూ, పక్కనున్న రాష్ట్రానికి మేలు చేస్తున్నాం కానీ మనం బాగుపడింది ఎక్కడా లేదు. అలాగే తెలంగాణా రాష్ట్రం నుంచి మన రాష్ట్రానికి విద్యుత్‌కి సంబంధించిన 5వేల కోట్ల రూపాయల దాకా రావలసిన అప్పు ఉంది. అలాగే సబ్సిడీకి సంబంధించిన రూ.1700కోట్లు గురించి ఎక్కడా ప్రస్తావించలేదు.

ముఖ్యంగా ఈ రాష్ట్రమంతా ఎదురు చూస్తున్నటువంటి 'బి' ప్రశ్న ప్రత్యేక హోదాకి సంబంధించినది. మన రాష్ట్రానికి సంబంధించి 22 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. కేంద్రం యొక్క మెడలు వంచి ఈ రాష్ట్రానికి సంబంధించిన స్పెషల్ కేటగిరీ స్టేటస్ తీసుకువస్తామని, అలాగే ఈ రాష్ట్రానికి కావాల్సిన స్పెషల్ ఎకనమిక్ జోన్స్‌గానీ, రైల్వే జోన్‌గానీ, ఉక్కు ఫ్యాక్టరీ గానీ తప్పకుండా తీసుకువస్తామని కేంద్రం మెడలు వంచి పోలవరంని పూర్తి చేస్తామని చెప్పారు. ఈ పవిత్ర దేవాలయం

ద్వారా తీర్మానం చేసి, పంపించామని మంత్రిగారు చెప్పారు. అవును సర్. ఆ తీర్మానం మనం పంపించాం. కానీ గౌరవ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి వంగా గీత గారి ప్రశ్నకి కేంద్ర మంత్రి సమాధానం చెబుతూ "మీ నుంచీ ఎవరూ కూడా పార్లమెంట్‌లో అడగలేదు, అడగకుండా అమ్మ అయిన కూడా అన్నం పెట్టదు కదా"అనట్లుగా వారి ఆన్సర్ చూస్తుంటే మన ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ చాలా బాధవేస్తోంది. కేంద్రం మెడలు వంచి ఇవన్నీ తెస్తామని చెప్పాం. మెడలు వంచడం దేవుడికెరుక కానీ కేంద్ర పెద్దల దగ్గర మన నాయకులు మాత్రం నడుములు వంచుతున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు షేం, షేం అని అన్నారు)

మన రాష్ట్ర భవిష్యత్తు కోసం, భావితరాల కోసం నడుములు వంచితే పర్వాలేదు, మేము కూడా నడుము వంచుతాం. ఈ పోలవరం కోసం, ఈ క్యాపిటల్ కోసం, స్పెషల్ కేటగిరి స్టేటస్ కోసం (బెల్) మనం నడుములు వంచుతాం తప్ప ఎవరి కోసం కూడా దిల్లీ దగ్గర మనం నడుములు వంచవలసిన అవసరం లేదు. మేము కూడా మీతో ఉంటాం. మనకు కావలసిన హక్కులను కాపాడుకుందాం తప్ప మన వ్యక్తిగత ప్రయోజనాల కోసం మనం ఎవరి దగ్గర కూడా తలవంచేది లేదని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః సత్యప్రసాద్ గారు సబ్జెక్టుకి కన్‌ఫైన్ కండి. Don't give other comments.

(అధికారపక్ష సభ్యులు ఆ బ్రాండ్ అంతా చంద్రబాబునాయుడు గారిది అని అన్నారు)

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU)ః సర్,నేను సిగ్నేటరీని నాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) ః మినిస్టర్ గారు మాట్లాడిన తరవాత మీకు మాట్లాడే అవకాశమిస్తాను.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, గౌరవ సభ్యులు పార్టీలు ఇచ్చి పుచ్చుకోవడం గురించి మాట్లాడారు. ఈ రాష్ట్రంలో పార్టీలు ఇచ్చి పుచ్చుకోవడం గురించి తెలుగుదేశం పార్టీకి తెలిసినట్లుగా ఎవ్వరికీ తెలిదు. మొన్న ఎలక్షన్స్‌లో బి ఫాం కూడా ఇచ్చిపుచ్చుకున్నారు.

(అధికారపార్టీ సభ్యులచే సభలో నవ్వులు)

వీళ్ల బి ఫాం వాళ్లు తీసుకొని వారు పంచిపెట్టుకున్నారు. వారు ఇచ్చిపుచ్చుకోవడం గురించి మాట్లాడతారు.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (మైకు లేకుండా)అధ్యక్షా, మేము మాట్లాడితే సబ్జెక్టుకి సంబంధించి మాట్లాడాలి. వారు ఏదైనా మాట్లాడొచ్చా? ఇది అసెంబ్లీనా, వైసిపి కార్యాలయమా?

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): ఈరాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమేమంటే 2014 నుంచి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేసిన ఏకైక నాయకుడు మా నాయకుడు శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలియజేస్తున్నాను.

ఉ.10.10

దిల్లీలో ఆరోజు ఆమరణ నిరహారదీక్ష చేశారు. గుంటూరులో చేశారు. కలెక్టరేట్‌ల ముందు మహాధర్నాలు నిర్వహించారు. యువభేరి కార్యక్రమాలను పెట్టి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించారు. అంతెందుకు వైఎస్సార్‌పార్టీకి సంబంధించిన పార్లమెంటు సభ్యులతో ఆరోజు రాజీనామా చేయించారు. వైఎస్సార్‌పార్టీ పార్లమెంటు సభ్యులను రాజీనామా చేయించేనాటికి తెలుగుదేశం పార్టీకి వైఎస్సార్‌పార్టీ కంటె ఎక్కువమంది పార్లమెంటుసభ్యులు ఉన్నారు. కానీ కనీసం చీమకుట్టినట్లైనా లేకుండా ఈ రాష్ట్రానికి ప్రత్యేకహోదా అవసరంలేదు ప్రత్యేక ప్యాకేజీ సరిపోతుందని బల్లగుద్దినట్టు చెప్పి అక్కడ నుంచి ఆర్థికశాఖమంత్రిని తీసుకువచ్చి కండువాలు, శాలువాలు కప్పి, స్వీట్లు పంచి, ఔట్లు పేల్చుకున్న చరిత్ర తెలుగుదేశం పార్టీది.

(అధికారపక్షసభ్యులు 'షేమ్, షేమ్' అని అన్నారు)

వాళ్లు వచ్చి ఈ సభలో నీతులు చెబుతున్నారు.

(ప్రభుత్వంలోకి వచ్చి ఆరు నెలలు అయ్యింది. ఏమిచేశారో చెప్పండి అని తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ డి.రామానాయుడు అన్నారు)

(ఒకొక్కటి చేస్తున్నాం. పోలవరం చెయ్యలేదా అని వైఎస్సార్‌పార్టీ సభ్యులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు)

ఈ రాష్ట్ర భవిష్యత్తుకి ప్రత్యేకహోదా కావాలి, ప్రత్యేకహోదా తప్ప శరణ్యం లేదని ఘంటాపథంగా ప్రతిపక్షనాయకుడిగా ఉన్నా, ముఖ్యమంత్రిగా ఉన్నా ఒకే మాట మాట్లాడుతూ మడమ తిప్పకుండా ఉన్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

(ఓ – అందుకే ఆర్టీసీ అని ప్రతిపక్షసభ్యులు అనగా ఆర్టీసీకి ఏమయ్యింది అని వైఎస్సార్ పార్టీ సభ్యులు శ్రీబియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు)

అధ్యక్షా, ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గౌరవ చంద్రబాబునాయుడు ప్రత్యేక హోదా అవసరం లేదని, ప్రత్యేక ప్యాకేజీ చాలని చెప్పారా, లేదా అని చంద్రబాబునాయుడుగారు సభలో ఉన్నారు వారిని అడగండి. ఆయనే చెప్పారు. ఆ తరవాత ప్రజలందరూ ఆగ్రహంతో ఉన్నారు. అందరూ జగన్మోహన్‌రెడ్డిగారిని అభిమానిస్తారని రాత్రికిరాత్రి యూటర్న్ తీసుకుని ప్రత్యేక ప్యాకేజీ కాదు ప్రత్యేక హోదా, మేమే ఛాంపియన్స్ అని మాట్లాడింది వారు. అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రయోజనాల్ని కేంద్రప్రభుత్వం దగ్గర దెబ్బతీసి ప్రత్యేక హోదా రాకుండా, ఇవ్వకపోయినా వీళ్లు ప్రత్యేకప్యాకేజీతో సరిపెట్టుకుంటారని ఒక మైండ్‌సెట్‌ని క్రియేట్ చేసింది చంద్రబాబునాయుడుగారు.

(అధికారపక్షసభ్యులు 'షేమ్, షేమ్' అని అన్నారు)

అదికానీ లేకపోయుంటే ప్రత్యేకహోదా ఇవ్వడానికి బహుశా కేంద్రప్రభుత్వం ఆలోచించి ఉండేది. కానీ చేతులారా ఉన్న అవకాశాన్ని పాడుచేసి, వీళ్లు ఏమి చెయ్యలేరులే అనే ఒక భావనను కేంద్రప్రభుత్వానికి క్రియేట్ చేసింది కూడా ఆరోజు తెలుగుదేశం ప్రభుత్వం.

(ఆరు నెలల గురించి చెప్పండి అని ప్రతిపక్షసభ్యులు శ్రీ డి.రామానాయుడు అన్నారు)

ఐదు సంవత్సరాలపాటు ఏమి చెయ్యకుండా ఆరోజు స్వీట్లు పంచుకుని, ప్రత్యేక ప్యాకేజీ చాలు అని దండలు వేసుకుని ఊరేగింపులు చేసుకున్నారు.

(మినిష్టర్ గారు మీరు ఏమి చేశారో చెప్పండి అని ప్రతిపక్షసభ్యులు శ్రీ డి.రామానాయుడు అన్నారు)

అధ్యక్షా, విభజన చట్టం అంశాల గురించి మాట్లాడారు. దానిగురించి కూడా రెండు విషయాలు మీకు చెప్పాలి. షీలాభిడే కమిటీ జనవరితో అయిపోయింది. వాళ్లు 89 రికమెండేషన్లు ఇస్తే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో 68 రికమెండేషన్లకు తెలంగాణా ప్రభుత్వం అంగీకరించింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఇవన్నీ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని చెప్పింది. మేము సిద్ధంగా ఉన్నామని తెలంగాణా వాళ్లు మొట్టమొదటిసారిగా ఏ అభ్యంతరాలు పెట్టకుండా 68 అంశాలలో సానుకూలత వ్యక్తం చేసింది. కానీ ఆరోజు వాళ్లు ఏమి చేశారు? అక్కడ రాజకీయం చేయడం కోసం ఓటుకు నోటు కేసులో దొరికిపోయి మనవాళ్లు **briefed me** అని చెప్పి చివరకు ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన తరువాత పారిపోయి ఈ రాష్ట్రానికి వచ్చారు.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే సభకు అంతరాయం)

అధ్యక్షా, మీరు ఎవరినైనా అడగండి. ఈరోజు ప్రజలు వాళ్లకు ఎందుకు అలాంటి బహుమతి ఇచ్చారంటే హైదరాబాద్ పది సంవత్సరాలపాటు మనకు ఉమ్మడి రాజధానిగా ఉంటే ఆ ఉమ్మడి రాజధానిని వదిలేసి కట్టుబట్టలతో పారిపోయివచ్చే పరిస్థితి కల్పించి చివరకు హైదరాబాద్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ వాళ్లందరూ కూడా సిగ్గుపడే పరిస్థితి, బాధపడే పరిస్థితి తీసుకువచ్చారు.

(నాకు పోలీస్‌స్టేషన్ ఉందని చెప్పారు అని మంత్రి శ్రీ కొడాలి నాని అన్నారు)

(సబ్జెక్ట్ ఇది కాదు సార్ అని ప్రతిపక్షసభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

అధ్యక్షా, చేసినదంతా చేసి ఈరోజు వచ్చి వాళ్లు నీతికథలు, పిట్టకథలు చెబుతున్నారు. అధ్యక్షా, నేను చెబుతున్నాను తెలుగుదేశం పార్టీకి ప్రత్యేకహోదా గురించి మాట్లాడే అధికారం కానీ, విభజన చట్టం గురించి మాట్లాడే నైతిక హక్కు కానీ లేదు.

(మీరు ఏమి చేస్తున్నారు చెప్పండి అని ప్రతిపక్షసభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

ఐదు సంవత్సరాలపాటు ఏమి చెయ్యలేక కేవలం ఆరు నెలల కాలంలో ఏదో జరిగిపోయింది, మీరు పట్టించుకోవడం లేదు, 25మంది ఎంపిలు ఉండగా మీరు ఏమి చెయ్యట్లేదు అని మాట్లాడుతున్నారు. నేను సూటిగా అడుగుతున్నా. ఆరోజు వైఎస్సార్ పార్టీ ఎంపిలతో గౌరవముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజీనామా చేయించి ఒక ఒత్తిడి క్రియేట్ చేసినపుడు, తెలుగుదేశం ఎంపిలతో రాజీనామాలు చేయించి రాష్ట్రప్రయోజనాల కోసం బయటికి వచ్చుంటే ఫలితం ఉండేది.

(అధికార, ప్రతిపక్షపార్టీ సభ్యులచే అంతరాయం)

అది చెయ్యరు. ఎలా ఉంటుందంటే మోడీ అన్యాయం చేశారని ఎన్నికల తరువాత మాట్లాడి, మళ్లీ ఇప్పుడు మోడీగారితో జత కట్టే కార్యక్రమం చేసి, నలుగురు ఎంపిలను బిజేపీకి వలస పంపించి ఇవన్నీ చేసి వచ్చి ఇక్కడ రకరకాలుగా మాట్లాడుతున్నారు.

(అధికార, ప్రతిపక్షపార్టీ సభ్యులచే అంతరాయం)

ప్రత్యేకహోదా గురించి ఎలా మాట్లాడతారు? దయచేసి మీద్వారా సభకు రెండు విషయాలు చెప్పి సమాధానం ముగిస్తాను. తెలంగాణా ఒప్పుకున్న 68 రికమెండేషన్స్‌పై మన ప్రభుత్వం చర్చిస్తోంది. చాలావరకు పరిష్కారానికి అవకాశం ఉందని మేము ఆశాభావంతో ఉన్నాం. ఇవి కాకుండా ఉద్యోగులకు సంబంధించి ధర్మాధికార కమిటీ ఉంది. ఆ కమిటీ ఉండడం వల్ల ఉద్యోగుల ఇష్యూలో షీలాభిడే కమిటీ జోక్యం చేసుకోలేదు. ఉద్యోగులకు సంబంధించిన విషయాన్ని కూడా ఈ ప్రభుత్వం పర్స్యూ చేస్తోంది. ఇదేకాదు హెడ్‌క్వార్టర్‌లో ఆస్తులకు సంబంధించి జగన్మోహన్‌రెడ్డిగారు వచ్చిన తరువాత బిల్డింగులన్నీ అప్పగించేశారని వారు మాట్లాడుతున్నారు.. మేము చెబుతున్నాం. ఇచ్చిన బిల్డింగ్ ఒక్కటి కూడా విభజన చట్టం పరిధిలోది కాదు. విభజన చట్టం పరిధిలో ఉన్న ఏ ఒక్క భవనాన్ని కానీ, ఒక్క గదిని కానీ తెలంగాణా

ప్రభుత్వానికి ఇవ్వలేదు. వారు అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణా ప్రభుత్వం విభజన చట్టంలోని భవనాలను ఆక్రమించుకుంటే ఏమీ చేతకానట్లుగా ఎందుకు ఊరుకున్నారో చెప్పమనండి. వారికి మాట్లాడే నైతిక హక్కు లేదు. ఐదు సంవత్సరాలపాటు ఈ కార్యక్రమాలన్నీ చేసి ఇప్పుడు ఏమీ కానట్టుగా మాట్లాడుతున్నారు. దీనితోపాటు సెక్రటేరియట్‌లో భవనాలు ఎందుకు వృథాగా ఉన్నాయి? అక్కడ ముఖ్యమంత్రి కార్యాలయం పెట్టుకోవడం కోసం చంద్రబాబునాయుడుగారు దాదాపు రూ.15కోట్లు ఖర్చుపెట్టి అక్కడ అభివృద్ధి చేసుకున్నారు. అది కూడా వదిలేసి వచ్చారు. ఇప్పుడు అక్కడ ఉండకపోయినా, బూజులు పట్టేసినా, దానికి కరెంటు బిల్లులు, తుడిచే కార్యక్రమానికి మనం డబ్బులు కట్టాలి. అది పరిస్థితి. ఇవన్నీ ఇచ్చినందుకు మనకి హెరిటేజ్ బిల్డింగుని తెలంగాణా ప్రభుత్వం వాడుకోవడానికి ఇచ్చింది. ఇక్కడ మీరు గమనించాల్సింది ఐదు సంవత్సరాలపాటు వారు చేసిన నిర్వాకానికి ఈరోజు ప్రత్యేకహోదాకు సంబంధించి కానీ, విభజన చట్టానికి సంబంధించి కానీ ఈ ఐదు సంవత్సరాలు కష్టపడితే తప్ప వాటిని పరిష్కరించలేని పరిస్థితిని ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి హయాంలో కల్పించారని చెబుతున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు **(SRI KINJARAPU ATCHANNAIDU)** : అధ్యక్షా, నేను ఆయన లాగా లేని విషయాలు మాట్లాడను. సూటిగా ప్రశ్నలు అడుగుతాను. మంత్రిగారు నోట్‌చేసుకుని చెప్పమనండి.

(ఉన్న విషయాలు చెబితే లేని విషయాలు అంటున్నారు అని వైఎస్సార్ పార్టీ సభ్యులు శ్రీ కరణంధర్మశ్రీ అన్నారు)

అధ్యక్షా, మంత్రిగారు అన్నీ చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గౌరవ జగన్మోహన్‌రెడ్డి ప్రతీ కాలేజ్‌కి వెళ్లారు, నిరాహారదీక్షలు చేశారు, ప్రజలని చైతన్యపరచారు అని అన్ని విషయాలు చెప్పారు. నేను అంగీకరిస్తున్నాను.

(లేని విషయాలు అన్నారు అని వైఎస్సార్ పార్టీ సభ్యులు శ్రీ కరణంధర్మశ్రీ అన్నారు)

అధ్యక్షా, వారు చెప్పింది ఏమిటి? చంద్రబాబునాయుడు గారు బిజేపీతో కలిసిపోయారు, రాష్ట్రానికి ప్రత్యేకహోదా తీసుకురావడంలో విఫలమయ్యారు, రేపు ఎన్నికలు వస్తున్నాయి. చిటికలు వేస్తూ 23సీట్లు గెలిపించండి ఢిల్లీ మెడలు వంచి నేను ప్రత్యేకహోదా తీసుకువస్తానని చెప్పి సాక్షాత్తు అప్పటి ప్రతిపక్షనాయకుడు, ఇప్పటి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఒకవేళ నా మాటలు అబద్ధం అయితే వారు ఎప్పుడూ తెరపై చూపిస్తారు చూపించమని నెం.1 ప్రశ్న. రెండవది అతి ప్రధానమైన ప్రశ్న. షెడ్యూల్ 9, 10కి సంబంధించిన విషయం ఇప్పుడే మంత్రిగారు మీరు ఓటుకినోటుకేసులో పారిపోయి వచ్చారని చెప్పారు. ఒక రాష్ట్రంలో గౌరవప్రదమైన మంత్రిగా ఉండి హైకోర్టు కొట్టేసిన కేసుని కూడా ఇక్కడ ప్రస్తావిస్తున్నారు. దాని జోలికి కూడా నేను పోవడం లేదు.

(స్టే తెచ్చుకున్నారు అని వైఎస్సార్ పార్టీ సభ్యులు అన్నారు)

నేను ఎవరినీ విమర్శించదలుచుకోలేదు. 9,10 షెడ్యూల్స్‌లో 9వ షెడ్యూల్‌లో 89 అంశాలున్నాయి. నాకు సరిగా గుర్తులేదు కానీ 5,6 పర్యాయాలు గౌరవ కెసిఆర్, ముఖ్యమంత్రిగారు సమావేశాలు పెట్టడం జరిగింది. అందులో మన మంత్రిగారు సమాధానం ఏమి చెప్పారంటే 69 అంశాలకి అవగాహన ఒప్పందం అయ్యింది.

ఉ.10.20

రేపో, ఎల్లుండో తేలుతుందన్నారు. కేసీఆర్‌తో మన రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న 69 అంశాలలో ఎన్నింటికి పరిష్కారం దొరికిందో చెప్పాలని మీద్వారా కోరుతున్నాను. ఆరోజు చంద్రబాబు నాయుడుగారు భవనాలన్నింటినీ అలా వదలివేశారు, తుప్పు పట్టి పోతున్నాయని, కరెంట్ బిల్లులు కూడా కట్టడంలేదని చెప్పారు. మేం వారి అంత తెలివైనవారం కాదు. మేం అధికారంలో ఉన్నప్పుడు ఆ భవనాలను అప్పగించకపోవడానికి ఎన్నో సమస్యలు ముడిపడి ఉన్నాయి. తొమ్మిదో షెడ్యూలులో ఉన్న సంస్థలకు రూ.1,97,000కోట్ల విలువైన ఆస్తులున్నాయి. అది నేను చెప్పడం కాదు, షీలాభిడే నేతృత్వంలోని కమిటీయే చెప్పింది. పదో షెడ్యూలులో ఉన్న సంస్థలకు రూ.1,37,000కోట్ల విలువైన ఆస్తులున్నాయి. వాటిని ఈ రెండు రాష్ట్రాలు పంచుకోవాలి. ఇరు రాష్ట్రాలనుంచి ముగ్గురు మంత్రుల చొప్పున అప్పటి గవర్నర్‌గారు ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ ఐదారు సార్లు సమావేశమైనది. మాకు అసెంబ్లీ ఇవ్వండి, సెక్రటేరియట్ ఇవ్వమని వారు కోరగా వాటిని అప్పగించడానికి మాకు అభ్యంతరం లేదని, తొమ్మిది, పదో షెడ్యూళ్లలోని సంస్థల ఆస్తుల వివరాలు తేల్చమని కోరాం. అసలు మంత్రిగారి దృష్టికి అధికారులు కొన్ని విషయాలు తెచ్చారో= లేదో నాకు తెలియదు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిధులను తమ ఆధీనంలో ఉంచుకున్న తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వమని గౌరవ సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశించినా కూడా తెలంగాణ ప్రభుత్వం వినలేదు. మేం అన్ని విషయాలు చెప్పినా కూడా వారు అవన్నీ మాట్లాడవద్దు, ముందుగా భవనాలు అప్పగించమని కోరారు. ఇది ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవానికి సంబధించిన విషయం కాబట్టి ఉన్నత విద్యా మండలి నిధుల విడుదల విషయం తేల్చమని మేం గట్టిగా పట్టుబట్టాం.

మన రాష్ట్రానికి చెందిన మూడు వందల మంది విద్యుత్ ఉద్యోగులు తెలంగాణకు కేటాయించబడినా వారు ఆఫీసులకు వెళితే తలుపులు మూసివేసి తెరవలేదు. వారు రోడ్ల మీద నిలబడ్డారు. కనీసం ఉద్యోగులను విధుల్లోకి తీసుకొని జీతాలు చెల్లించమని కోరాం. కనీసం ఖాతరు చేయలేదు. ఆవిధంగా అవమానానికి గురైతే జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే కనీసం శాసనసభలో చర్చించకుండా, ఎవరినీ సంప్రదించకుండా మొదటి సమావేశంలోపే వెంటనే భవనాలు అప్పగిస్తున్నామని చెప్పారు. భవనాలు ఇచ్చేయవచ్చు కానీ నేను సూటిగా ఒకటి అడుగుతున్నాను. ఆవిధంగా భవనాలు అప్పగించినందున తెలంగాణ నుంచి ఒక్క పైసా

అయినా మన రాష్ట్రానికి వచ్చిందా? వస్తే చెప్పమని మీద్వారా మంత్రిగారిని నేరుగా అడుగుతున్నాను. 69 అంశాలలో తెలంగాణ ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం జరిగిందన్నారు. ఒప్పందమైన ఆ 69 అంశాలేమిటి? ఒప్పందం అయిన 69 అంశాలలో వాటిని ఎప్పటిలోపు బదలాయిస్తున్నారు? దానివలన మన రాష్ట్రానికి నిధులు ఎంత వస్తాయనే విషయాలన్నీ గౌరవ మంత్రిగారు చెప్పాలి. మొదటి సమావేశంలో, రెండో సమావేశంలో మమ్మల్ని తిట్టారు. వారి ప్రభుత్వం వచ్చి ఆరు మాసాలైనా వారు మమ్మల్ని తిట్టినందువలన ఉపయోగం ఏమీ లేదు. వారు చెబుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజలు మా పార్టీని నమ్మలేదు, మమ్మల్ని ఓడించారు, వారికి 22 మంది పార్లమెంట్ సభ్యులను ఇచ్చారు. కావున దిల్లీ వెళ్తున్నారు, వస్తున్నారు, దిల్లీలో గంటలు గంటలు ఉంటున్నారు కానీ కేంద్ర మంత్రులు ఎవరూ కనీసం ఇంటర్వ్యూ కూడా ఇవ్వడంలేదు. ఇంటర్వ్యూలు తీసుకొని వెళ్తున్నారో, ఎందుకోసం వెళ్తున్నారో కూడా తెలియడంలేదు. 22 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారే స్వయంగా ఎన్నోసార్లు చెప్పారు. ఆ మాట నిలబెట్టుకోమని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కురసాల కన్నబాబు **(SRI KURASALA KANNABABU)**: అధ్యక్షా, గౌరవ సభ్యులు అచ్చెన్నాయుడుగారు భవనాలు ఇచ్చారు, తెలంగాణ ప్రభుత్వం డబ్బులు ఏమైనా ఇచ్చిందా అని అడుగుతున్నారు. సచివాలయం, శాసనసభ భవనాల మీద మనకు హక్కు లేదు, కేవలం వాడుకొనే స్వేచ్ఛ మాత్రమే ఉంది. వారు అధికారంలో ఉన్నప్పుడు చేసిన నిర్వాకం వల్ల చాలా భవనాలు తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా ఆక్రమించుకొన్నది. కానీ ఒక్క భవనాన్ని కూడా అపుడు తిరిగి స్వాధీనం చేసుకోలేకపోయారు. అది వారికున్న బలహీనత. ఓటుకు నోటు బలహీనత వల్ల అక్కడనుంచి పారిపోయి వచ్చినది వాస్తవం. వారు మమ్మల్ని ఖండించవచ్చు కానీ ప్రజలను ఖండించలేరు. గౌరవసభ్యులు అచ్చెన్నాయుడు గారు షీలా భిడే కమిటీ ఇచ్చిన నివేదికను తెలంగాణ ప్రభుత్వం అంగీకరించిందా అని అడిగారు. నా దగ్గర ఆ లిస్టు ఉంది, మీరు సమయమిస్తే చదువుతాను. వారికి ఆ లిస్టు పంపిస్తాను. వారు కేంద్రంతో ఉన్న సంబంధాలను గురించి మాట్లాడుతున్నారు. వారి నాలుకను ఎన్నిసార్లు మడత వేస్తారో లెక్కే ఉండదు. ఒకసారి మోదీ గారు చాలా గొప్పవాడు అంటారు, మరోసారి ఆయన పనికిమాలినవాడు అంటారు. చివరకు ఇవాళ మోదీగారిని వదలివేసి తప్పు చేశామని వారు మాట్లాడుతున్నారు. ఏదైనా ఒక పద్ధతి ప్రకారం చేసి ఉంటే వారికి కనీస గౌరవమైనా ఉండేది. రాష్ట్రానికి కొంచెం ప్రయోజనమైనా దక్కి ఉండేది. అదీ చేయకుండా, ఇదీ చేయకుండా మధ్యలో గాలిలో వదలివేసి ఈ ఆరు నెలల్లో మన రాష్ట్రానికి ఏమీ జరగడంలేదు, చాలా తప్పులు జరిగాయని చెప్పడం అసంబద్ధం. విభజన చట్టంలోని అంశాలను సాధించడానికి, ప్రత్యేక హోదా సాధనకు గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో మేమంతా కష్టపడి పనిచేస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి **(SRI KAKANI GOVARDHAN REDDY)**(సర్వేపల్లి): అధ్యక్షా, ధన్యవాదాలు. ఈ ప్రశ్న చూసిన తరవాత తెలుగుదేశం పార్టీ సభ్యులు గత అయిదు సంవత్సరాలుగా

వారి ముఖ్యమంత్రిగారి అసమర్థతవల్ల అపుడు వారేమీ చేయలేకపోయారు. జగన్మోహన్‌రెడ్డిగారు గత అయిదు నెలలుగా సమర్థవంతంగా పరిపాలిస్తున్నారు కాబట్టి ఈ అయిదు నెలలకాలంలో మీరేమి చేయగలిగారని అడిగినట్లుగా నాకు అనిపిస్తున్నది తప్ప అయిదు సంవత్సరాలుగా వారు అధికారంలో ఉండి ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా ఉన్న వ్యక్తి అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేక హోదా ఏమైనా సంజీవనా, కోడలు మగబిడ్డను కంటే అత్త వద్దు అంటుందా, ఈశాన్య రాష్ట్రాలు ఏమైనా అభివృద్ధి చెందాయా అని అన్నారు. ఈ సభను దేవాలయం, దేవాలయం అని చెబుతున్నారు. దీనిని దేవాలయంగా మేం భావిస్తున్నాం కానీ వారు భావిస్తున్నారో, లేదో తెలియదు. దేవాలయంలో ఎవరూ అసత్యాలు చెప్పరు, మాట్లాడరు. కానీ హైదరాబాదులో జరిగిన సమావేశంలో కేంద్రాన్ని మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం అడగండని, ప్రత్యేక ప్యాకేజ్ కోసం మాట్లాడవద్దు అని జగన్మోహన్‌రెడ్డిగారు నిలదీసి మన రాష్ట్రానికి, మన రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతుందని అంటే అపుడు అధికారంలో ఉన్నవారు ఏమి చెప్పారంటే మీకు ఏమి తెలుసు చంద్రబాబు నాయుడుగారి గురించి, వారు ఇంటర్నేషనల్ ఫిగర్ అని, దేశంలోనే కాదు అంతర్జాతీయంగా ఆయనకున్న పలుకుబడిని గురించి అర్థం చేసుకోలేకపోతున్నారని ఒకసారి చెప్పారు. వారి అబ్బాయి అమెరికాకు వెళ్లి ఫండ్ రైజింగ్ గురించి వెళితే అప్పటి అధ్యక్షులు ఒబామాగారు మీ నాన్నగారు బాగున్నారా అని అడిగినట్లు పత్రికల్లో చూశాం. అంత స్థాయి, అంత పలుకుబడి, అంత పరపతి ఉన్న వారు మోదీగారితో, బీజేపీతో పొత్తు పెట్టుకున్న తర్వాత అయిదు సంవత్సరాలలో మేం చేయలేకపోతున్నామని, సిగ్గుతో తలదించుకుంటున్నామని ఈ శాసనసభలో మాట్లాడి, మరలా ప్రభుత్వం ఏమి చేస్తున్నదని ఎదురుదాడి చేసున్నారు. వారు చేసిన పాపాలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు శాపాలుగా మారాయి. ఓటుకు నోటు కేసులో వారి స్వార్థ ప్రయోజనాలకోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారా, లేదా అని మీద్వారా వారిని అడుగుతున్నాను. వారివలన రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి సమాధానం చెప్పమనండి. వారు చేసిన పాపాలు, తప్పులు ఒక్కొక్కటి ప్రస్తుత ముఖ్యమంత్రిగారు సరిదిద్దే ప్రక్రియలో ఉన్నారు.

మేం కూడా గతంలో ఈ సభలో శాసనసభ్యులుగా ఉన్నాం, జగన్మోహన్‌రెడ్డిగారితో మేం పోరాటం చేశాం కాబట్టి మాట్లాడుతున్నాం, మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని అప్పుడూ అడిగాం, ప్రసుత్తం కూడా అడుగుతున్నాం, పోరాడుతున్నాం, రేపు కూడా ప్రత్యేక హోదా కోసం పోరాడుతాం తప్ప వారిలాగా రోజుకొక మాట, పూటకొక పిట్టకథ చెప్పి ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాకపోవడానికి కారణం వారే, వారికున్న స్వార్థ ప్రయోజనాలే. వారికి ప్రత్యేక హోదావలన పోలవరం ప్రాజెక్టు కావాలి, ఆ ప్రాజెక్టుద్వారా డబ్బు పిండుకోవాలి. ఓటుకు నోటు కేసునుంచి తప్పించుకోవాలి. అందుకోసం అలా వ్యవహరించి ఈరోజు తొమ్మిది, పదో షెడ్యూళ్లలోని సంస్థల గురించి వారు మాట్లాడుతున్నారు. 9, 10 షెడ్యూళ్లలోని 68 సంస్థలను అప్పగించడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఎపుడైనా ఇలాంటి ప్రక్రియ జరిగిందా? 9.10.2019లో జరిగినట్లుగా పత్రికల్లో ప్రతి ఒక్కరం చూశాం. ఇపుడు పురోగతిలో ఉంది. వారు అధికారంలో ఉన్న అయిదు

సంవత్సరాలలో వారికి చేతకాక దొంగ పోరాటదీక్షలు సారీ ధర్మపోరాట దీక్షల పేరుతో ప్రజల సొమ్మును దోచిన వారు ఇపుడు మాట్లాడడం దుర్మార్గమైన పరిస్థితి. 2016 సెప్టెంబర్ ఏడో తేదీ రాత్రి వారి పార్టీకి చెందిన ఇద్దరు పార్లమెంటు సభ్యులు కేంద్రంలో ఇద్దరు మంత్రులతో రహస్య మంతనాలు జరిపి అర్ధరాత్రి అప్పటి ముఖ్యమంత్రి ప్రెస్ మీట్ నిర్వహించి ప్రత్యేక ప్యాకేజ్‌ను స్వాగతిస్తున్నాని చెప్పిన మాట వాస్తవమో, కాదో చంద్రబాబు నాయుడుగారిని చెప్పమనండి. ప్రత్యేక ప్యాకేజ్ అవసరం లేదు, ప్రత్యేక హోదా తీసుకుందామని చెప్పారేమో చెప్పమనండి.

ఉ. 10.30

అధ్యక్షా, ప్రత్యేక హోదాను సర్వనాశనం చేసి రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దెబ్బతీసిన వ్యక్తులు వారు. కాబట్టి వారికి మాట్లాడే హక్కు గానీ, అర్హత గానీ లేదు. మాకు మా నాయకుడి గురించి తెలుసు. జగన్మోహన్ రెడ్డి గారు ఏదైతే చెప్పారో, భవిష్యత్తులో రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడతారనే నమ్మకం, విశ్వాసం మీకు కాదు రాష్ట్ర ప్రజానీకానికి ఉంది కాబట్టే రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టే పరిస్థితి ఉందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH) (పెడన)ః అధ్యక్షా, మీద్వారా చంద్రబాబు నాయుడు గారిని సూటిగా అడుగుతున్నాను. మీరు ఎంఎల్‌సీ ఎలక్షన్ల కోసం డబ్బులిచ్చిన మాట వాస్తవం కాదా? మీరు డబ్బులు ఇస్తే తెలంగాణ ప్రభుత్వం మిమ్మల్ని పట్టుకున్నది వాస్తవం కాదా? మీరు ఆడియో రికార్డులతో దొరికిపోయిన మాట వాస్తవం కాదా? మీరు అక్కడ కేసులో ఇరుక్కుని ఇక్కడకు పారిపోయి వచ్చిన మాట వాస్తవమా, కాదా చంద్రబాబు నాయుడు గారు చెప్పాలి. ఐదు కోట్ల మంది పరువు తీసి ఐదు సంవత్సరాలు పరిపాలన చేసి పునర్వ్యవస్థీకరణ చట్టం గురించి ఐదు సంవత్సరాలు గోళ్లు గిల్లుకున్నారా అని మీద్వారా సూటిగా చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను. ఐదు సంవత్సరాలపాటు వారు కాలయాపన చేసి, ఐదు సంవత్సరాలు మాటలతో మాయ చేసి ఈరోజు ఆరు నెలల ఈ ప్రభుత్వాన్ని వారు అడుగుతారా? ప్రత్యేక హోదా గురించి వారు మాట్లాడతారా? ప్రత్యేక హోదా అనే మాట ఒక వ్యక్తి, వీరుడులాగా, ధీరుడులాగా, ధీశాలిలాగా ధైర్యంగా నిలబడి భారతదేశ చరిత్రలో కేంద్ర ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెట్టి కేంద్రాన్ని గడగడలాడించింది వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు. నిండు సభలో నేను చెబుతున్నాను. ప్రత్యేక హోదా కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు. ఈరోజు ప్రత్యేక హోదా అనే మాట ఈ తెలుగుదేశం పార్టీ వాళ్ల నోటి నుండి, ఈ చంద్రబాబు నాయుడు గారి వెంట రాకూడదు. ఎందుకంటే ప్రత్యేక హోదాను ఖూనీ చేసింది, ఈ తెలుగుదేశం పార్టీ, నారా చంద్రబాబు నాయుడు గారు.

అధ్యక్షా, ప్రత్యేక హోదా వద్దని చెప్పి, ప్రత్యేక హోదా కాదు, ప్రత్యేక ప్యాకేజీయే మాకు ముద్దు, ప్రత్యేక సూట్‌కేసు మాకు ముద్దు అని చెప్పిన ఆయన మాట్లాడతారా, ఆయనకు ఆ అర్హత లేదు. మోదీ

గారితో ఆరోజున మీరందరూ కలిసి ప్రయాణం చేసి, తరువాత బిజెపి నుంచి విడిపోయి మరలా సోనియా గాంధీ గారి కాళ్లు పట్టుకున్నది వాస్తవం కాదా? మరలా ఈరోజు మోదీగారి కోసం అమిత్‌షా గారి దగ్గరకు వెళ్లి కాళ్లు పట్టుకోవడం కోసం ప్రయత్నం చేసినా సరే మిమ్మల్ని బిజెపి పార్టీ, నరేంద్ర మోదీ గారు, అమిత్‌షా గారు మిమ్మల్ని క్షమించరు. మీరు కపట నాటకాలతో ఎన్నిసార్లు బిజెపి పార్టీని మోసం చేస్తారు? ఎన్నిసార్లు నరేంద్రమోదీ గారిని మోసం చేస్తారు? ***, *** లేకుండా ఈరోజున ఏమి మాట్లాడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరు నెలల్లో ఎన్నో సాధిస్తుంటే, అన్ని సాధించుకునే పరిస్థితుల్లో ఐదు సంవత్సరాలు కాలయాపన చేసిన మీకు ప్రత్యేక హోదా గురించి మాట్లాడే అర్హత లేదు. మీరు చేసే దుర్మార్గాన్ని ప్రజలు చూస్తున్నారు. మీరు ఎన్ని విచిత్ర వేషాలు వేస్తున్నారు. నలుగురు ఎంపీలను మీపార్టీ నుంచి బిజెపికి పంపించి ఈరోజున మరలా బిజెపితో....

(సబ్జెక్టు మీద మాట్లాడమని చెప్పండి సార్ అని టిడిపి సభ్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ అన్నారు)

సబ్జెక్టు చెబుతాను. అధ్యక్షా, ఇటువంటి వాళ్లకు మాట్లాడే అర్హత లేదని ఈ నిండు సభలో మీద్వారా చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః బిజినెస్ అడ్వయిజరీ కమిటీని ఉ.10.30 గంటలకు నిర్వహించాలని అనుకున్నాము. వాస్తవానికి ప్రశ్నోత్తరాల సమయం కూడా దాటిపోయింది. కాబట్టి టీ బ్రేక్ కొరకు సభను వాయిదా వేస్తున్నాను. దయచేసి సభ్యులందరూ గమనించాలని కోరుతున్నాను.

(The House then adjourned at 10.35 A.M.)

ఉ.11.40

(తేనీటి విరామనంతరం సభ తిరిగి ఉదయం 11.43 నిమిషాలకు సమావేశమైనది, గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Remaining all the Questions are deemed to have answered.

<u>GOVERNMENT DEGREE COLLEGE IN PAYAKARAOPETA</u>

LAQ.NO.543(7)

SRI GOLLA BABU RAO, M.L.A.

Will the Minister for Education be pleased to State:

a. Whether there is any proposal with the Government to start Government Degree College at Adda Road in Nakkapalli in Payakaraopeta Constituency; and

*** Expunged as ordered by the Chair

b. If so, the time by which said Degree College will be started?

HON'BLE MINISTER FOR EDUCATION (DR. AUDIMULAPU SURESH):

a. No Sir,

b. Doesn't arise.

<u>RECRUITMENT OF GRAMA SACHIVALAYAM POSTS</u>

L.A.Q.No.486(8)

SRI ANAGANI SATYA PRASAD, SRI PAYYAVULA KESHAV, SRI ATCHANNAIDU KINJARAPU, DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY, DR. NIMMALA RAMA NAIDU – M.L.A'S

Will the Hon'ble Minister Panchayat Raj & Rural Development, Mines and Geology be pleased to State:

(a) Whether the Government has noticed that irregularities took place in the recruitment of Grama Sachivalyam posts in the State;
(b) If so, the District - wise details of merit list and selection list published by District authorities; and
(c) The action taken by the Government in this matter?

HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (SRI PEDDIREDDI RAMACHANDRA REDDY):

(a) No Sir.
(b) Does not arise.
(c) Does not arise.

<u>AGRICULTURAL WORKS UNDER NREGS</u>

L.A.Q.No.621(9)

SRI CHIRLA JAGGI REDDY, M.L.A.

Will the Minister for Panchayat Raj and Rural Development be pleased to State:

(a) Whether there is any proposal with the Government to link Agricultural Works with NREGS;

(b) If so, the details thereof;

(c) The time by which Agricultural Works will be brought under the ambit of NRGES?

HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (SRI PEDDIREDDI RAMACHANDRA REDDY):

(a) This issue is under the purview of Government of India. As per the MGNREG Act, 60% of expenditure should be incurred on creation of

productive assets on Agriculture and Allied activities through development of Land, Water and Trees, which Andhra Pradesh Government is already doing.

(b) Does not arise.

(c) Does not arise.

ADARANA SCHEME

L.A.Q.No.556(10)

SRI P.G.V.R NAIDU, SRI ASHOK BENDALAM, SRI ANAGANI SATYA PRASAD – M.L.A's

Will the Minister for Backward Classes Welfare be pleased to state:

(a) The District-wise details of persons who submitted application for Adarana Scheme in 2018-19 in the State together with the number of persons found to be eligible for benefits, among them:
(b) Whether Government has noticed that implementation have not been handed over to them till now; and
(c) If so, the time by which they will be handed over to them?

HON'BLE MINISTER FOR BACKWARD CLASSES WELFARE (SRI MALAGUNDLA SHANKARA NARAYANA):
(a) No.of applications registered in 2018-19 for Adarana scheme in the State:7,67,137. No.of persons found eligible: 3,86,573
(District wise details are annexed in Annexure)
(b) Yes Sir, as against the eligible beneficiaries of 3,86,573, tools have been distributed for 3,48,837 beneficiaries leaving a balance of 37,736 beneficiaries
(c) Action has been initiated for distribution of remaining tools to 37,736 beneficiaries.

MR.SPEAKER: All the papers listed in the agenda are deemed to have been laid on the Table.

PAPERS LAID:

1. A copy of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2019 (A.P. Ordinance No.4 of 2019), as required under Clause 2(a) of Article213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 2019 (A.P. Ordinance No.5 of 20190, as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

3. A copy of the 42nd Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2018-19, as required under Section 394 of the Companies Act, 2013.

4. A copy of the Audit Report of the Andhra Pradesh Pollution Control Board for the year 2016-17, as required under Section 619/A of the Companies Act, 1956.

5. A copy containing the following Notifications and Removal of Difficulties Orders of the Andhra Pradesh Goods and Services Tax Act, 2017, as required under sections 166 and 172 of the Andhra Pradesh Goods and Services Tax Act, 2017:

1	G.O.MS.No.359 Revenue (CT-II) Department Dt.19.08.2019
2	G.O.MS.No.360 Revenue (CT-II) Department Dt.19.08.2019
3	G.O.MS.No.361 Revenue (CT-II) Department Dt.19.08.2019
4	G.O.MS.No.362 Revenue (CT-II) Department Dt.19.08.2019
5	G.O.MS.No.363 Revenue (CT-II) Department Dt.19.08.2019
6	G.O.MS.No.364 Revenue (CT-II) Department Dt.19.08.2019
7	G.O.MS.No.365 Revenue (CT-II) Department Dt.19.08.2019
8	G.O.MS.No.393 Revenue (CT-II) Department Dt.11.09.2019
9	G.O.MS.No.397 Revenue (CT-II) Department Dt.13.09.2019
10	G.O.MS.No.398 Revenue (CT-II) Department Dt.13.09.2019
11	G.O.MS.No.399 Revenue (CT-II) Department Dt.13.09.2019
12	G.O.MS.No.400 Revenue (CT-II) Department Dt.13.09.2019
13	G.O.MS.No.449 Revenue (CT-II) Department Dt.06.11.2019
14	G.O.MS.No.450 Revenue (CT-II) Department Dt.06.11.2019
15	G.O.MS.No.451 Revenue (CT-II) Department Dt.06.11.2019
16	G.O.MS.No.452 Revenue (CT-II) Department Dt.06.11.2019
17	G.O.MS.No.453 Revenue (CT-II) Department Dt.06.11.2019
18	G.O.MS.No.454 Revenue (CT-II) Department Dt.06.11.2019
19	G.O.MS.No.455 Revenue (CT-II) Department Dt. 06.11.2019
20	G.O.MS.No.456 Revenue (CT-II) Department Dt. 06.11.2019
21	G.O.MS.No.457 Revenue (CT-II) Department Dt. 06.11.2019
22	G.O.MS.No.458 Revenue (CT-II) Department Dt. 06.11.2019
23	G.O.MS.No.459 Revenue (CT-II) Department Dt. 06.11.2019
24	G.O.MS.No.460 Revenue (CT-II) Department Dt. 06.11.2019
25	G.O.MS.No.461 Revenue (CT-II) Department Dt. 06.11.2019
26	G.O.MS.No.462 Revenue (CT-II) Department Dt. 06.11.2019
27	G.O.MS.No.463 Revenue (CT-II) Department Dt. 20.11.2019
28	G.O.MS.No.464 Revenue (CT-II) Department Dt. 21.11.2019
29	G.O.MS.No.465 Revenue (CT-II) Department Dt. 21.11.2019
30	G.O.MS.No.466 Revenue (CT-II) Department Dt. 21.11.2019
REMOVAL OF DIFFICULTIES ORDERS	
1	G.O.MS.No.366 Revenue (CT-II) Department Dt. 19.08.2019
2	G.O.MS.No.401 Revenue (CT-II) Department Dt. 13.09.2019

వాయిదా తీర్మానం

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): రాష్ట్రంలో ఉల్లిపాయ ధరలు మరియు నిత్యావసర వస్తువుల ధరల గురించి శ్రీమతి ఆదిరెడ్డి భవాని మరియు ఇతర సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

(అంతరాయం)

Now Short Discussion on "Security of Women in the State".

(రాష్ట్రంలో ఉల్లిపాయ ధరలు మరియు నిత్యావసర వస్తువుల ధరల గురించి శ్రీమతి ఆదిరెడ్డి భవాని మరియు ఇతర సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని అనుమతించి చర్చకు అవకాశం ఇవ్వాల్సిందిగా ప్రతిపక్ష పార్టీ సభ్యులు కోరసాగారు)

MR.SPEAKER: Home Minister Garu..

(ఈ దశలో కొందరు ప్రతిపక్ష పార్టీ సభ్యులు తమ స్థానాల్లో నిలబడి ఉల్లి ధరల పై చర్చకు అనుమతించాల్సిందిగా కోరుతూ సభకు అంతరాయం కలిగించసాగారు)

Short Discussion on "Security of Women in the State".

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT. MEKATHOTI SUCHARITHA):

" రాష్ట్రంలో మహిళల భద్రత "

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళల రక్షణ, భద్రతను కట్టుదిట్టం చేయడానికి అనేక ముఖ్యమైన కార్యక్రమాలను అమలుచేస్తున్నది. ఈ ముఖ్య కార్యక్రమాలతో పాటుగా రాష్ట్రంలోని మహిళలు మరియు కిశోర బాలికలను చైతన్యపరచి, సాధికారత కల్పించడానికై రాష్ట్ర ప్రాతిపదిక కార్యక్రమాలను కూడా అమలుచేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ పోలీసు, మహిళాభ్యుదయం, శిశుసంక్షేమ శాఖలు మహిళల రక్షణ, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాయి. ఈ అంశాలను సాధించడానికి అనేక చొరవలతో ముందుకు వచ్చాయి. ప్రభుత్వం చేపట్టిన చొరవలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. **గ్రామ మహిళా సంరక్షక కార్యదర్శి (జిఎంఎస్‌కె) / వార్డు మహిళా సంరక్షక కార్యదర్శి (డబ్ల్యుఎంఎస్‌కె)**

ప్రభుత్వ(11,158 గ్రామ మహిళా సంరక్షక కార్యదర్శి పదవులను, 3809 వార్డు మహిళా సంరక్షక కార్యదర్శ పదవులను మొత్తం 14,967 పదవులను నోటిఫై చేసింది. 07-12-2019 తేదీనాటికి ఈ పదవులలో 9,574 మంది చేరారు. 2271 మందితో కూడిన

మొదటి బ్యాచ్ 09-12-2019 తేదీ నుండి 23-12-2019 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శిక్షణా కేంద్రాలలో శిక్షణకు వెళుతున్నారు. కార్యదర్శులందరూ శిక్షణ పొందేంతవరకు శిక్షణ కొనసాగుతుంది. గ్రామ / వార్డు మహిళా సంరక్షక కార్యదర్శుల (జిఎంఎస్‌కె/డబ్ల్యుఎంఎస్‌కె) ను గ్రామ సచివాలయంలో ముఖ్యమైన విభాగంగా నియమించడమైంది. ఈ జిఎంఎస్‌కెలను ప్రవేశపెట్టడంతో పోలీసు సేవలు మెరుగవుతాయి. శాంతిభద్రతల అంశాలు, కుల సంఘర్షణలు, పౌర వివాదాలు, వ్యవసాయ సంబంధ సమస్యలు, నీటి పంపక అంశాలు మొదలగు వాటి విషయంలో సమాచారం అందిస్తూ ఎస్.హెచ్.ఓకు ఉపయుక్తకరంగా ఉంటారు. ప్రధాన శాంతిభద్రతల సమస్యలను నివారించడంలోను, ఎస్.హెచ్.ఓకు సహాయపడతాయి. ఆమె మహిళా మిత్ర కమిటీకి కన్వీనరుగా ఉంటారు. గ్రామ పోలీసు అధికారితో కలిసి పాఠశాల, కళాశాలలను సందర్శించి, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మహిళా రక్షణ మొదలగు వాటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. సామాజిక దురలవాట్ల గురించి ఎస్.హెచ్.ఓకు సమాచారాన్ని సమకూరుస్తారు. ఆత్మహత్యలు, ఒత్తిడి నిర్వహణ అంశాలపై రైతులకు కౌన్సిలింగు సెషన్లలో పాల్గొంటారు. గ్రామ వాలంటీర్లు సమీకరించిన సమాచారాన్ని ఎస్.హెచ్.ఓకు పంపుతారు. దీనితోపాటు ఆమె కేసుల దర్యాప్తులోను, ఐఓ సందర్శనలకు ముందు నేర స్థలాన్ని రక్షించడంలోను, తప్పిపోయిన కేసులను పర్యవేక్షించడంలోను, బాల్యవివాహాలను నివారించడంలోను ఎస్.హెచ్.ఓకు సహాయపడతారు. వారు మద్యపాన వ్యసనం, మత్తు మందులు, లింగ వివక్షత మొదలగు అంశాల నివారణపై అవగాహనను కల్పిస్తారు. ఎన్.బి.డబ్ల్యులు/సమన్లను అందజేయడంలోనూ స్థానిక పోలీసులకు వీరు సహాయపడతారు మరియు అన్ని కేసులలో సాధన (పంచ్) సాక్షులుగా ఉంటారు. స్పందన-సురక్ష యాప్‌లో పేర్కొన్న 89 సేవలను సమకూర్చడంలో పి.ఎస్ మరియు పౌరుల మధ్య వారధి మాదిరిగా వ్యవహరిస్తారు.

ఉ. 11.50

(కొంతమంది ప్రతిపక్ష సభ్యులు కొన్ని ఫొటోస్టాట్ కాపీలను చేబూని వెల్‌లోకి వచ్చి ఉల్లిపై చర్చ చేపట్టాలి, ఉసురు తీసిన ఉల్లి షేమ్ షేమ్, ఉల్లిపై చర్చకు పారిపోతున్న ప్రభుత్వం షేమ్ షేమ్, ఉల్లి మీద సమాధానం చెప్పాలని నినాదాలు చేస్తూ, పౌర సరఫరాల శాఖా మంత్రి గారి సొంత నియోజకవర్గానికి సంబంధించి సమాధానం చెప్పాలి, ఒక్కసారి మైకు ఇవ్వండి సార్ అని అన్నారు)

2. మహిళా మిత్ర :

ఈ చొరవను ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగం చేపట్టింది. సమాజం ఆలోచనలను మార్చుతూ, సమాజంలోని అన్ని వర్గాలకు ప్రత్యేకించి యువత, బాలలకు అవగాహన కల్పించి మహిళలపై జరుగుతున్న నేరాలను తగ్గించడమే లక్ష్యంగా ఉంది. సిఐడి, మహిళా రక్షణ విభాగం అదనపు ఎస్.పి

రాష్ట్ర నోడల్ అధికారిగా ఉండగా, డెప్యూటీ ఎస్.పి మహిళా పిఎస్ / మహిళా సిఐ / మహిళా డెప్యూటీ ఎస్.పి జిల్లా నోడల్ అధికారిగా ఉంటారు. ప్రతి పోలీసు స్టేషనులో ఇద్దరు పోలీసు అధికారులను మహిళా మిత్ర సమన్వయ కర్తలుగా చేసి, మహిళా మిత్ర లక్ష్యాలు, ఉద్దేశాల అంశాలపై శిక్షణ ఇవ్వడమయింది.

కమిటీ ఏర్పాటు :

మహిళా మిత్ర సమన్వయకర్తలు మహిళలు, బాలల సమస్యలు, అంశాలపట్ల అవగాహన గల ప్రాధాన్యతపరంగా సేవాబావం గల మహిళా వాలంటీర్లు, ప్రఖ్యాతిగాంచిన ఎన్.జి.ఓ సభ్యులు, ఉపాధ్యాయులతో ప్రతి గ్రామం / వార్డు కోసం ఒక్కో కమిటీ చొప్పన మహిళా మిత్ర గ్రామ కమిటీలను ఏర్పాటుచేస్తారు. మహిళా మిత్ర గ్రామ కమిటీలలో గ్రామ మహిళా సంరక్షక కార్యదర్శి / వార్డు మహిళా సంరక్షక కార్యదర్శి కన్వీనరుగా చేర్చబడాలి.

(నినాదాలు కొనసాగింపు)

కమిటీల విధులు, బాధ్యతలు :

మహిళలు, బాలలకు సంబంధించిన అంశాలను గుర్తించడం, పోలీసు స్టేషనుకు సత్వరమే నివేదంచడం, పోలీసు సమన్వయకర్తలతోపాటుగా కమిటీ సమావేశాలను నిర్వహించడం, స్థానిక ప్రజలకు చట్టాలు, నియమావళులు, కార్యవిధానాల గురించి అవగాహన కల్పించడం, గుడ్ టచ్ –బ్యాడ్ టచ్, బాలల లైంగిక దుర్భాష గురించి పిల్లలలో అవగాహన కల్పించడం, హెల్ప్ లైన్ల వాడకానికి సంబంధించిన అవగాహన, బాల్య వివాహలు, బాల కార్మికవ్యవస్థ, బెల్టు షాపులు, గేమింగ్, విధులు, పని ప్రదేశాలలో వేదింపుల గురించి సమాచారం ఇవ్వడం ఈ కమిటీల బాధ్యత.

3. సైబర్ మిత్ర :

సైబర్ స్పేస్‌లో మహిళాభద్రత క్రింద ఆపదలోవున్న మహిళల సమస్యలను తక్షణమే పరిష్కరించడం కోసం ప్రత్యేక వాట్సాప్ నెం. **9121211100** ను ఏర్పాటు చేయడమయింది. అంతేగాక అవగాహన కల్పించడం, మహిళలలో విశ్వాశాన్ని నింపడానికి బహిరంగ ప్రచారాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడమవుతున్నది.

(నినాదాలు కొనసాగింపు)

4. మహిళల భద్రత కోసం కఠిన న్యాయ చర్య:

మహిళా భద్రతను కట్టుదిట్టం చేయడానికి వీలుగా, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల తక్షణ నమోదు కోసం అన్ని పోలీసు స్టేషన్లు, స్టేషన్ హౌస్ అధికారులకు నియతకాలిక సూచనలను ఇవ్వడమవుతున్నది. అంతేగాక జీరో–ఎఫ్ఐఆర్ నమోదు చేయడంకోసం ఆంధ్రప్రదేశ్ డిజిపి స్పష్టమైన ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది.

5. ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు :

మహిళల పై నేరాల కేసుల సత్వర పరిష్కారం కోసం 13 ప్రత్యేక కోర్టులు (ఒక్కో జిల్లాలో ఒక్కొక్కటి) ఉన్నాయి. వీటికి అదనంగా 2019 అక్టోబరు 2వ తేదీ నుంచి పోస్కో కేసుల సత్వర పరిష్కారం కోసం 8 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు కూడా పనిచేస్తున్నాయి.

6. మహిళా హెల్ప్ లైన్లకు సంబంధించి

100 – పోలీసు హెల్ప్ లైన్

112 – ఏకైక అత్యవసర హెల్ప్ లైన్. ఇందులో అత్యవసర స్పందన మద్దతు వ్యవస్థ ద్వారా పోలీసు, అగ్ని మాపక, ఆరోగ్య మరియు ఇతర హెల్ప్ లైన్లు కలిసివుంటాయి.

181– మహిళా హెల్ప్ లైను పథకం సార్వత్రీకరణ క్రింద ఆంధ్రప్రదేశ్ కోసం టోల్ ఫ్రీ మహిళా హెల్ప్ లైన్ నంబరు.

ప్రస్తుతం ఉన్న అత్యవసర సేవలు అంటే, పోలీసు 100, అగ్నిమాపక 101, చైల్డ్ హెల్ప్ లైను 1098, హాస్పిటల్ / అంబులెన్స్ 108, అత్యవసర స్పందన సర్వీసులు 112 మరియు ఉచిత న్యాయ సేవల కోసం నల్సా హెల్ప్‌లైన్‌ను 181తో ఏకీకృతం చేయడం కూడా జరిగింది. ఈ పథకానికి నిర్భయ నిధి నుండి నిధులను సమకూర్చడమయింది.

ఈరోజు వరకు 2016 నుండి 7,95,989 కాల్స్‌ను స్వీకరించడమయింది. 6,63,636 కాల్స్‌కు సమాధానం కూడా ఇవ్వడం జరిగింది. తక్షణ సహాయం అవసరమవుతూ చెల్లుబాటయ్యే కేసులుగా 3,480 కాల్స్‌ను గుర్తించడం జరిగింది.

(నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): దయచేసి కూర్చోండి, ముఖ్యమంత్రిగారూ మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, మహిళా భద్రత మీద ఒక ముఖ్యమైన సబ్జెక్టు మీద రాష్ట్ర హోం మంత్రిగారు...

(ప్రతిపక్ష పార్టీ ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు తన స్థానం వద్ద నిలబడి ఈ సోదా అని అన్నారు)

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యుల నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): దయచేసి కూర్చోండి. Please go back.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): రాష్ట్ర హోం మంత్రిగారు చర్చ ప్రారంభిస్తూ రాష్ట్రంలో ఉన్న మహిళల పరిస్థితి ఏమిటి, వాళ్ల భద్రతకు సంబంధించిన అంశాల మీద మాట్లాడుతూ ఉంటే, వీళ్లు ఈ ఉల్లిపాయ మీద సబ్జెక్టు ఏదైతే తీసుకొస్తున్నారో, దీనిని ఎవరూ వ్యతిరేకించడం లేదు. దీనిమీద చర్చ జరిపేందుకు సిద్ధంగా ఉన్నాము. దేశంలో ఏ ప్రభుత్వమూ చేయని కార్యక్రమాలు మా ప్రభుత్వం చేస్తూ ఉంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యుల నినాదాలు కొనసాగింపు)

ఉల్లి గురించే మాట్లాడుతున్నానయ్యా వినండి. దేశం మొత్తం మీద కేజీ రూ.25లకు అమ్ముతున్న రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

(వెల్‌లో నిలబడి ఉన్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఎంతమందికి ఇస్తున్నారు, పల్లెటూళ్లలో పరిస్థితి ఏమిటని అన్నారు)

ఇంత తక్కువ ధరకు అమ్ముతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే, ప్రతీ రైతు బజారులోనూ కేజీ రూ.25లకే అమ్ముతోన్న పరిస్థితి.

(వెల్‌లో నిలబడి ఉన్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు వాయిదా తీర్మానాన్ని అలా చేస్తున్నారా లేదా, మీ ప్రభుత్వం ఏమి చేస్తుందో చెప్పండి, మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని, ఉల్లిపాయల కోసం జనాలు చనిపోతున్నారు, అదీ కూడా పౌర సరఫరాల మంత్రిగారి నియోజకవర్గంలోనే అని అన్నారు)

ఇంతవరకూ 36,536 క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి రైతు బజార్లలో కేజీ రూ.25లకు అమ్ముతోన్న రాష్ట్రం మనదొక్కటే.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఇక్కడ దొరకడం లేదు అని చెప్పి షోలాపూర్, అల్వార్ నుంచి కూడా కొనుగోలు చేస్తున్నాము. ఎక్కడ దొరికినా కూడా కొనుగోలు చేసే కార్యక్రమం చేస్తున్నాము. ఉల్లి పంట రైతులకు గిట్టుబాటు గాక పొలాల్లోనే వదిలేసే పరిస్థితిని ఇదే చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో చూశాము. ఈరోజు రైతులకు మంచి ధర వస్తోంది, వినియోగదారులెవరూ ఇబ్బంది పడకూడదు అనే దాంట్లో భాగంగా ప్రభుత్వం కల్పించుకుని రైతు బజార్లలో కేజీ రూ.25లకు ఉల్లి అమ్మకం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారి హెరిటేజ్ షాపులో ఎంతకు అమ్ముతున్నారో తెలుసా, చంద్రబాబునాయుడుగారి హెరిటేజ్ షాపులో కేజీ ఉల్లి రూ.200లకు అమ్ముతున్నారు.

(అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

అధ్యక్షా, ఇక్కడికి వచ్చిన తర్వాత వీళ్లు ఇలా పేపర్లు పట్టుకొని ఇంత దిగజారిపోయి వీళ్లా అధ్యక్షా మాట్లాడేది? వీళ్లు మాట్లాడుతున్నారు. నిజంగా న్యాయం, ధర్మం అనేవి వీళ్లకు, వీళ్లు చేసే పనులకు ఎక్కడైనా ఉన్నాయా? ఇంత ముఖ్యమైన చర్చ జరుగుతూ ఉంటే, రాష్ట్రంలో మహిళల భద్రత గురించి చర్చ జరగాల్సిన అవసరం ఉంది. దేశంలో కూడా నిజంగా సంచలనాత్మకమైన పరిస్థితులు కనిపిస్తూ ఉన్నాయి. రాష్ట్రంలో కూడా ఎంత దిగజారిపోయిన పరిస్థితులు కనిపిస్తూ ఉన్నాయంటే కొత్త చట్టాలు తీసుకొని రావాలి, ప్రజలకు కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయాలి. ఉన్న చట్టాలు ఎంత లోపభూయిష్టంగా, ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో అవి కూడా చర్చ జరగాలి. ఎంత దారుణమైన పరిస్థితుల్లో మహిళలు ఉన్నారన్న విషయాల మీద, వాళ్లకు భద్రత ఎలా పెంచాలి అన్న అంశాల మీద ఒక లోతైన చర్చ జరగాలి. ఒక మంచి చట్టం తీసుకొచ్చే కార్యక్రమం కూడా ఇదే అసెంబ్లీ సమావేశాల్లోనే చేయబోతున్నామని గర్వంగా కూడా నేను చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

కాబట్టి దయచేసి చర్చ జరిగేదానికోసం నాలుగు అడుగులు ముందుకు వేయండని చెప్పి మిమ్మల్ని కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): హోం మినిస్టరుగారి స్టేట్‌మెంట్ పూర్తి కానివ్వండి.

మ.12.00

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT. MEKATHOTI SUCHARITHA) :

7. మహిళా పోలీసు వాలంటీర్లు :

- కేంద్ర ప్రభుత్వ డబ్ల్యుసిడి మంత్రిత్వ శాఖ మహిళా పోలీసు వాలంటీర్లు (ఎంపివిలు) పథకాన్ని ప్రారంభించింది. జెండర్ సమస్యలపై పోలీసు అందుబాటును సుగమం చేయడానికి స్థానిక పరిధిలో నాయకత్వాన్ని బలోపేతం చేయడం కోసం సాధికారతగల, బాధ్యతాయుత, సామాజిక అవగాహనగల మహిళలుగా ఎంపివిలను తీర్చిదిద్దడమయింది.
- ఎంపివిలు మహిళలపై నేరాలను ఎదుర్కొవడానికి పబ్లిక్ పోలీసు ఇంటర్‌ఫేస్‌గా సేవలను అందిస్తారు. గృహహింస, బాల్యవివాహాలు, వరకట్న వేధింపులు, బహిరంగ ప్రదేశాలలో

మహిళలు ఎదుర్కొన్న హింస వంటి మహిళలపై జరిగిన హింసాత్మక ఘటనలను నివేదించడం ఎంపివి యొక్క స్థూల కర్తవ్యం. ఈమె సమాజానికి ఆదర్శంగా ఉంటుంది.

- వై.ఎస్.ఆర్ కడప, అనంతపురం జిల్లాలో ఎంపివిల పనితీరు చాలా బాగుంది. ప్రస్తుతం ప్రతి ఒక్క జిల్లాలో 1500 మంది ఎంపివిలు పనిచేస్తున్నారు.

8. ఆంధ్రప్రదేశ్ లో మానవ రవాణా నిరోధక యూనిట్లు :

ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ సభ్యులు అంతేగాక, ప్రఖ్యాతిగాంచిన స్థానిక ఎన్.జి.ఓలకు చెందిన సభ్యుల సహాయంతో వ్యక్తుల రవాణాను నిరోధించి, అరికట్టడం. అవసరమైనపుడు ఏలూరు, గుంటూరు, అనంతపురంలలో ఏహెచ్‌టియులను ప్రకటించడం జరిగింది.

9. పోస్కో నేరస్థులపై హిస్టరీ షీట్లు :

పోస్కో కేసులలో హిస్టరీ షీట్లను తెరవాలని, పదే పదే అవే నేరాలకు పాల్పడుతున్న నేరస్థులను నిర్బంధించాలని యూనిట్ అధికారులకు ఆదేశాలను జారీ చేయడమయింది.

10. **పైలట్ విధానంలో** ప్రకాశం పోలీసులచే ప్రాజెక్టు అభయ్ రాత్రివేళలో అవసరంవున్న మహిళలను తీసుకురావడానికి స్టాండ్‌బైగా 8 నాలుగు చక్రాల వాహనాలు, 70 ద్విచక్ర వాహనాలతో ఇటీవల ప్రకాశం జిల్లాలో 'అభయ్' అని పిలిచే ఒక పైలట్ కార్యక్రమాన్ని ప్రారంభించడమయింది.

డ్రైవరు,శరీరానికి ధరించే కెమెరా, వాకీ-టాకీతో ఒక మహిళా పోలీసు అధికారి నిర్వహణలో 8 నాలుగు చక్రాల వాహనాలలో ప్రతి ఒక్క దానిని రాత్రి 9 నుండి ఉదయం 5 గంటల మధ్య 100/112 నెంబరుపై ఎస్ఓఎస్ కాల్ అందిన వెంటనే పంపడానికి సిద్ధంగా ఉంటుంది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైనట్లయితే, ఆంధ్రప్రదేశ్ పోలీసు ఈ ప్రాజెక్టును యావత్ రాష్ట్రానికి విస్తరింప చేయడమవుతుంది.

11. సఖి : వన్ స్టాప్ సెంటర్

- హింసకు గురైన మహిళలకు ఒకేచోట సమగ్ర మద్దతు మరియు సహాయం అందించేందుకు వన్ స్టాప్ సెంటర్లను (ఓఎస్‌సిలు) ఉద్దేశించడమయింది. అన్ని జిల్లా ప్రధాన కార్యస్థానాలలోను 13 స్టాప్ సెంటర్లు ఉన్నాయి.
- కులం, వర్గం, మతం, ప్రాంతం, లైంగిక ధోరణి లేదా వివాహ స్థితితో సంబంధం లేకుండా హింసకు గురైన 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలతో సహా మహిళలందరికీ ఓఎస్‌సి మద్దతు ఇస్తుంది.

- నిస్సహాయులైన మరియు హింసకు గురైన మహిళలకు 24/7 సేవలను అందించేందుకు రోజంతా పనిచేస్తూ ఉన్న సిబ్బందితో 13 జిల్లాలన్నింటికీ వన్ స్టాప్ సెంటర్లను వర్తింపచేయడమయింది.
- వన్ స్టాప్ సెంటర్లలో మొత్తం 7768 కేసులు నమోదయ్యాయి. 12,995 సేవలను అందించడమయింది. ఇప్పటి వరకు 721 విజయగాథలను నమోదుచేయడమయింది.

12. మహిళా శక్తి కేంద్రాలు :

సామాజిక భాగస్వామ్యం ద్వారా గ్రామీణ మహిళలకు సాధికారత కల్పించేందుకు మరియు వాటిలో వారి పూర్తి సామర్థ్యాన్ని పొందే పర్యావరణాన్ని కల్పించేందుకు 13 జిల్లాలలో మహిళా శక్తి కేంద్రాలను అమలుచేయడమవుతున్నది.

- వారి హక్కులను వినియోగించుకునేందుకు, శిక్షణ మరియు సామర్థ్య నిర్మాణం ద్వారా వారికి సాధికారత కల్పించేందుకోసం ప్రభుత్వాన్ని సంప్రదించేందుకు గ్రామీణ మహిళల కోసం వారు అనుసంధానత కల్పిస్తున్నారు. విద్యార్థి వాలంటీర్ల సేవలను వినియోగించుకోవడం ద్వారా దీనిని నిర్వహించడమవుతుంది.
- 13 జిల్లాల్లోని మహిళల కోసం జిల్లా స్థాయి కేంద్రాలను నెలకొల్పే ప్రక్రియ పూర్తయింది. ప్రతి జిల్లాలోని 8 బ్లాక్‌ల కోసం ఆకాంక్షిత జిల్లాలైన విజయనగరం, విశాఖపట్నం, మరియు వైఎస్ఆర్ కడప జిల్లాల కోసం బ్లాక్ స్థాయి కార్యకలాపాలను మంజూరు చేయడమయింది.

13. మహిళలు మరియు పిల్లల కోసం సంస్థలు

నిస్సహాయతలో ఉన్న లేదా సంరక్షణ అవసరం ఉన్న మహిళలు మరియు పిల్లలకు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ వసతి కల్పిస్తున్నది.

- ఎస్.పిఎస్.ఆర్ నెల్లూరు మరియు అనంతపురంలలో రెండు (2) సేవా సదనాలు, శ్రీకాకుళం మరియు రాజమండ్రిలలో రెండు (2) రాష్ట్ర సదనాలు పనిచేస్తున్నాయి. వీటికి అదనంగా, శాఖ ఆలనా, పాలనా అవసరం ఉన్న పిల్లల కోసం 46 శిశుసదనాలను మరియు 14 శిశు గృహాలను నిర్వహిస్తున్నది.
- మహిళల అక్రమ రవాణా బాధితుల కోసం కృష్ణా జిల్లాలో ఒక (1) సహ–యజమాన్య సంరక్షణాలయం పనిచేస్తున్నది.
- రాష్ట్రంలోని నిస్సహాయులైన మహిళల కోసం 29 స్వధార్ గృహాలు పనిచేస్తున్నాయి. (మహిళా ప్రాంగణాలలో 13, ఎన్.జి.ఓలు నిర్వహిస్తున్నవి 16). ఈ సదనాలలో 454 మంది మహిళలకు వసతి కల్పించడమయింది.
- అక్రమ రవాణా నుండి రక్షించబడిన మహిళల కోసం రాష్ట్రంలో 5 ఉజ్వల సదనాలు పనిచేస్తున్నాయి.

14. గృహ హింస నుండి మహిళల సంరక్షణ :

మహిళల సంరక్షణ కోసం సంరక్షణాధికారులుగా డిడబ్ల్యుసిడిఎలలోని అందరు ప్రాజెక్టు డైరెక్టర్లను, రెవెన్యూ శాఖలోని రెవెన్యూ డివిజనలు అధికారులను, సర్వీసు ప్రొవైడర్లుగా 55 ఎన్.జి.ఓలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ప్రతి జిల్లాలోనూ మద్దతు సిబ్బందితోపాటుగా సామాజిక, న్యాయ కౌన్సిలర్లు, హోంగార్డులతో కూడిన గృహ హింస నివారణ విభాగాలను నెలకొల్పడమయింది. గృహ హింసకు గురైన మహిళా బాధితులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించేందుకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మరియు ప్రభుత్వ ఆసుపత్రులను ప్రకటించడమయింది.

15. సహాయ, పునరావాస పథకం :

- అత్యాచార బాధితులకు మహిళల శీలభంగం, మానభంగం, మహిళలు లేదా పిల్లలను అపహరించడం మరియు బలవంతంగా ఎత్తుకుపోవడం, వరకట్న మరణం లేదా వరకట్న హత్య 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సుగల మైనర్ల లైంగిక వేధింపులు (మానభంగం), లేదా సామూహిక అత్యాచారం, అక్రమ రవాణా నుండి రక్షించబడిన మహిళలు మరియు పిల్లలు, యాసిడ్ దాడులకు గురైన మహిళలు, బాలికలకు సహాయ పునరావాసం కోసం మహిళలు మరియు బాలికలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందిస్తుంది.
- జిల్లా న్యాయ సేవా అథారిటీ ద్వారా జాతీయ న్యాయ సేవా సంస్థ యొక్క నష్టపరిహారం ద్వారా నిర్భయ నిధి క్రింద బాధితులకు కేంద్ర ప్రభుత్వం కూడా నష్టపరిహారాన్ని అందిస్తున్నది.

16. సమగ్ర శిశు సంరక్షణ పథకం :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమగ్ర శిశు సంరక్షణ పథకం క్రింద ఈ క్రింది చర్యలు చేపట్టడమవుతుంది.

- ఆలనా, పాలనా అవసరమైన పిల్లలు మరియు చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న పిల్లల సమస్యలను పరిష్కరించడం కోసం 13 జిల్లాలలో జిల్లా శిశు సంరక్షణ యూనిట్లు, శిశు సంక్షేమ కమిటీలు మరియు బాల నేరస్థుల న్యాయ మండళ్లు పనిచేస్తున్నాయి.
- చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లుగా ఆరోపించబడిన పిల్లల కోసం ఆరు (6) పరిశీలనా సదనాలను, చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని కనుకొనబడిన పిల్లల కోసం 2 ప్రత్యేక (బాలుర) సదనాలు మరియు బాలికల కోసం రెండు (2) సదనాలను కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్నది.

(సభ గందరగోళ పరిస్థితిలో మంత్రి గారి స్టేట్‌మెంట్ రీడింగ్ కొనసాగింది)

(6, 7 గంటలు జనాలు లైన్లో ఉంటున్నారు, కనీసం ఉల్లిపాయ ఇవ్వలేని ప్రభుత్వం షేం.. షేం.. అనిప్రతిపక్ష సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః సీఎం గారే చర్చిస్తామంటున్నారు, మాట్లాడండి. I am very sorry, this is not the way. Chief Minister himself has made a statement. దీనిపై కూడా మాట్లాడదామన్నారు. మీరు ఎప్పుడుపడితే అప్పుడు మైక్ ఇవ్వాలని అడిగితే నేను ఇవ్వను. ఈరోజు అత్యంత ముఖ్యమైన మహిళల భద్రతపై చర్చ జరుగుతుంటే what is your concern about ladies protection? Chief Minister has made a statement, ముఖ్యమంత్రి గారే సమాధానం చెబుతూ వస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

ముఖ్యమంత్రి గారే దీనిపై చర్చిస్తానన్న తరవాత మీకు (ప్రతిపక్షం) వచ్చిన సమస్య ఏమిటి?

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఉల్లిగడ్డల విషయమై ప్రతిపక్షం ఏదైదే ప్రస్తావిస్తోందో, దానిని గమనించినట్లైతే ఎంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారంటే..

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

ఇది అందరికీ సంబంధించిన విషయం, ఉల్లిగడ్డల విషయంను చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది, దానిపై క్లుప్తంగా ముఖ్యమంత్రి గారు కూడా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు.

('ఉల్లి చర్చపై పారిపోతున్న ప్రభుత్వం షేం..షేం..', 'ఉల్లిపై చర్చ జరగాలి' అని పదే పదే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్పిస్తూ వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు పోడియంలోకి వచ్చారు)

భారతదేశంలో ఉల్లిగడ్డలను కేజీ కేవలం రూ.25లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే రైతు బజార్ల ద్వారా ఇస్తుందని, ఎక్కడో సోలాపూర్ నుంచి, రాజస్థాన్‌లోని అల్వార్ నుంచి కూడా ఉల్లిని దిగుమతి చేసుకుంటున్నాం. ఇంకా మెరుగుపరచడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

(అంతరాయం కొనసాగింపు)

ఉల్లి పట్ల మా ప్రభుత్వం ఒక ప్రాపర్ ఫార్మాట్‌లో చర్చకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం మహిళల భద్రతపై, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై చర్చ ఉంది. చరిత్రలో ఎప్పుడో ఒకసారి కొన్ని సంఘటనలు

మాత్రం దేశమంతా లేచి నిలబడి చూస్తుంది, అటువంటి సంఘటనే మొన్న జరిగిన హైదరాబాద్ సంఘటన అని తెలియజేస్తున్నాను. అందులో భాగంగా చట్టం కూడా తీసుకుని రావాలి, దానిపై చర్చకు రండని, మీ సలహాలు ఇవ్వండని ఒక మహిళా రాష్ట్ర హోంశాఖామంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తుంటే, ఉల్లి పట్ల తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు, వాళ్లు (ప్రతిపక్షం) ఉద్దేశపూర్వకంగా డిస్టర్బ్ చేస్తున్నారు.

(ప్రొసీడింగ్స్‌కు అంతరాయం కల్పిస్తున్న పోడియంలో ఉన్న సభ్యుల్ని సస్పెండ్ చేయండి స్పీకర్ గారు అని సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు)

వాళ్లకు (ప్రతిపక్షం) నిజంగా బాధ్యత ఉంటే, ఇంత ముఖ్యమైన చర్చ జరిగేటప్పుడు ఉల్లిని **gift wrapper box** లో సభాపతి గారికి పంపిస్తారా! ఎంత బాధ్యతారహితంగా ఉన్నారంటే....

(ఉల్లి కోసం ప్రాణాలు పోతున్నాయి సార్ అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

ఈరోజు ఇంత మాట్లాడుతున్నారు, అంత **concern** ఉంటే కేజి రూ.25 లకు రైతు బజార్లల్లో దొరికేటప్పుడు, హెరిటేజ్‌లో రూ.200 లకు ఎలా అమ్ముతున్నారు? నేను కొన్న ధరకు నా హెరిటేజ్‌లో ఇస్తానని ప్రతిపక్ష నాయకుడు చెప్పాలి.

(అంతరాయం కొనసాగింపు)

రూ.25, రూ.30 లాభం వదలిపెట్టకూడదు, అక్కడ మాత్రం లాభం రావాలి. ఈరోజు సభలో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలపై చర్చ జరుగుతుంటే వాళ్లు (ప్రతిపక్షం) ఒక డబ్బాలో ఉల్లిగడ్డల్ని స్పీకర్ గారికి ఇస్తున్నారంటే ఎంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారో తెలిస్తోంది. ఇది చాలా దారుణం.

(ఉల్లి చర్చపై పారిపోతున్న ప్రభుత్వం షేం..షేం..అని పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు పదే పదే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

సభా సమయాన్ని వేస్ట్ చేయడం చాలా దారుణం, బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించడం దారుణం. మహిళల పట్ల వాళ్లకు (ప్రతిపక్షం) ఎంత **concern** ఉందో ఈరోజు క్లియర్‌గా కనబడుతోంది.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

శ్రీమతి విడదల రజిని **(SMT. VIDADALA RAJINI)**(చిలకలూరిపేట)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు మనం **Security of Women in the State** గురించి మాట్లాడుకుంటున్నాం. చాలా బాధాకరమైన విషయం ఏమంటే మహిళల భద్రత గురించి మాట్లాడుతుంటే ప్రతిపక్ష నేతలు సభలో వారికి ఉన్న అనుభవంతో చర్చను పక్కదోవ పట్టించి మాట్లాడడం చాలా బాధకరం.

(Members belonging to Telugu Desam Party raised slogans “Irresponsible Government, Adamant Government shame... shame...”)

ఈరోజు మహిళల భద్రత అనే అంశంపై మాట్లాడుకుంటున్నాం. దేశవ్యాప్తంగా మహిళలకు భద్రత అనేది లేదు. మనం ఎన్నిసార్లు, ఎన్ని విధాలుగా మాట్లాడుకున్నా మహిళల భద్రతకు వచ్చేసరికి నిజంగా ప్రశ్నార్థకంగా మారుతుంది. మహిళల భద్రత అనగానే సభలోనున్న ప్రతిపక్ష సభ్యులు ఈవిధంగా సభకు అంతరాయం కల్పించడం నిజంగా బాధాకరం. మహిళలపై జరిగిన, జరుగుతున్న దాడులను మనం రోజూ చూస్తున్నాం. మొన్న మన పొరుగు రాష్ట్రమైన తెలంగాణాలో దిశా అత్యాచారం గురించి విన్నాం. దానిని పరిగణనలోకి తీసుకుంటే నవంబర్ 28వ తేదీన..... భారతదేశంలో నవంబర్ 28 అనేది ఒక మామూలు రోజు, ఆరోజు ఏమి జరిగిందంటే హైదరాబాదులో డాక్టర్‌పై అత్యాచారం, ఆ తరువాత ఆమె సజీవ దహనం కూడ జరిగింది.

మ.12.10

(వెల్ మరియు పోడియంలోకి వచ్చిన ప్రతిపక్ష సభ్యులు సర్ సర్ మా నాయకుడికి మాట్లాడేందుకు మైకు ఇస్తామన్నారు అని స్పీకర్ గారిని అడుగసాగారు)

రాంచీలో 25ఏళ్ల యువతి మీద 12మంది అత్యాచారం చేశారు. ఆ తరువాత హత్య కూడా చేశారు. అట్లాగే తమిళనాడులో బాలికపై సామూహిక అత్యాచారం జరిపిన తరువాత హత్య కూడా చేయడం జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లో ఒక బాలికపై ఒక ఆటోడ్రైవర్ అత్యాచారం చేశాడు. ఈ నాలుగు సంఘటనలు కూడా నవంబర్ 28వ తేదిన మన దృష్టికి వచ్చాయి. ఈ ఒక్కరోజులో ఈ నాలుగు సంఘటనలు తెరమీదకు వచ్చాయంటే నిజంగా ప్రతీరోజు ఎన్ని అత్యాచారాలు జరుగుతున్నాయి, ఎన్ని తెరపైకి వస్తున్నాయి? మహిళలు అభద్రతకు గురి అవుతున్నారు. నిజంగా ఒక రేప్‌కు గురైన మహిళ తల్లిదండ్రులు బయట చెప్పుకుంటే సమాజంలో ఎలా ఉంటుందో తెలియని పరిస్థితిలో కేసు నమోదు చేయక అభద్రతకు గురి అయిన పరిస్థితి మనం చూస్తున్నాం. ఆడపిల్లల మీద అత్యాచారం గానీ, హత్యలు చేయడం గానీ సర్వ సాధారణంగా మారిపోయింది. ఈరకంగా జరుగుతున్నప్పుడు మనందరం కూడా సోషల్ మీడియాలో hashtag ల పేరుతో, ఆ బాధితురాలి పేరుతో మనందరం కూడా షేర్ చేస్తున్నాం. అంతటితో ఆగిపోతున్నాయి. ఎందుకీ ఈ మాట అంటున్నానంటే రీసెంట్‌గా నేను తెలుసుకున్నదేమంటే National Crime Bureau records ప్రకారం ఒక్క రోజులో ప్రతీ పదిహేను నిమిషాలకు ఒక అత్యాచారం జరుగుతోంది. యావరేజ్‌గా ఒక్కరోజులో 92 అత్యాచారాలు జరుగుతున్నాయి. ఈవిధంగా చూసుకుంటే 2017లో దేశంలో రిజిస్టర్ అయిన రేప్ కేసుల సంఖ్య 33,659 ఉన్నాయి. గత పదేళ్లుగా రిజిస్టర్ అయిన రేప్‌ల సంఖ్య 2,78,886. అంటే one out of four cases is being punished and the rest is not known. On an average చూస్తే, 25శాతం కన్నా తక్కువ శిక్షలు పడుతున్నాయి. అందులో 93.1శాతం ఆ బాధితులకు కూడా నిందితులు ఎవరో తెలియదు, ఏం అవుతుందో కూడా తెలియని

పరిస్థితిలో ఉన్నాం. ఈరకంగా చూస్తే ప్రభుత్వం నిబంధనలను ఇంకొంచెం కఠినతరం చేయవలసిన అవసర ఉందని మనకు అర్థమౌతుంది. ఎందుకంటే మహిళలు చాలా అభద్రతగా ఉంటున్నారు. మహిళలందరూ కూడా ఇంకా బిక్కు బిక్కున బ్రతికే పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే స్త్రీ అంటే....(మైకు కట్ చేయబడింది)

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు వచ్చి సర్ సర్ మాకు మాట్లాడేందుకు మైకు ఇస్తామన్నారు అని స్పీకర్ గారిని అడుగసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : ఏంటి చెప్పండి? అతి ముఖ్యమైన మహిళా భద్రత పైన సభలో చర్చిస్తుంటే మీరు ఆమోదిస్తారా? అడ్డుకుంటారా? గౌరవ ముఖ్యమంత్రిగారు ఉల్లిమీద చర్చిస్తామన్న తరువాత కూడా... ఆరోజు ఉల్లి మీద చర్చించండి ఇప్పుడు దాని ప్రస్తావన తీసుకురాకండి. I will not allow it. ఇప్పుడు మహిళా భద్రత పైన చర్చ జరుగుతుంది. దానిపైన మీ అభిప్రాయాలను, సూచనలను చెప్పండి. ఉల్లి పైన సిఎంగారే ప్రకటిస్తానని చెప్పారు. అప్పుడు మాట్లాడండి. ... నో నో రామానాయుడుగారు.... మీరు మాట్లాడండమ్మా ...

(ప్రతిపక్ష సభ్యులు వెల్ మరియు పోడియం వద్ద ప్లకార్డులు చూపిస్తూ "సర్ సర్ మాకు మాట్లాడేందుకు ఒక్క నిమిషం మైకు ఇవ్వండి సర్ " అని స్పీకర్ గారిని అడుగసాగారు)

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT.R.K. ROJA): అధ్యక్షా, ఇప్పుడు మహిళ భద్రత మీద మాట్లాడుతుంటే... మహిళలకు భద్రత ఎంత అవసరమని చెబుతుంటే...

(ప్రతిపక్ష సభ్యులు ఉల్లిమీద పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయసాగారు)

మహిళలను ఎలా రక్షించుకోవాలని మాట్లాడుతుంటే ***లేకుండా అన్నం తింటున్నారా,*** తింటున్నారా? *** లేకుండా ఉల్లి గురించి మాట్లాడుతున్నారు. మీకు చిత్తశుద్ధి ఉందా?

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI): అధ్యక్షా, రాష్ట్రంలో, దేశంలో ఉన్న మహిళల భద్రత గురించి మాట్లాడుతుంటే గౌరవ ప్రతిపక్షనాయకులు ఈవిధంగా సభకు అంతరాయం కలిగిస్తున్నారు. దీనిని రాష్ట్రమంతా చూస్తోంది. ఈరోజు వారికి మహిళలపై ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తోంది. ఈరోజు వారికి 23సీట్లు వచ్చాయి. మేము మహిళల గురించి మాట్లాడుతుంటే... ఈ విధంగా వారు చేయడం రాష్ట్రమంతా కూడా కళ్లారా చూస్తోంది.

*** Expunged as ordered by the Chair

(ప్రతిపక్షపార్టీ సభ్యులు ఉల్లిమీద పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : దయచేసి మీరు వెళ్లి కూర్చొండి. మీరు మహిళల సమస్యల మీద ఇప్పుడు చర్చిస్తారా? లేదా? మీరు కూడా మాట్లాడండి. ఉల్లిధర మీద సిఎంగారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. మీరు ఉల్లి ధర మీద చర్చ చేపట్టినప్పుడు మాట్లాడండి... చర్చ జరుగుతోంది, చర్చలో పాల్గొనండి. ఇది కరెక్టు కాదండి. దయచేసి వెళ్లి కూర్చొండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు ఉల్లిమీద పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయసాగారు)

(అధికారపార్టీ సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా, డా.ఉండవల్లి శ్రీదేవి, శ్రీమతి మేకతోటి సుచరిత, శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి, శ్రీమతి విడదల రజిని, శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,శ్రీమతి విశ్వాసరాయి కళావతి వెల్‌లోకి వచ్చి "మహిళా వ్యతిరేక ప్రతిపక్షం డౌన్ డౌన్" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేయసాగారు)

(వెల్ మరియు పోడియంలోనున్న అధికార, ప్రతిపక్షపార్టీ సభ్యుల నినాదాలతో సభ హోరెత్తింది)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) :ప్లీజ్.... దయచేసి మీరు కూర్చొండి.

(ఉల్లిమీద పారిపోతున్న ప్రభుత్వం షేం, షేం అంటూ పెద్ద ఎత్తున ప్రతిపక్షపార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

సిఎంగారు ఉల్లి ధరపైన చర్చిద్దామన్నారు. ఆయన చర్చకు అవకాశమిస్తామన్నారు.

(ఉల్లిమీద పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ ప్రతిపక్షపార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(వెల్‌లోనున్న అధికారపార్టీ సభ్యులు "రౌడీ ప్రతిపక్షం డౌన్ డౌన్" అని నినాదాలు చేయసాగారు)

(అధికారపార్టీ సభ్యులు Heritage Onions Rs.200/- per kg అని ఉన్న ప్లకార్డుని పట్టుకొని సిగ్గు, సిగ్గు అంటూ నినాదాలు చేయసాగారు)

నన్ను చెప్పనిస్తారా, చెప్పనివ్వరా? చెప్పనివ్వద్దనుకుంటే అది వేరే విషయం. నన్ను మాట్లాడనిస్తారా, మాట్లాడనివ్వరా? మాట్లాడనివ్వకపోతే మీ ఇష్టం. సిఎం గారు ఉల్లి ధర మీద మాట్లాడతామన్నారు. సభానాయకులే ఉల్లి ధరమీద చర్చిద్దామన్నారు. ఆయన ఉల్లి ధరమీద చర్చకు అవకాశమిస్తామన్నారు. ఇప్పుడే మాట్లాడేందుకు అవకాశంమివ్వాలా?

(వెల్‌లోనున్న అధికారపార్టీ సభ్యులు "రౌడీ ప్రతిపక్షం డౌన్ డౌన్" అని నినాదాలు చేయసాగారు)

(ఉల్లిమీద పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ ప్రతిపక్షపార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

Government is going to make a statement on that డిస్కస్ చేస్తామన్నారు. మాట్లాడుతున్నారు కదా మాట్లాడనివ్వండి. Satya Prasad garu, you know well about the seriousness of the issue. It's not correct. మీరు మాట్లాడుదురుగానీ కూర్చోండి. దయచేసి కూర్చోండి. రామకృష్ణగారు మీరు వినాలి. ముఖ్యమంత్రిగారే దానిమీద చర్చిద్దామన్నారు. అందరూ అప్పుడు మాట్లాడుదురుగానీ. ఇప్పుడు మహిళా భద్రత మీద మాట్లాడండి. ముఖ్యమంత్రిగారే స్టేట్‌మెంట్ ఇస్తానన్నారు.

(అధికార పార్టీ మహిళా సభ్యులు మహిళా వ్యతిరేకి చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయసాగారు)

మ.12.20

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)**:** ప్లీజ్ ఆయన స్టేట్‌మెంట్ ఇస్తానన్నారు కదా. రజనీ గారు చెప్పండి.

(ఉల్లిపాయలు ఇవ్వలేని ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు, మహిళా వ్యతిరేకి చంద్రబాబు డౌన్, డౌన్ అని అధికారపక్షసభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI)**:** అధ్యక్షా, ఈరోజు మహిళల భద్రత మీద మాట్లాడుతుంటే మన ప్రతిపక్షసభ్యులంతా నిజంగా చిట్టా తీస్తే, ప్రతీ జిల్లాలో ఎంఎల్ఏలు, ఎంపీలు గత ఐదు సంవత్సరాల వాళ్ల పాలనలో ఎంత చేశారో, మహిళలని ఏవిధంగా వేధించారో బయటికివస్తాయనే ఉల్లిధరమీదకు ఈరోజు ఏవిధంగా డైవర్ట్ చేస్తున్నారో మనం చూస్తున్నాం.

(ఉల్లిపాయలు ఇవ్వలేని ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

మహిళల భద్రత గురించి మాట్లాడితే వాళ్ల జాతకాలు బయటికి వచ్చి రేపొద్దున నియోజకవర్గాలలోకి పోతే కనీసం మొహం చూపించలేని పరిస్థితి. వాళ్లలో ఆ భయం కనపడుతోంది.

(ఉసురు తీసిన ఉల్లి షేమ్, షేమ్, ఉల్లిపాయలు అడగడం లేదు సార్ మైకు ఇవ్వండి సార్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)**:** మీ సీట్లలో కూర్చోండి.

(నినాదాల కొనసాగింపు)

శ్రీమతి విడదల రజిని **(SMT. VIDADALA RAJINI)**: నిజంగా ఆ భయం ఉంది కాబట్టే వాళ్లందరూ కూడా అక్కడ అంత గొడవ చేస్తున్నారు అని మనకు అనిపిస్తోంది.

(ఉల్లిపాయలు ఇవ్వలేని ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్**(MR.SPEAKER)**: మీ సీట్లలో కూర్చోండి.

(నినాదాల కొనసాగింపు)

శ్రీమతి విడదల రజిని **(SMT.VIDADALA RAJINI)**: అధ్యక్షా, నేను చెప్పాలనుకున్నది ఏమిటంటే సాక్షాత్తు మన ప్రతిపక్షనాయకుడు 40ఏళ్ల ఇండస్ట్రీ, అతనికి ఒక ఆడపిల్ల ఉంటే నిజంగా మహిళల భద్రత గురించి వాళ్ల నాయకులందరినీ కూడా కంట్రోల్ చేసేవారు.

(ఉల్లిపాయలు ఇవ్వలేని ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

అది లేదు కాబట్టి కచ్చితంగా ఆడపిల్ల విలువ తెలియకుండా, ఆడపిల్లల గౌరవం తెలియకుండా, ఎంతోమంది మహిళల భద్రత గురించి మాట్లాడుతుంటే, ఏదన్నా కొత్తగా ఆలోచిస్తుంటే వీళ్లంతా డైవర్ట్ చేసే కార్యక్రమాన్ని మనం చూస్తున్నాం.

(ఉసురు తీసిన ఉల్లి షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

అధ్యక్షా, నిజంగా ఈరోజు రాష్ట్రంలో మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు మహిళలకి ఇస్తున్న ఒక పెద్దపీట, ప్రాధాన్యతను తట్టుకోలేక, వాళ్లు గొడవచేస్తున్నారు. **We are committed to discuss on onion prices** అని ముఖ్యమంత్రిగారు ఆల్‌రెడీ చెప్పారు.

(పోడియం వద్ద మహిళా వ్యతిరేకి చంద్రబాబు డౌన్, డౌన్ అని అధికారపక్షసభ్యులు, ఉల్లిపాయలు ఇవ్వలేని ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, మహిళలని ఎంత చిన్నచూపుతో చూస్తున్న సమాజంలో ఉన్నామో మనం ఇప్పుడే చూస్తున్నాం. నిజంగా అక్కడ మాట్లాడుతున్నవారంతా గత ఐదు సంవత్సరాలలో వాళ్లు చేసిన నేరాలు, ఘోరాలు ఎక్కడ బయటపడతాయో అని చెప్పి వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారు. పేర్లు చెప్పడం సభ్యత కాదు. కానీ టిడిపి హయాంలో అక్కడ ఉన్న ఎంఎల్ఏలు కావచ్చు, ఎంపీలు కావచ్చు ఇసుకమాఫియాను అడ్డుకుంటున్నందుకు అప్పటి ఎంఎల్ఏ మహిళా తహశీల్దార్ వనజాక్షిపై చేసిన దాడిని మనమందరం కూడా చూశాం. ఇప్పుడు తలుచుకున్నా కూడా ఒళ్లు గగ్గురుపాటుకి గురవుతుంది.

(ఉసురు తీసిన ఉల్లి షేమ్, షేమ్, ఉల్లిపాయలు అడగడం లేదు సార్ మైకు ఇవ్వండి సార్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

అట్లాగే విశాఖపట్నం పెందుర్తి మండలంలో జెర్రిపోతులపాలెంలో 20వతేదీ, డిసెంబరు 2017లో దళిత మహిళను ఏవిధంగా టిడిపి నేతలు ఈడ్చిపడేశారో మనందరం కూడా చూశాం. దళితులు మా భూములను ఆక్రమణ చేశారేంటి అని అడిగిన పాపానికి ఎంత ఘోరంగా చేశారంటే.... అలాగే నాగార్జున యూనివర్శిటీలో ర్యాగింగ్‌కి ఎం. రిషితేశ్వరి బలైపోయింది. అది ఎలా జరిగిందంటే ఇందిరా ప్రియదర్శిని హాస్టల్ గృహంలో చున్నీతో అమ్మాయి ఫ్యాన్‌కి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎంత దారుణమంటే సూసైడ్‌నోట్‌లో కూడా తనకి జరిగిన ఇబ్బంది ఏదైతే ఉందో ఇంక ఏ మహిళకి కూడా జరగకూడదని చెప్పి వేధింపుల గురించి తన లేఖలో రాసి చనిపోవడం జరిగింది.

(ఉసురు తీసిన ఉల్లి షేమ్, షేమ్, ఉల్లిపాయలు అడగడం లేదు సార్ మైకు ఇవ్వండి సార్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః రామకృష్ణగారు దయచేసి వినండి. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తారు. మాట్లాడుదురుగానీ. ముఖ్యమైనటువంటి మహిళా భద్రత మీద చర్చ జరుగుతోంది. చర్చ జరగనివ్వండి. దీనిపై మాట్లాడండి. ఆయనే స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. మీరంతా కూర్చోండి.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI)ః విజయవాడలో కాల్‌మనీ సెక్స్‌రాకెట్ అతిపెద్ద వ్యవహారం. 2015 డిసెంబరు నెలలో వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారంలో టిడిపి నేతలకు ప్రత్యక్ష సంబంధం ఉంది. వీళ్లు ఊహకందనంత వడ్డీలకు అప్పులు ఇవ్వడం, అప్పులు తిరిగి చెల్లించని వారి ఆస్తులను లాగేసుకోవడం చేశారు. లైంగికంగా వారిని ఎంత వేధించారో మహిళల భద్రత గురించి మాట్లాడుతుంటేనే విరుచుకుపడుతున్న వీళ్లను చూస్తే ఈరోజు మనకందరికీ అర్థం అవుతుంది. ఏకంగా ఒక గ్రూపులాగా తయారు అయిపోయారు. (మైకు కట్ చేయబడింది)

(ఉసురు తీసిన ఉల్లి షేమ్, షేమ్, ఉల్లిపాయలు అడగడం లేదు సార్ మైకు ఇవ్వండి సార్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః దయచేసి మీరు గమనించాలి. శాసనసభానాయకుడే ఉల్లి మీద డిస్కస్ చేద్దాం అన్నారు.

(ఇప్పుడు డిస్కస్ చేయమనండి అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద ఆందోళన చేయసాగారు)

ఎప్పుడంటే అప్పుడు కాదు. మీరు ఎప్పుడంటే అప్పుడు మాట్లాడడానికి ప్రభుత్వం ఉండదు. ప్రభుత్వానికి కొన్ని ప్రాధాన్యతలు ఉంటాయి. దానిప్రకారం కచ్చితంగా దానిపై చర్చ చేపడతారు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

అత్యంత ముఖ్యమైనటువంటిది. భారతదేశంలోనే సంచాలనాత్మకమైన సంఘటన మీద ఈరోజు మహిళా సంక్షేమం మీద, మహిళా భద్రత మీద చర్చ జరుగుతున్నప్పుడు మీరు ఈవిధంగా అడ్డుకోవడం కరెక్టు కాదు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

కూర్చోండి............ మీరు మాట్లాడండి. మీరు అన్న వ్యూలోనే మాట్లాడుదురుగానీ, మీరు మాట్లాడండి.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

You cannot dictate terms to Government. ఎప్పుడు, ఏనిమిషంలో, ఏగంటలో ....

(ఉల్లిపాయలు అడగడం లేదు సార్ మైకు ఇవ్వండి సార్,మాకు ఉల్లిపాయలు వద్దు మైకు ఇవ్వండి సార్ అని పోడియం వద్ద ప్రతిపక్షసభ్యులు ఆందోళన చేయసాగారు)

అంబటి రాంబాబు గారు...

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

శ్రీ అంబటి రాంబాబు (**SRI AMBATI RAMBABU**)ః అధ్యక్షా, ఇప్పుడు శాసనసభంతా కూడా చాలా గందరగోళమైన వాతావరణంలో ఉంది. ఈ విధంగా సభ నడవడం అనేది సంస్కారం కాదు అని నా మనవి.

(ఉసురు తీసిన ఉల్లి షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

ప్రధాన ప్రతిపక్షనాయకులు రాసుకుంటూ నిమగ్నమై ఉన్నారు. ముఖ్యంగా నేను మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను. ఇలాంటి సాంప్రదాయాలు మంచివి కావు.

(ఉసురు తీసిన ఉల్లి షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

ఒకవైపున ప్రత్యేకంగా మహిళల భద్రతమీద చర్చ జరుగుతున్న ఈ తరుణంలో ఉల్లి సమస్య కూడా ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి ఉల్లి సమస్య కూడా చర్చిస్తామని చాలా స్పష్టంగా చెప్పిన తరువాత కూడా ఈ విధంగా గందరగోళం చేసి ఒక గందరగోళ వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నం చెయ్యడం సమంజసం కాదనేది నా అభిప్రాయం.

(ఉసురు తీసిన ఉల్లి షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

నేను మీద్వారా గౌరవ ప్రధాన ప్రతిపక్షనాయకులకు మనవి చేసేదేమిటంటే ఈ ప్యాండిమోనియాన్ని తగ్గించి వారిని వెనుకకు పిలిపించి చర్చ జరిగే విధంగా చూడాలి. ఏదైతే మహిళల భద్రత కోసం సుదీర్ఘమైన చర్చ జరుగుతున్నదో దేశవ్యాప్తంగా ఈరోజు బర్నింగ్ ఇష్యూగా ఉన్నది దానిమీద చర్చానంతరం అలాగే ప్రతిపక్షనాయకులను కూడా కోరమనండి.

(ఉసురు తీసిన ఉల్లి షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

ముఖ్యమంత్రిగారు కూడా దానిమీద చర్చించడానికి సిద్ధంగా ఉన్న ఈ తరుణంలో ఒకవైపున మహిళల మీద చర్చ జరుగుతున్నప్పుడు ఉల్లిపాయ మీద చర్చ జరగాలని ఒక ప్యాండిమోనియం సృష్టించడం సభలో ఉన్న ప్రతిపక్షనాయకులకు మర్యాద కాదని వారికి నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

(ఉసురు తీసిన ఉల్లి షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాల కొనసాగింపు)

తమ సభ్యులను వెనక్కి పిలిపించి మహిళల మీద జరుగుతున్న దాడుల మీద జరుగుతున్న చర్చను కొనసాగించవలసిందిగా ప్రధాన ప్రతిపక్షనాయకులు సహకరించవలసిందిగా మీ ద్వారా వారిని నేను కోరుతున్నాను.

(ప్రతిపక్షసభ్యులచేఅంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్(**MR.SPEAKER**): మీరు కూర్చోండి. చర్చకు ముఖ్యమంత్రిగారే ఒప్పుకున్న తరువాత దానిమీద చర్చిద్దాం.

(ప్రతిపక్షసభ్యులచేఅంతరాయం కొనసాగింపు)

అదే సమయంలో మహిళల చట్టాలమీద చర్చ జరుగుతున్నప్పుడు ఇది మంచి పద్ధతి కాదు. ఆ చర్చ వచ్చినపుడు మీ పార్టీ తరపున ఆయననే మాట్లాడమనండి. ఎవరొద్దారని? I am not objecting to that.

(ప్రతిపక్షసభ్యులచేఅంతరాయం కొనసాగింపు)

పదండి సార్. ఆయనే చెబుతారు. కూర్చోండి. చర్చ జరగన్విండి. రోజా చెప్పండమ్మా..

శ్రీమతి ఆర్.కె.రోజా (**SMT. R.K.ROJA**): మహిళా భద్రతా అంశం మీద ఈరోజు చర్చించడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మా ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి అలాగే సభాపతి అయిన మీకు నా ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు ముఖ్యంగా మహిళలందరూ కూడా దిశ సంఘటనతో తల్లడిల్లిపోయారు. ఈరోజు వారి ఆవేదన కానీ, వారి భయం కానీ, వారి ఆలోచన విధానం గానీ మనం ఇక్కడ మాట్లాడుకోవలసిన అవసరం ఎంతో ఉంది.

మ.12.30

దిశ ఘటన తర్వాత ఈరోజు మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలోని మహిళల భద్రత మీద సభలో చర్చ జరుగుతుంటే దేశం అంతా ఈ అసెంబ్లీలో మహిళల భద్రతమీద ఎలాంటి చట్టాలు చేస్తున్నారు, మహిళలకు భద్రత ఎలా కల్పిస్తారని ప్రతి ఒక్కరూ ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ చర్చ తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి జగనన్నకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మొన్న దిశను రేప్ చేసి చంపి తరవాత కాల్చేసిన విధానాన్ని చూస్తే మానవత్వం ఉన్న వారందరికీ కన్నీరు వచ్చే పరిస్థితి.

(ఉల్లిమీద చర్చ జరగాలి, ఉల్లి మీద చర్చకు పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అంటూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

ఈ రాష్ట్రంలోని ప్రతి మహిళకు జగన్మోహన్‌రెడ్డిగారి మీద నమ్మకముంది. రాష్ట్రంలోని మహిళలు, ఆడపిల్లలు తమ గోడును వినిపించాలనుకుంటున్నారు. వారి భయం, బాధ, ఆక్రోశాన్ని సొంత అన్నలాంటి జగన్‌గారికి వినిపించాలనుకుంటున్నారు. కానీ తెలుగుదేశం పార్టీ సభ్యులు చేస్తున్న గొడవ చూస్తుంటే ఎక్కడ కాల్‌మనీ, సెక్స్ రాకెట్ గురించి మాట్లాడతారో, ఎక్కడ లోకేశ్‌గారి ఫోటోల గురించి మాట్లాడతారో, ఎక్కడ బాలకృష్ణగారు అమ్మాయి కనిపిస్తే***చేయాలి, ***అయిపోవాలని చెప్పిన విషయాల గురించి చర్చిస్తారో అని భయపడుతున్నారు గానీ ఈరోజు ఇక్కడ చర్చ జరిగేది మహిళల భద్రత మీద మాత్రమే. ఒక ఎస్సీ మహిళను హోంమంత్రిని చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిగారికి దక్కింది. మహిళల భద్రత గురించి హోంమంత్రిగారు మాట్లాడుతుంటే ఉల్లిపాయ లేకుంటే ప్రాణం పోతుంది అన్నట్లుగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారు. అంటే ఆడవారి మీద, ఆడవారి మానప్రాణాల మీద వారికి ఎంత గౌరవముందో అర్థం చేసుకోవాలి. మహిళలను చులకన చేసే విధంగా వారు పరిపాలించారు కాబట్టి మహిళందరూ వారిని ఆ మూలన కూర్చోపెట్టారన్న విషయం వారు తెలుసుకోవాలి. చంద్రబాబునాయుడు తన కొడుకు లోకేశ్ తినే పప్పులో ఉల్లిపాయ లేదని బాధపడుతున్నారు కానీ ఈ రాష్ట్రంలోని మహిళలు, ఆడపిల్లల మాన ప్రాణాలకు భద్రత లేదనే విషయంలో ఆయనకు బాధ లేదు. వారికి ఆడపిల్లలు లేరు కాబట్టి ఆయనకు బాధ లేదు.

పదమూడు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశానని గొప్పలు చెప్పుకుంటున్న వ్యక్తి ఆడపిల్లల భద్రత గురించి మాట్లాడేటప్పుడు ఇలాంటి విషయాల గురించి అనవసర రాద్ధాంతం చేయకూడదని తెలియదా? మా ముఖ్యమంత్రిగారు ఈ విషయం చాలా ముఖ్యమైన విషయమని, ఈరోజు దేశమంతా అట్టుడికిపోతుంది కాబట్టి మహిళల భద్రత మీద మనం మాట్లాడాలి, మహిళలకు భద్రత కల్పించాలని

*** Expunged as ordered by the Chair

చట్టాలుచేసి వారికి ధైర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. ఉల్లిపాయల మీద చర్చకు తప్పకుండా సమయం కేటాయిస్తామని చెప్పినా కూడా ఈ విధంగా రాద్ధాంతం చేయడం చూస్తుంటే గతంలో చంద్రబాబునాయుడుగారు చెప్పినట్లుగా కోడలు మగపిల్లాడిని కంటే అత్త సంతోషించదా అన్నట్లుగా ఆడవారి పుట్టుకనే విభేదించే చంద్రబాబునాయుడుగారు ఆడవారి భద్రత గురించి మాట్లాడే అవకాశం మాకు కల్పించరా అని మీద్వారా ప్రశ్నిస్తున్నాను. మనరాష్ట్రంలోని మహిళలు, విద్యార్థినులందరూ కూడా తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. దిశ సంఘటన తర్వాత మహిళలు ఆఫీసులకు వెళ్లాలన్నా, విద్యార్థినులు కళాశాలకు వెళ్లాలన్నా, పాఠశాలలకు వెళ్లాలన్నా భయపడే పరిస్థితి వచ్చింది. మొన్న దిశ, అంతకు ముందు రిషితేశ్వరి, అంతకంటె ముందు నిర్భయ, అంతకంటె ముందు స్వప్నిక, ప్రణీత. రేపు ఈ మృగాలకు బలికావలసినది ఎవరని ఆడపిల్లలు కంటిమీద కునుకు లేకుండా భయభ్రాంతులకు గురవుతుంటే వారు ఈవిధంగా న్యూసెన్స్ చేయడం వారికి తగునా అని అడుగుతున్నాను. దిశ నిందితులకు శిక్ష వెంటనే పడాలని దేశ ప్రజలందరూ కోరుకున్నారు. ఆ నలుగురిని నడిరోడ్డుమీద కాల్చి చంపాలని మహిళలందరూ గొంతెత్తి కోరారు. ఆ నలుగురు నిందితులను ఎన్‌కౌంటర్ చేస్తే దేశవ్యాప్తంగా మహిళలు సంబరాలు చేసుకుంటున్నారంటే మహిళల భద్రత ఎంతగా దిగజారిపోయిందో అర్థం చేసుకోవాలి.

ఈరోజు మహిళను అడవిలో వదిలేస్తే భద్రంగా వచ్చే పరిస్థితి ఉంది కానీ మహిళ ఈ సమాజంలో బయటికి వెళితే తిరిగి వస్తుందన్న నమ్మకం లేకపోవడం చాలా దురదృష్టకరం. ఆడపిల్లలు ఎక్కడికెళ్లినా వెక్కిరింపులు, వేధింపులు, అత్యాచారాలు, అఘాయిత్యాలు. కార్యాలయాలకు వెళితే బాస్‌ల వేధింపులు, కళాశాలకు వెళితే తోటి విద్యార్థుల వేధింపులు, ట్యూషన్‌కు వెళితే అధ్యాపకుల వేధింపులు, పాఠశాలలకు వెళ్తుంటే ఆటో డ్రైవర్ల వేధింపులు, రోడ్ల మీద వస్తుంటే తాగుబోతుల వేధింపులు, చీకటిపడితే మానవ మృగాల దారుణం. దిశ ఘటనలో ఒకరిద్దరు కాకుండా నలుగురు దారుణంగా రేప్ చేసి, చంపి తరవాత పెట్రోలు పోసి కాల్చారంటే అలాంటివారిని ఏమి చేయాలనే చర్చ ఈరోజు జరుగుతున్నది.

గత ప్రభుత్వ హయాంలో విజయవాడలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సంబంధించినవారు కాల్‌మనీ, సెక్స్ రాకెట్‌లో 200పైగా కుటుంబాలను వ్యభిచారవృత్తిలోకి దింపిన ముఠాలను మనం చూశాం. సొంత ఇంట్లోనే, తండ్రి వయసు, తాత వయసున్నవారు కూడా మందు తాగి ఆడపిల్లలపై ఏవిధంగా అత్యాచారాలు చేస్తున్నారో మనం చూస్తున్నాం. సూదులతో పొడుస్తున్నారు, సిగరెట్లతో కాలుస్తున్నారు, రంపంతో కోస్తున్నారు, పెట్రోల్ పోసి కాలుస్తున్నారు. కష్టపడి నవమాసాలు మోసి, ప్రసవవేదన అనుభవించి బిడ్డకు జన్మనిస్తే అలాంటి ఆడదాన్ని గౌరవించకుండా దారుణంగా రేప్ చేసి చంపి పెట్రోల్ పోసి కాలుస్తుంటే వీరికి మనస్సాక్షి లేదా అని అడుగుతున్నాను. మీరు అన్నం తింటున్నారా *** తింటున్నారా? (అధికారపక్ష సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు) ఎందుకు ఈరోజు ఈ విధంగా వ్యతిరేకిస్తున్నారని మీద్వారా అడుగుతున్నాను. ఆడవారు ఉద్యోగంకోసం,

*** Expunged as ordered by the Chair

ఉపాధికోసం, చదువుకోసం, మార్కులకోసం, బతుకుతెరువుకోసం ఇవన్నీ భరిస్తున్నారు. వారు తిరగబడితే ఏమవుతుందో మనం చూస్తున్న శవాలను లెక్కపెడితే అర్థమవుతుంది. బాహుబలి సినిమాలో ఒక సేనాధిపతి మరో సేనాధిపతి భార్యమీద చేయి వేస్తే ఆ సినిమాలో హీరో ఆ కామాంధుడి తల నరికారు. ఆ సంఘటన జరిగినపుడు ఆడవారి కళ్లల్లో ఆనందం పెల్లుబుకింది. వారి గుండెల్లో ఎగసిన అగ్నిపర్వతం చల్లారింది. తప్పు చేసినవారికి శిక్ష పడిందని సినిమాల్లో చూసి తృప్తి పొందే స్థాయికి ఆడది దిగజారిందంటే అందరూ అర్థం చేసుకోవాలి. దిశను హత్యచేసినవారు ఎన్‌కౌంటర్లో హతమయ్యారు, నిర్భయను హత్యచేసినవారు జైలులో ఉన్నారు. రిషితేశ్వరిని హత్యచేసినవారికి ఇంకా శిక్ష కూడా పడలేదు. స్వప్నిక, ప్రణీతలపైన అత్యాచారం చేసినవారు చచ్చారు. ఇవన్నీ మీడియాలో హైలైట్ అయిన కేసులు మాత్రమే. అలాగే మీడియాకు అందకుండా, మీడియాకు దొరకకుండా ఎంతో మంది చనిపోయినవారున్నారు. మీడియాలో కనిపించిన పిల్లలవి మాత్రమే మానప్రాణాలు, మీడియాలో కనిపించకపోతే వారివి మానప్రాణాలు కావని చెప్పే పరిస్థితిని మీకు తెలియజేస్తున్నాను. ఈరోజు ఆడపిల్లలకు కష్టం వస్తే గన్ వచ్చే లోపు జగన్ వచ్చి శిక్షిస్తాడన్న నమ్మకం ఆడవారికి కావాలి. ఆడపిల్లల కళ్లల్లో కన్నీరు వస్తే ఆ కన్నీరు ఆవిరయ్యే లోపు వారికి శిక్ష పడుతుందన్న నమ్మకం మనం ఈ సభద్వారా కల్పించాలని తెలియజేస్తున్నాను. మహిళలు బతికి బట్ట కట్టాలంటే వారికి సత్వర న్యాయం జరగాలి. సత్వర న్యాయం దొరకక ఆలస్యమైతే అది అన్యాయంగా మారిపోతుంది. కోర్టులున్నాయి, చట్టాలున్నాయని అందరూ అంటుంటారు. కానీ అవి వేగంగా పనిచేయాలి.

మ.12.40

ఆడపిల్లల మీద జరిగే అఘాయిత్యాలపైన వెంటనే శిక్ష వేయాలని కూడా కోరుకుంటున్నాను. ఎందుకంటే ఒక జేబు దొంగతనం జరిగితే శిక్ష ఆలస్యమైనా పరవాలేదు. ఒక అవినీతి జరిగితే శిక్ష ఆలస్యమైనా పరవాలేదు. ఒక భూకబ్జాదారుడికి శిక్ష ఆలస్యమైనా పరవాలేదు గానీ ఒక ఆడపిల్ల మీద అఘాయిత్యం జరిగినా, ఒక ఆడపిల్లను రేప్ చేసి చంపాలనుకున్నా, ఒక చిన్నారిని చిదిమేయాలని ప్రయత్నం చేసినా వాడికి వెంటనే శిక్ష పడాలి. అప్పుడే మగవాడి వెన్నులో వణుకు పుడుతుంది. ఆడదాని మీద చేయి వేయాలంటే భయం పట్టుకుంటుందని కూడా ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

(పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు "ఉల్లి మీద చర్చ జరగాలి" అని నినాదాలు కొనసాగించారు)

అధ్యక్షా, ఎందుకు ఈ విషయం చెబుతున్నాను అంటే దిశను హత్య చేసిన వాళ్లను ఎన్‌కౌంటర్ చేసిన రోజే, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉన్నావ్‌లో జరిగిన ఒక ఘటన గురించి మనం పరిశీలించాల్సిన అవసరముంది. ఏడాది కిందట 17 సంవత్సరాల అమ్మాయిని ఐదు మంది రేప్ చేశారు. ఆ ఐదు

మంది రాజకీయ అండ ఉన్నవాళ్లు, అందులో ఒకరు ఎంఎల్ఏ కూడా. అప్పట్లో ఈ విషయం మీడియాలో సంచలనమైంది కాబట్టి ఆ కేసు మీద సిబిఐ ఎంక్వైరీ కూడా వేయడం జరిగింది. 2018, జూలై, 13వ తేదీన ఆ యువతి తండ్రి ఆ ఐదుగురి మీద కేసు పెట్టడం జరిగింది. కొన్ని రోజుల తరువాత వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు కూడా పంపించారు. కానీ ఆరోజు రేప్ అయిన అమ్మాయికి జరిగిన న్యాయమేమిటో తెలుసా? తాను అత్యాచారానికి గురవటం, కేసు పెట్టిన తన తండ్రిని ఎవరు చంపారో తెలియని పరిస్థితి, న్యాయం కోసం కోర్టు చుట్టూ తిరుగుతున్న అమ్మాయి యాక్సిడెంట్‌కు గురికావడం, దాని నుంచి తప్పించుకుంటే మొన్న 25వ తేదీన నిందితుల్లో ఒకడు బెయిల్ మీద బయటకు వచ్చి, తనకు న్యాయం జరగాలని ఆమె రాయబరేలీ కోర్టుకు వెళుతుంటే కోర్టుకు వెళ్లే దారిలో ఆ అమ్మాయిని పొడిచి సజీవదహనం చేశారంటే ఒకసారి మీరు ఆలోచించాలి. అందుకే న్యాయం సత్వరం జరగాలి. తప్పు చేసిన వాళ్లకు శిక్ష పడేంత వరకూ బెయిల్ కూడా ఇవ్వకూడదని ఈ సందర్భంగా మీద్వారా కోరుకుంటున్నాను. ఎందుకంటే బెయిల్ మీద బయటకు వస్తే ఎవరైతే విక్టిమ్స్ ఉన్నారో వాళ్లను కచ్చితంగా బతకనివ్వరు. ఆ సాక్ష్యాన్ని సజీవంగా దహనం చేస్తారని ఈ సందర్భంగా తెలియచేసుకుంటూ, ఈరోజు న్యాయం జరగడం లేదు కాబట్టే మహిళలందరూ ఎన్‌కౌంటర్‌కి సపోర్ట్ చేసే పరిస్థితికి దిగజారి పోవలసి వచ్చింది. ఆఖరుకి మన రాష్ట్రపతి గారు కూడా రేపిస్టులకు క్షమాభిక్ష ఇవ్వడమేమిటని ప్రశ్నించే స్థితికి వచ్చారంటే ఒకసారి మనం ఆలోచించుకోవాలి.

అధ్యక్షా, ఈ సభ ద్వారా మా జగనన్నని నేను ఒకటి కోరాలనుకుంటున్నాను. ఎవరైనా ఆడపిల్ల జోలికి వస్తే వారికి వెన్నులో వణుకు పుట్టేలాగా జగనన్న ఒక చట్టాన్ని తేవాలని కోరుకుంటున్నాను. అలాగే మహిళల కోసం ఏమి చేయడానికైనా అది సంక్షేమమైనా, రక్షణ అయినా చేయడానికి ముందుండే మనసున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు. ఈరోజు మహిళలకు నామినేటెడ్ పోస్టుల్లో గానీ, కేబినెట్‌లో గానీ, వర్కుల్లో గానీ అన్నింటిలో 50 శాతం రిజర్వేషన్ ఇచ్చినట్లే, రక్షణ కల్పించడంలో ముందడుగు వేసి మమ్మల్ని కాపాడతారన్న నమ్మకాన్ని నేను ఈరోజు తెలియచేసుకుంటున్నాను. ఎందుకంటే ఆ నమ్మకం మాకు సంపూర్ణంగా ఉంది కాబట్టే ఈరోజు మహిళలంతా చెప్పిన విషయాలు, వారి ఆవేదనను జగన్ గారికి చెప్పాలని ఈరోజు ఇక్కడకు రావడం జరిగింది. ఈరోజున చట్టాలున్నాయి. శిక్షలు వేస్తున్నారు. అవి సత్వరమే జరగడం లేదు. అందుకే నేరస్తుడనే వాడికి భయం లేకుండా పోయింది. ఇందుకు నిర్భయ ఘటనే ఉదాహరణ. నిర్భయ ఘటన ఎంత భయంకరంగా జరిగిందంటే ప్రజలందరూ రోడ్డు మీదకు వచ్చి ఆ విధంగా రేప్ చేసే వాళ్లకు నిర్భయ చట్టాన్ని తీసుకు వచ్చి ఆ చట్టం కింద అరెస్టు చేసే పరిస్థితి తీసుకు వచ్చారు. కానీ దురదృష్టం ఏమిటంటే నిర్భయను రేప్ చేసిన వాళ్లను ఇంత వరకూ శిక్షించలేదు. అలాంటప్పుడు ఆ చట్టాన్ని చూసి నేరస్తుడు ఏ విధంగా భయపడతాడో ఒకసారి మనం ఆలోచించుకోవాలి. అందుకే ఈరోజు నేను జగన్మోహన్ రెడ్డి గారిని కోరుకుంటున్నాను. ఈ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ అంటే ఆడవాళ్లప్రదేశ్‌గా మారాలి. ఏ రాష్ట్రంలో అయినా ఆడపిల్లకు

భయంవేస్తే ఆంధ్రప్రదేశ్‌లో మనకు రక్షణ కలుగుతుంది అక్కడకు వెళ్లి దాక్కోవాలని మన దగ్గరకు వచ్చే పరిస్థితి జగనన్న కల్పిస్తారని నమ్ముతున్నాను.

అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన పట్ల నాకు చాలా బాధ వేసింది. Human Rights Commission అనేది ఒకటుంది. వీరికి 5 సంవత్సరాలు, 7 సంవత్సరాలు, 9 సంవత్సరాల ఆడపిల్లలను రేప్ చేసినప్పుడు వాళ్లు మనుషులుగా కనిపించరు. వాళ్లకున్న రైట్స్ గురించి వీళ్లకు తెలియదు. మొన్న దిశ సంఘటన జరిగినప్పుడు కనీసం ఆ మానవ హక్కుల సంఘం ఆ తల్లిదండ్రులను పరామర్శించి ఒక ధైర్యాన్ని నింపాల్సిన అవసరముంది. అది చేయలేదు. కానీ ఆమెను రేప్ చేసి చంపి, కాల్చిన వాళ్లను ఎన్‌కౌంటర్ చేస్తే మానవహక్కుల ఉల్లంఘన అంటూ ఈరోజు పెద్దెత్తున అరుస్తున్నారు. అంటే నేరస్తులకు మాత్రమే మానవ హక్కులున్నాయా, ఆడవాళ్లకు మానవహక్కులు లేవా, పిల్లలకు మానవ హక్కులు లేవా అని నేను అడుగుతున్నాను. ఈ సందర్భంగా ఆడవాళ్ల మనోభావాలను దెబ్బతీసిన వారి తీరును కూడా సీరియస్‌గా ఖండిస్తున్నాను. అంతేకాకుండా ఇంకొక పెద్ద మనిషి ఉన్నాడు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ గారు చరిత్రలోనే రెండు చోట్ల నిలబడి ఓడిపోయిన నాయకుడు. ఆయన పార్టీకి చెందిన ఎంఎల్ఏ ఇక్కడున్నారు. వాళ్ల ఎంఎల్ఏ ద్వారా చెప్పాలనుకుంటున్నాను. రేప్ చేసిన వాళ్లను ఉరి తీయడమేమిటి, రెండు బెత్తం దెబ్బలు కొడితే చాలని ఆయన అన్నాడు. నేను ఒకటే అడుగుతున్నాను. గతంలో ఏమి జరిగిందని ఆయన రివాల్వర్ ఎత్తుకుని రోడ్డుపైకి వచ్చారో చెప్పాల్సిన అవసరముంది. అధ్యక్షా, మా అక్కను అవమానిస్తే వాళ్లను చంపాలనిపించింది అని ఆయన ఇంటర్వ్యూలో చెప్పింది కూడా మనం విన్నాం.(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః అమ్మా ఒక్క నిమిషం.

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA) (మైకు లేకుండా)ః రేప్ చేసిన వాళ్లకు రెండు బెత్తం దెబ్బలా? మహిళల పట్ల చులకన భావం ఉన్న వారెవరైనా కూడా వారి తీరుని ఖండిస్తున్నానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః ఒక్క నిమిషం. ఆక్షేపణీయమా, కాదా అనేది పక్కనబెడితే సభలో లేని వ్యక్తుల గురించి ఇక్కడ ప్రస్తావన వద్దు.

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA)ః అధ్యక్షా, వారి పార్టీ తరపున ఒక ఎంఎల్ఏ ఇక్కడున్నారు. ఆయన ద్వారా చెబుతున్నాను. అధ్యక్షా, ఈరోజు తెలుగుదేశం పార్టీ వాళ్లు ఎందుకు గింజుకుంటున్నారో చెప్పమంటారా? ఐదు సంవత్సరాల కాలంలో వాళ్లు చేసిన పాపాలు వారికి గుర్తుకు వచ్చాయి. అవి కచ్చితంగా నేను ప్రస్తావిస్తాను అన్న విషయం కూడా వారికి తెలుసు. ఎందుకంటే తహశీల్దారు వనజాక్షి ఇసుక మాఫియా చేసే చింతమనేనిని అడ్డుకుంటే, ఆమెను ఇసుకలో వేసి కొడితే కనీసం ఆయనను అరెస్టు కూడా చేయలేదు. రిషితేశ్వరిని ప్రిన్సిపాల్, స్టూడెంట్స్ కలిసి ర్యాగింగ్ చేసి

చంపేస్తే కనీసం వాళ్లకు శిక్ష కూడా పడలేదు. అలాగే మాజీ మంత్రి నారాయణ కాలేజీలో ఆడపిల్లలు పిట్టల్లాగా రాలిపోతుంటే ఒక్క కేసు కూడా నారాయణ కాలేజీ మీద నమోదు కాలేదు. ఆ కేసులన్నీ మిస్టరీగా మారిపోయాయి. ఆడపిల్ల కనిపిస్తే *** పెట్టాలి, ***చేయాలి, ***అయిపోవాలని ఒక శాసనసభ్యుడు మాట్లాడితే దాని గురించి ప్రతిపక్ష నాయకుడు ఏమీ మాట్లాడరు. ఈరోజు అఘాయిత్యానికి గురైన ఆడపిల్లలకు సత్వర న్యాయం జరగాలి, కఠిన శిక్షలు వేగంగా పడాలని ఎందుకు కోరుకుంటున్నామంటే సీతాదేవిని ఎత్తుకెళ్లిన ఆ రావణాసురుడి పది తలలను రాముడు నరికిన భూమి ఇది. ద్రౌపదిని అవమానించిన ఈ గడ్డ మీద మహాభారత యుద్ధమే వచ్చి 18 లక్షల ప్రాణాలు కోల్పోయిన గడ్డ ఇది. అలాంటి గడ్డ మీద ఈరోజు ఆడపిల్లలకు రక్షణ లేదు. ఆడపిల్లలకు అవమానాలు, వేధింపులు, అత్యాచారాలు అంటే వీళ్లంతా సిగ్గుపడాలని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈదేశంలో గొప్ప పార్లమెంటరీ వ్యవస్థ ఉంది. అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీలున్నాయి. అలాగే అన్ని రాష్ట్రాల్లో అత్యున్నతమైన కోర్టులున్నాయి. ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగం ఉంది. న్యాయం కోసం వాదించే న్యాయవాదులు లక్షల్లో ఉంటే చట్టాన్ని అమలు చేసే పోలీసులు కూడా ఉన్నారు. ఇంత పెద్ద వ్యవస్థలో ఇంత మంది ఉన్న దేశంలో ఈరోజు మహిళలు వీటన్నింటి మీదా నమ్మకం కోల్పోతున్నారు. తప్పు చేసిన వాళ్లను రోడ్డు మీద చంపండి అనే పరిస్థితి వచ్చిందంటే ఒకసారి మీరు ఆలోచించాల్సిన అవసరముంది. అధ్యక్షా, ముఖ్యంగా ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. ఈదేశంలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రిని కూడా అన్న అని పిలవరు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ మహిళా జగన్ గారిని జగనన్న అని నోరారా ప్రేమగా పిలుస్తుంది. పాదయాత్రలో ఆయన వాళ్లింటికి వెళ్లినప్పుడు తమ సొంత తోబుట్టువు తమ ఇంటికి వచ్చారని ఆనందపడ్డారు. తమ కష్టాలు తెలియచేసుకున్నారు. ఈరోజు ఆ కష్టాలను దూరం చేసే విధంగా ఆయన తీసుకు వచ్చిన అనేక కార్యక్రమాలు అమ్మఒడి కానివ్వండి, డ్వాక్రా మహిళల రుణమాఫీ కానివ్వండి, నవరత్నాలు కానివ్వండి, ఆడవాళ్ల పేరు మీద ఇంటి స్థలం కానివ్వండి, 50 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కానివ్వండి, ముఖ్యంగా డెప్యూటీ చీఫ్ మినిస్టర్ పదవి ఒక ఎస్టీకి, హోమ్ మినిస్టర్ పదవి ఒక ఎస్సీకి ఇచ్చి మహిళల మీద ఆయనకున్న గౌరవాన్ని చాటుకున్నారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మ. 12.50

ఎందుకంటే జగనన్నకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఆ ఆడపిల్లలను గౌరవిస్తాడు. తన తల్లిని గౌరవిస్తాడు. తన చెల్లిని గౌరవిస్తాడు. తన భార్యను గౌరవిస్తాడు. అలాగే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను గౌరవిస్తాడు. కాబట్టే ఈ రోజు మహిళలందరు జగనన్న ఈ అసెంబ్లీ నుంచి తమకు ఏం చెబుతాడా అని ఎదురు చూస్తున్నారు. ఎవరైనా తమకు కష్టం వస్తే ఆర్చేవాళ్లు తీర్చేవాళ్లు ఉంటేనే

*** Expunged as ordered by the Chair

చెబుతారు. ఆ ఆర్పేతీర్చే తమ అన్న జగన్‌మోహన్‌రెడ్డిగారు కాబట్టే ఈరోజు ఈ అసెంబ్లీలో ధైర్యంగా మాట్లాడే అవకాశం మా అందరికీ వచ్చిందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అలాగే ఈ పెద్ద మనిషి ఇక్కడ కూర్చున్నాడు. 30 ఏళ్ల ఇండస్ట్రీ, 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెబుతాడు. కాల్‌మనీ సెక్స్ రాకెట్ విషయంలో తన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కేసుల్లో ఉంటే ఆ కాల్‌మనీ సెక్స్ రాకెట్‌లో ఆడవాళ్ల మానప్రాణాలకు విలువనివ్వకుండా తన పార్టీ నాయకులను, కార్యకర్తలను కాపాడుకోవడానికి నన్ను బలి పశువును చేసి రూల్స్‌కి విరుద్ధంగా సంవత్సరంపాటు సస్పెండ్ చేశారు. అంటే వీళ్లను ఏమనాలో నాకు అర్థం కావడం లేదు. ఈరోజు నేను వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో మహిళా ఎమ్మెల్యేనైనందుకు చాలా గర్వపడుతున్నాను. దిశా సంఘటన గానీ, నిర్భయ సంఘటన గానీ ఈ రాష్ట్రంలో జరగకపోయినప్పటికీ తన రాష్ట్రంలో మహిళలకు అన్యాయం జరగకూడదనే ముందు చూపుతో జగన్‌మోహన్‌రెడ్డి గారు తీసుకున్న నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా మన రాష్ట్ర మహిళల తరఫున, మా ఎమ్మెల్యేల తరఫున నేను అభినందిస్తున్నానని తెలియజేస్తున్నాను.

ఈరోజు మీరు చూస్తే ఆడపిల్లల భద్రత కోసం, ఈ ఆరు నెలల కాలంలో ఈ దేశంలో ఎవ్వరూ ఆలోచించని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి గారు ఆలోచించారు. మహిళల భద్రత కోసం ప్రతి గ్రామంలోనూ ఒక మహిళా పోలీసును ఏర్పాటు చేశారు. ఈ విధంగా మన దేశంలో ఎవరైనా చేశారా అని అడుగుతున్నాను. అలాగే మహిళలపై అఘాయిత్యాలు జరిగితే 24 గంటల్లో వాళ్లను అరెస్ట్ చేయడం జరిగింది. అలాగే మహిళలపై అఘాయిత్యాలు జరగడానికి మూల కారణం మద్యం. ఆ మద్యమే లేకపోతే ఆడవాళ్ల జీవితాలు బాగుంటాయని రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని చేకూర్చే మద్యాన్ని కూడా దూరం చేసి దశల వారీగా ఈ రోజు మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తూ మహిళలను కాపాడుకుంటూవస్తున్న దేవుడు జగన్‌మోహన్‌రెడ్డి గారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే మహిళలు ఆపదలో ఉంటే ఆదుకునేలాగా టోల్‌ఫ్రీ నెం.112, 100, 181 లను ప్రవేశపెట్టారు. అంతేకాకుండా ఎవరికి ఎక్కడ ఏ సమస్య వచ్చినా తక్షణమే ఫిర్యాదు చేసేలాగా వాట్సాప్ నెంబర్‌ను కూడా తీసుకురావడం జరిగింది. దీని గురించి గ్రామీణ ప్రాంతాలన్నింటిలో అవగాహనను కల్పించి ఆ నెంబర్‌ను ప్రతి ఒక్కరి నోటికి వచ్చే విధంగా మనం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే మొన్న దిశా సంఘటనలో చూస్తే ఒక పోలీస్ స్టేషన్‌కి వెళ్లితే ఇది మా పరిధిలో లేదని మరొక పోలీస్ స్టేషన్‌కు, అక్కడికి వెళ్లితే మా పరిధిలో లేదని మరొక పోలీస్ స్టేషన్‌కు తిరగడంలో కాలయాపన వల్ల ఒక ఆడపిల్ల జీవితం పోగొట్టుకున్నది. కాబట్టి జగన్‌మోహన్‌రెడ్డి గారు పెద్ద మనసుతో జీరో ఎఫ్ఐఆర్ విధానాన్ని తీసుకురావడమనేది ఈ దేశ చరిత్రలో ఎవరూ చేయలేని సాహసం. ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఎక్కడైనా కేసు రాసి ఇవ్వొచ్చు. దానిని ఎఫ్ఐఆర్ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు వాళ్లే సమాచారమిచ్చి ఆ ఆడపిల్లను కాపాడే అవకాశాన్ని జగన్‌మోహన్‌రెడ్డి గారు కల్పించారనే విషయాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా సైబర్ నేరాలను అరికట్టడంతోబాటు మరోవైపు సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలను నియంత్రించేందుకు ఒక సరికొత్త

యాప్‌ని తీసుకురావాలనే ఆలోచనలో కూడా ఈ ప్రభుత్వం ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మొన్న దిశా సంఘటన జరిగింది కాబట్టి రాత్రి వేళల్లో ఎవరైనా ఆడపిల్లలు నైట్‌డ్యూటీ చేసి ఇంటికి వెళ్లేటప్పుడు భయపడితే వాళ్లను ఇంటివరకు పోలీసులు తమ జీపులో సెక్యూరిటీతో డ్రాప్‌చేసే విధంగా ఈరోజు జగన్‌మోహన్‌రెడ్డి గారు నిర్ణయం తీసుకోవడమనేది నిజంగా ఆడవాళ్ల పట్ల ఆయనకున్న గౌరవం, అభిమానం, చిత్తశుద్ధి కనిపిస్తోంది. అలాగే సురక్షా స్పందన అనే యాప్‌ని కూడా పోలీస్ శాఖ రూపొందిస్తుంది. 89 సేవలు ఈ యాప్ ద్వారా మహిళలపై కేసులను ట్రేసవుట్ చేసేందుకు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇవన్నీ కూడా మహిళల పైన ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి, ఎందుకంటే ఆరోజు దిశా చనిపోయిన తర్వాత నలుగురిని ఎన్‌కౌంటర్ చేశారు. దిశా ఆత్మ శాంతించి ఉంటుంది. వాళ్ల తల్లిదండ్రులు సంతోషించి ఉంటారు. ఈ రాష్ట్రంలో దేశంలో ఉన్న మహిళలు సంతోషించి ఉంటారు. కానీ దిశా బ్రతికి రాలేదు కదా! కాబట్టి ప్రివెన్షన్ ఈజ్ బెటర్‌దేన్ క్యూర్ అన్నట్లుగా జగన్‌మోహన్‌రెడ్డి గారు అలాంటి సంఘటనలు జరిగేదానికన్నా, అవి జరగకుండా నిరోధిస్తే చాలా మంచి పనిచేసినట్లు అవుతుంది. ఎందుకంటే ఈరోజు దిశా అన్యాయమైపోయింది. ఆమెను రేప్ చేసి చంపిన నలుగుర్ని చంపేస్తే వారి ఇంట్లో ఉన్న ఆడవాళ్లు అన్యాయమైపోయారు. కాబట్టి రెండు వైపులా ఆడవాళ్లకే అన్యాయం జరుగుతుంది. కాబట్టి నేరమనేది జరగకుండా చూసుకుంటే ఎవరికీ ఏ నష్టం రాదు. ఏ కష్టం ఉండదు కాబట్టి ముందు జాగ్రత్తగా ఇవన్నీ చేసి మహిళలను రక్షించడమే కాకుండా మగవాళ్లను నేరస్తులుగా మార్చకుండా ఉండే ప్రయత్నం చేస్తున్నారని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు జగన్‌మోహన్‌రెడ్డిగారు తీసుకోబోయే నిర్ణయం ఎలా ఉంటుందని అడిగితే మా ఎమ్మెల్యేలంతా చెబుతారు సైరా.. జగన్‌మోహన్‌రెడ్డి అన్న విధంగా మహిళల భద్రత గురించి జగనన్న నిర్ణయం తీసుకుంటారని మేమందరం ఎదురు చూస్తున్నాం.

చివరిగా, ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. ఈరోజు ప్రభుత్వాలు, కోర్టులు, పోలీసు స్టేషన్లవే బాధ్యత మాదేమి లేదని తల్లిదండ్రులు అనుకోకూడదు. ఎందుకంటే తల్లిదండ్రుల దగ్గర నుంచే ఇది ప్రారంభం కావాలని నేను కోరుకుంటున్నాను. ఎందుకంటే గతంలో మీరు చూస్తే ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. చిన్న పిల్లలకు అమ్మమ్మలు, నాయనమ్మలు గోరు ముద్దలు తినిపిస్తూ చందమామను చూపించి విలువలతో కూడిన కథలు చెప్పేవారు. కానీ ఈరోజు భార్యాభర్తలు ఉద్యోగాలకు వెళుతూ గబగబా పిల్లలకు భోజనం పెడుతూ, వాళ్లకు యుట్యూబో లేక ఐప్యాడో లేక టీవీనో ఏదో ఒక కార్టూనో ఏదో ఒక బొమ్మను చూపించి తినిపించడం అలవాటైపోయింది. అది రానురాను పిల్లలు పెద్దవాళ్లైయ్యేకొద్దీ ఆ అలవాటు అశ్లీల చిత్రాలవైపుకు వెళ్లడం జరుగుతోంది. ఈరోజు ఇంటర్‌నెట్‌వల్ల, యుట్యూబ్‌ల వల్ల చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్ల వల్ల మగ పిల్లలు చెడిపోయే పరిస్థితి. వాటిని చూసిన సమయంలో వాళ్లు మద్యం త్రాగిన మత్తులో అప్పుడు వాళ్లకు ఎవరైతే ఎదురవుతారో ఆ ఆడవాళ్లు బలైయ్యే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఆ పరంగా జగన్‌మోహన్‌రెడ్డి గారిని నేను కోరుకునేది

ఒక్కటే, వీటిపైన కూడా నియంత్రణ ఉండాలి. వీటిపైన కూడా ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని కోరుకుంటూ, చివరిగా తల్లిదండ్రులకు నేను చెప్పేది ఒక్కటే. మగ పిల్లలకు మోరల్ సైన్స్ గురించి చెప్పండి. ఆడపిల్లలకు మార్షల్ ఆర్ట్స్ని నేర్పించండని కోరుతున్నాను. మగపిల్లలకు ఆడపిల్లల్ని ఎలా గౌరవించాలో తల్లిదండ్రులు నేర్పించాలి. ఆ తర్వాత కాలేజీలో నేర్పించాలి. అప్పుడే ఇలాంటి కిరాతకాలు గానీ, ఇలాంటి అఘాయిత్యాలుగానీ, ఇలాంటి అత్యాచారాలకుకానీ అవకాశం ఉండదని తెలియజేసుకుంటూ, మరి ఈరోజు అందరం చాల ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నాం. ఖచ్చితంగా జగన్‌మోహన్‌రెడ్డిగారు ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ భరోసాను కల్పించే విధంగా భద్రతను కల్పించే విధంగా ఒక మంచి నిర్ణయం తీసుకుంటారని తెలియజేసుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన తమరికి హృదయపూర్వక ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను. జై జగన్..

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI): అధ్యక్షా మరొకసారి కంటిన్యూ చేసే అవకాశం నాకు కల్పించినందుకు ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ అయిదారు నెలల పరిపాలనను మనం చూస్తున్నాము. అంతకుముందు అయిదేళ్లలో టీడీపీ నాయకులు చేసిన అరాచకాలు కావచ్చు, మహిళలపై ఎన్ని వేధింపులు చేశారనేది మనమంతా వింటూనే వస్తున్నాము. ఆ విధంగా చూసుకుంటే పూర్తిస్థాయిలో వీళ్లందరి జాబితా ఎక్కడ బయటకు వస్తుందోనని వీళ్లంతా ఆందోళనకు గురై ఉల్లిధర అని సభను తప్పుత్రోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.

మ.1.00

దిశ సంఘటనకు సంబంధించి, మహిళల భద్రతపై మనం మాట్లాడుతున్నాం. నైతిక విలువలు గురించి మనమంతా మాట్లాడుతున్నాం. మనం వేదాలు, ఖురాన్, బైబిల్ చదువుతున్నాము, భగవద్గీత కూడా చదువుకుంటున్నాము. ఈ మూడు గ్రంథాలు చదువుకుంటూ మనం విలువలను తెలుసుకుంటున్నాము కాని ప్రాక్టికల్‌గా అమలు చేయడం లేదు. ఎందుకు ఇలా చెబుతున్నామంటే మొన్న దిశ హత్య కేసు నిందుతుల్లో ఒకరు ఎవరైతే ఉన్నారో అతని మోటారు కారుపై ఉన్న చిత్రాన్ని నేను తీసుకు రావడం జరిగింది. (తన చేతిలో పోస్టరు గౌరవ సభాపతి గారికి చూపించారు.) నిందితుని బైక్ మీద ఒక పుర్రె బొమ్మతో డేంజర్ అని చెప్పి.. ఇంత విచిత్రంగా డేంజర్ బొమ్మలు పెట్టుకుంటున్నారు.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు రేషన్ సరుకులు వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ ఎందుకు సరఫరా చేయరు అని రాసి ఉన్న ప్లకార్డులు గౌరవ సభాపతి గారికి చూపించారు.)

నిజంగా మనం ఒక దేవుని ఫొటోనో మంచి కొటేషన్స్ లేదా మనకు ఇష్టం అయిన ఫొటో పెట్టుకుంటాము. ఇటువంటి డేంజరస్ బొమ్మలు పెట్టుకుని సమాజాన్ని ఒక రకంగా చేస్తున్నారు.

అందుకనే మనం అంటూ ఉంటాము. Our mind is a reflection of our thoughts and actions. ఎంతటి క్రిమినల్ మైండ్ అనేది ఈ చిత్రపటంలో తన బైక్ మీద కనిపిస్తుంది. (తన చేతిలో పోస్టరు గౌరవ సభాపతి గారికి చూపించారు.) ఇక్కడున్న అందరం కలిసి social responsibility తీసుకుని సమాజానికి తెలియజెప్పినప్పుడే ఈ సమాజంలో ఇటువంటి వాటిని అదుపు లోకి తీసుకురావచ్చు. ఇన్ని దారుణాలుతో మహిళలు అభద్రతకు గురి అవుతున్నారు. నేను ఒక తల్లిగా బాధతో చెబుతున్నాను. నాకూ ఆడపిల్ల ఉంది. ఇవన్నీ చూస్తుంటే ఈ సమాజంలో ఆడపిల్లను ఎలా పెంచగలుగుతాము. బయటకు పంపిస్తే ఎటువంటి పరిణామాలు ఉంటాయి అని బాధపడే పరిస్థితి ఉంది.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు ఉల్లిపై సభలో చర్చ జరపాలని గౌరవ సభాపతిని కోరారు.)

గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు మద్యాన్ని కంట్రోల్ చేసే విధానం నిజంగా హర్షనీయమే. ఎందుకంటే నా నియోజకవర్గం చిలకలూరిపేట జాతీయ రహదారితో కనెక్టివిటీ ఉంది. గతంలో ఆడపిల్లలు జాతీయ రహదారి వెంట ఉండే బస్‌స్టాప్‌లో నిలబడాలి అంటే ఎంతో ఇబ్బందికరమైన పరిస్థితి ఉండేది. ఆ సమీపంలో మద్యం షాపులు, బార్లు ఉండేవి. చుట్టుపక్కల ఉన్న ఆ మద్యం షాపులను చూసి అభద్రతకు గురి అవుతున్న పరిస్థితులు ఆనాడు ఉండేవి. ఈరోజు రాత్రి ఎనిమిది గంటలు తరువాత ఎవరికీ అటువంటి పరిస్థితులు లేవు. ఇంటికి సురక్షితంగా చేరుకోగలగడం మన ప్రభుత్వంలో చూస్తున్నాము. 40 సంవత్సరాల ఇండస్ట్రీ అనుకునే గత ప్రభుత్వంలో, వారి నియోజకవర్గంలోనూ అనేక దారుణాలు జరిగాయి. చెప్పాలంటే నాకు నిజంగా నవ్వు వస్తోంది. వారి నియోజకవర్గం శాంతిపురం మండలంలో గుంజార్లపల్లికి చెందిన వైఎస్ఆర్‌సీపీ సానుభూతి పరులపై టీడీపీ కార్యకర్తలు దాడులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఒక మహిళను వివస్త్రను చేసి కిరాతకంగా ప్రవర్తించారు. ఉదాహరణ అంటే ఇది చాలదా అధ్యక్షా. యథారాజ, తథా ప్రజా అన్నట్లు వాళ్ల ప్రభుత్వ హయాంలో సాక్షాత్తూ ఆనాటి ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలోనే ఇలా జరిగితే పరిపాలన, నాయకులు ఎలా ఉన్నారనడానికి ఈ ఉదాహరణ చాలు. ఇప్పుడు కూడా మహిళల భద్రతపై మాట్లాడుతుండగా వారు అడ్డుకుంటున్న తీరు చాలా దారుణం. నలభై సంవత్సరాల ఇండ్రస్ట్రీ అని చెప్పుకునే వారు. వారి కుమారుడు పోటీచేసి కనీసం శాసనసభకు కూడా రాలేకపోయారు. మా ఆళ్ల రామకృష్ణ అన్న చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయారు. మా మహానేత మా వై.ఎస్.ఆర్ కుమారుడు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు 151 సీట్లను గెలిపించుకుని నాలాంటి వారికి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. అందులో మహిళలుగా మేము చాలా ఆనందపడుతున్నాం. ఈనాటి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్న విధంగా అన్ని నామినేటెడ్, రాజ్యాంగబద్ధ పదవులు, కాంట్రాక్ట్ పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మహిళల అభ్యున్నతికి పాటు పడుతున్నారు. మహిళలకు పింఛన్లు, ఆర్థిక సాయం అందిస్తూ ఆదర్శవంతమైన పాలనతో ముందుకు వెళుతున్నాం. ఇటీవల జరిగిన దిశ హత్యకు మొదటి కారణం మద్యం. 80 శాతం ఇటువంటివి ఏవైతే జరుగుతున్నాయో most of the things are happening when they are in drunken state. ఎప్పుడైతే మద్యం

సేవించడం జరుగుతుందో ఆ మద్యం మత్తులో ఇటువంటివి జరుగుతున్నాయి. ఇన్ని సంవత్సరాలుగా రాజకీయం చేస్తున్న వారు గ్రహించనిది మా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని గుర్తించారు. ఇటువంటి దారుణానికి ఒడిగడుతున్నారు కాబట్టి మద్యాన్ని మన రాష్ట్రంలో నియంత్రించగలిగితే అటువంటి దారుణాలు అరికట్టవచ్చు. మహిళలు బాగుపడుతారు, వారి సంసారాలు బాగుపడుతాయనే మంచి ఆలోచనతో మద్య నిషేధం అమలు దిశగా ముందడుగులు వేస్తున్నారు. తద్వారా ప్రతి మహిళా ఆనందపడుతారని ఆశిస్తున్నాను. నవరత్నాల పథకం మహిళలకు చేయూత నిచ్చేందుకే తెచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వంలో యానిమేటర్స్, రీసోర్స్ పర్సన్‌ల వేతనాలు రూ.10,000/-లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు, వారికి ఆఘనత ఉంది. నలభై సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే ప్రభుత్వంలో యానిమేటర్స్‌కు ఇచ్చే అరకొర వేతనాలు కూడా పూర్తిగా నిలుపుదల చేశారు. అప్పటివరకు గుర్తుకు రాకపోయినా ఎన్నికలకు ముందు రూ.5000/- చొప్పున ఓట్లు కావాలి కాబట్టి ప్రకటించారు. ఈ ఒక్క నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల్లోని 27,797 వీఓఏలు పట్టణ ప్రాంతాల్లోని 8,034 మొత్తం 35,831 మంది మహిళలకు మేలు చేకూరిందని చెబుతూ ఆనందిస్తున్నాను. అంగన్వాడీలకు జీతం వెయ్యి రూపాయలు పెంచి వారికి దేవుడు అయ్యారు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు.

(ఉల్లి మీద పారిపోయిన ప్రభుత్వం షేమ్ షేమ్ అంటూ పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు.)

ఆశా వర్కర్ల జీతం ఏకంగా నెలకు రూ.3000 నుండి రూ.10,000 వరకు పెంచిన ఘనత మన ప్రభుత్వానిది అని చెబుతున్నాను. మధ్యాహ్నం భోజన పని వాళ్లకు జీతం రూ.1000 నుండి రూ.3000 లకు పెంచారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల పోస్టుల భర్తీలోనూ మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. అందుకు మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారు. అప్పుడెప్పుడో బాబు వస్తే జాబ్ వస్తుందనుకున్న వారందరూ నిజంగా బాబు రాకపోతేనే జాబ్ వచ్చిందంటూ రాష్ట్రమంతటా సంతోషంగా ఉన్నారు. అమ్మ ఒడి పథకం గురించి ఎంత చెప్పినా తక్కువే అధ్యక్షా. రానున్న కాలంలో మహిళల అభ్యున్నతికి అమ్మ ఒడి పథకం ఒక మైలు రాయిగా ఉపయోగపడుతుందని చెబుతున్నాను. చిన్నపిల్లలందరూ చక్కగా జగనన్న బడిబాట అంటూ బడికి వెళ్లడాన్ని చూస్తున్నాం. రాష్ట్రం ప్రగతిబాటలో ఉన్నట్లు మనం చూస్తున్నాం. మద్యపాన నిషేధాన్ని మహిళలందరూ స్వాగతిస్తున్నారు. మన ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా జీరో ఎఫ్ఐఆర్ నమోదు ఉండాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు సంబంధిత పోలీసు స్టేషన్‌కు బదిలీ చేసి చర్యలు తీసుకోవడం అనేది మేము పూర్తి స్థాయిలో స్వాగతిస్తున్నాం. రాష్ట్రమంతా స్వాగతిస్తున్నారు, సంతోషంగా ఉన్నారు. మహిళల భద్రతకు సంబంధించి కొన్ని విషయాలు మీ ముందు ఉంచాలనుకుంటున్నాను అధ్యక్షా, అవి సూచనలు అని కూడా భావించవచ్చు.

మ. 1.10

(అప్పటికే పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు "ఉల్లిని రేషన్‌షాపుల నుండి వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ ఎందుకు సరఫరా చేయరు" అన్న ప్లకార్డులను పట్టుకుని ఉసురు తీసిన ఉల్లి షేమ్ షేమ్, ఉల్లిపై పారిపోతున్న ప్రభుత్వం షేమ్ షేమ్ అంటు నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, కాల్‌మనీ కేసును పూర్తి స్థాయిలో విచారించాలి. విజయవాడ కాల్‌మనీ కేసు ఏదైతే ఉందో దానిని కచ్చితంగా, లోతుగా వెళ్లి రీ ఇన్వెస్టిగేషన్ చేయాల్సిన అవసరం పూర్తి స్థాయిలో ఉంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే, రాష్ట్రంలో ఉన్న మహిళలందరూ ఎదురుచూస్తున్నారు. రీ ఇన్వెస్టిగేషన్ అనేది కూడా డైవర్ట్ అయి నిజంగా ఈరోజు మహిళల భద్రత గురించి కూడా ఆలోచించే స్థితిలో వాళ్లు లేని పరిస్థితి మనకు కనబడుతోంది. కాబట్టి కచ్చితంగా రీ ఇన్వెస్టిగేషన్ కోరుతున్నాము.

(నినాదాలు కొనసాగింపు)

అట్లానే ఈరోజు మహిళలపై లైంగిక దాడులు ఏవైతే జరుగుతున్నాయో వాటిని తిప్పికొట్టాలంటే ఈరోజు ప్రతి గర్ల్స్ స్కూల్‌కు గ్రౌండ్స్ ఉన్నాయి. గర్ల్స్ అందరికీ కూడా అక్కడ యాక్టివిటీస్ పెట్టి వాళ్లందరికీ కూడా కొంచెం సెల్ఫ్ డిఫెన్స్ అనేది తప్పనిసరి చేస్తే వాళ్లను వాళ్లు కనీసం ప్రొటెక్ట్ చేసుకునే పరిస్థితిని మనం కచ్చితంగా చూస్తాం. కాబట్టి సెల్ఫ్ డిఫెన్స్ అనేది నిజంగా తప్పనిసరి చేస్తే బాగుంటుందని చెప్పి నాకు అనిపిస్తోంది. అలానే, మహిళలపై వేధింపులకు సంబంధించి ఎన్నో చట్టాలున్నా అవన్నీ కూడా ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే మొన్న మనం దిశ ఘటనలో చూశాం. అక్కడ స్పాట్‌లో కిల్లింగ్ జరిగింది. ఎట్లా జరిగిందనేది పక్కన పెడితే ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు ఫాస్ట్ ట్రాక్‌లో వెంటనే స్పందిస్తే ఇంతవరకూ రావాల్సిన అవసరం కూడా ఉండదు. ఫోరెన్సిక్ లాబరేటరీలను కూడా పెంచాల్సిన అవసరం ఉందని చెబుతున్నాను. అధ్యక్షా మనమంతా మహిళల సాధికారత అని చెప్పి దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా వందసార్లు మాట్లాడుతూ ఉంటారు. కానీ మహిళా సాధికారత అంటే ఎలా ఉండాలి, ఎప్పుడు వస్తుందంటే, నిజంగా ఒక చిత్తశుద్ధి ఉన్న నాయకుడు మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారి లాంటి వ్యక్తి ఉన్నప్పుడు ఉమెన్ ఎప్పుడైతే చదువుకుంటారో అప్పుడు అక్షరాస్యత రేటు కూడా పెరుగుతుంది. అట్లానే ఉమెన్ ఎప్పుడైతే సెల్ఫ్ ఎంప్లాయ్డ్ అవుతారో అప్పుడు ఉమెన్ ఎంపవర్‌మెంట్ కూడా జరుగుతుందని వారు నమ్ముతున్నారు. నిజంగా అటువంటి ఆలోచన రావాలంటే మహిళల పట్ల ఎంతో గౌరవం, వారి ఎదుగుదల గురించి నిరంతరం ఆలోచిస్తున్న వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని మనకు గుర్తొస్తూ ఉంటుంది.

(నినాదాలు కొనసాగింపు)

మహిళల కోసం ముఖ్యమంత్రి జగనన్న ఎన్ని పనులు చేస్తున్నారో ఒక మహిళగా నాకు తెలుసు. జగనన్న మహిళల గురించి ఇంతగా ఆలోచిస్తున్నారంటే, జగనన్న ఒక తల్లికి మంచి కొడుకు, ఒక చెల్లికు మంచి అన్న, ఒక భార్యకు మంచి భర్త, అట్లాగే జగనన్న ఇద్దరు కూతుళ్లకు మంచి తండ్రి. ఇంకా చెప్పాలంటే, ఇంతమందికి ఈరోజు నేను గుండెల మీద చేయి వేసుకొని చెప్పాలనుకుంటున్నాను. ఎందుకంటే ఇదే కాదు, ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ, ప్రతి ఆడుపడుచుకు కూడా మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగనన్న అందరికీ కూడా "తోబుట్టువు". అట్లానే ఇదే సందర్భంలో, మన రాష్ట్రంలో ప్రతీ ఇంటిలో ఉన్న ప్రతి చిన్న పిల్లలకు మన గౌరవ ముఖ్యమంత్రి జగనన్న "మేనమామ" అని మీ అందరికీ కూడా చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

(నినాదాలు కొనసాగింపు)

నిజంగా ఇంతలా ఒక బాండింగ్ ప్రతి ఒక్క కుటుంబంతో ఈరోజు కూడుకొని ఉందంటే నిజంగా **he is a man of commitment.** ఇటువంటి ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మహిళల గురించి ఇంతగా ఆలోచిస్తున్నారంటే రానున్న కాలంలో మన రాష్ట్రం ఇందాక రోజా అక్క చెప్పినట్టు ఆంధ్రప్రదేశ్ అంటే మహిళల రాష్ట్రం. జగన్మోహన్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో కచ్చితంగా మహిళల చైతన్యం మనం చూడబోతున్నాము. మహిళా ఎంపవర్‌మెంట్ అంటే మహిళలను చైతన్యపరచడం, మహిళలు సొంతంగా నిర్ణయాలు తీసుకున్నప్పుడే మనకు ఎంపవర్‌మెంట్ కనపడుతుంది. అందుకనే ఒక గిరిజన మహిళను ఈరోజు ఉప ముఖ్యమంత్రిగా చేశారు, అట్లానే ఒక దళిత మహిళను హోం మినిస్టరుగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు చేశారు. నేను సభాముఖంగా మన గౌరవ ముఖ్యమంత్రివర్యులకు ఒకటే చెబుతున్నాను. మన రాష్ట్రం మహిళలందరి తరఫున జగనన్నా **I salute you on behalf of all the women.** అలాగే అధ్యక్షా, నాకు ఇంతటి అవకాశం ఇచ్చిన మీ అందరికీ కూడా శిరసు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. **Thank you all for this opportunity.**

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు సార్, ఒక్కసారి చాన్స్ ఇవ్వండి సార్ అని అన్నారు.)

శ్రీమతి కె.వి. ఉషశ్రీచరణ్ **(SMT. K.V. USHASRICHARAN)** (కళ్యాణదుర్గం): **Respected Speaker Sir,** ఇదే సభలో 50శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రవేశపెట్టిన రోజు తెలుగుదేశం పార్టీ సభ్యులంతా సభను బాయ్‌కాట్ చేయడం జరిగింది. ఈరోజు కూడా మహిళా

భద్రత గురించి మనం మాట్లాడుతూ ఉంటే ప్రతిపక్ష సభ్యులు నిరసన తెలియజేయడం ఎంతవరకు సమంజసమని నేను అడుగుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

యావత్తు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం దీనిని వీక్షిస్తున్నారు. మహిళా లోకమంతా కూడా తెలుగుదేశం పార్టీ తీరును ఖండిస్తూ, దిశ ఆత్మకు శాంతి కలిగించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. May the soul of Disha rest in peace. Because we, the people of Andhra Pradesh are with the family of Disha and their family is in our prayers too... దిశ గురించి తలచుకుంటే బాధ కలుగుతోంది. I agree, this is a very unfaithful story to tell. But this story should not stop women dreaming about their dreams, this story should not become a hindrance to the freedom of women, because our Chief Minister Sri Y.S.Jaganmohan Reddy garu truly believes that women should have freedom, not feardom in the State of Andhra Pradesh. The Government of Andhra Pradesh has taken all the necessary action to initiate protective measures for women and women security also. He strongly sends a message through all his teams telling that be alert and be fearless. We together will form a fearless society and see that all the schemes get implemented.

(నినాదాలు కొనసాగింపు)

Respect shown to women is respect shown to God అని అనుసరిస్తూ, ఆయన్ను కలిసిన ప్రతి ఒక్క మహిళపై కూడా ఆయన మాతృ వాత్సల్యం చూపిస్తూ "అమ్మా" అని పలుకుతారు. ఈ భారతదేశ చరిత్రలో ప్రప్రథమంగా ఆయన 50శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేస్తూ ఈ అసెంబ్లీలో అంకురార్పణ చేస్తూ ఆయన జండర్ ఈక్వాలిటీ తెచ్చారు. Many times our ladies are being victimized in the gender equality. ఈరోజు ఆయన లింగ సమానత్వం తెచ్చారంటే నిజంగా ఒక విప్లవాత్మకమైన తీర్పును తీసుకొచ్చి ఈరోజు మనందరికీ కూడా న్యాయం చేసే రకంగా చరిత్రలో ఏకైక ముఖ్యమంత్రిగా నిలిచిపోయారు. అదేవిధంగా సమాజంలో ఈ ప్రధానమైన తీర్పును హర్షిస్తూ, ఎక్కడా కూడా మహిళల హక్కులను హరించకుండా ఆయన ఈ అరుదైన చట్టాన్ని ప్రవేశపెట్టారు. అదేరకంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో "నేను సైతం" అని ప్రతి ఒక్క మహిళ కూడా వాలంటీర్ వ్యవస్థ ద్వారా, అదేవిధంగా గ్రామ వ్యవస్థ ద్వారా పురుషునితో సమానంగా ధీటుగా ఆమె సేవను అర్పిస్తుంది.

అదేవిధంగా "ఆపరేషన్ ముస్కాన్" అని ఆంధ్రప్రదేశ్ పోలీసులు మెరుగుపరుస్తూ చిన్నారుల్ని, ఆడబిడ్డల్ని, చిరునవ్వు రక్షించాలని "ఆపరేషన్ ముస్కాన్" ద్వారా స్కూల్ డ్రాపవుట్స్ అయితేనేమి, కార్మికులు అయితేనేమి వాళ్లందర్నీ కూడా మళ్లీ స్కూల్స్‌లో జాయిన్ చేయడం జరుగుతోంది. ఈ ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజకవర్గంలో జోగిని వ్యవస్థకు పాల్పడిన ఒక బాలికను మళ్లీ కనేకల్ రెసిడెన్షియల్ స్కూల్లో జాయిన్ చేయడం జరిగింది. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా ఇలాంటి నిదర్శనాలు ఎన్నో జరుగుతున్నాయి.

(నినాదాలు కొనసాగింపు)

అదేవిధంగా, కిశోర్ వికాస్ ఫేజ్-3 ప్రోగ్రాం ద్వారా టీనేజ్ గర్ల్స్‌కు అయితే మనం ఈరోజు చైల్డ్ మ్యారేజ్ గురించి, చైల్డ్ అబ్యూజ్ గురించి, చైల్డ్స్ గర్ల్స్ హైజీన్ గురించి, గుడ్ టచ్ గురించి, బ్యాడ్ టచ్ గురించి, హార్మోన్ల మార్పు వల్ల మెంటల్ ఫ్లక్చ్యుయేషన్స్ హేండిల్ చేసే విధానంగా ఒక అవగాహన సదస్సును కూడా అనంతపురం జిల్లాలో ఏర్పాటుచేశాము. మహిళా రక్షక టీం ద్వారా గర్ల్స్ హైస్కూల్, గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్, హాస్టల్స్, విలేజెస్, కాలనీల్లలో ఆయా పరిస్థితులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ పోలీసులు బాలికలకు కౌన్సిలింగ్ చేస్తూ ధైర్యాన్ని నింపుతూ చాలా ప్రశంసలు పొందుతున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగింపు)

గ్రామ సచివాలయం ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంలో పరిపూర్ణ విశ్వాసం కలిగిన మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు ఈరోజు గ్రామ మహిళా రక్ష కార్యకర్తలైతేనేమి, వార్డు మహిళా రక్ష కార్యకర్తలైతేనేమి పోలీసు సహాయం ద్వారా **they are working together for the peacefulness in the Village level itself.**

మ.1.20

అదేవిధంగా మన ముఖ్యమంత్రి గారు సైబర్ క్రైమ్స్‌ను చాలా సమర్థవంతంగా హేండిల్ చేస్తున్నారు. సైబర్‌మిత్ర అనే సర్వీస్ ద్వారా ఏ ఆడబిడ్డకైనా, ఏ మహిళలకైనా **vulgar messages, vulgar pictures, black mailing, profile hacking** ద్వారా ఇబ్బంది కలిగితే 9121211100 ద్వారా ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన మహిళ వివరాలను, ఐడెంటిఫికేషన్‌ను గోప్యంగా పెడుతూ, మహిళలను సంరక్షించే విధంగా **CLAP App** ను **devise** చేశాం.

To be very frank we are telling that, we all are the daughters of Seetha, who burnt Raavana and Lanka demon together. Likewise, today I call upon all women in different walks of Andhra Pradesh to be brave and be alert ఈరోజు మనకు సమర్థమైన ముఖ్యమంత్రి గారు ఉన్నారు కనుక గృహ హింస, లైంగిక హింస, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, బలవంతపు బాల్యవివాహాలు, వరకట్న సమస్యలు, సామాజిక హింస, భర్త హింస, వేధింపులు జరిగినపుడు టెక్నాలజీ యుగంలో ఉన్నాం కనుక ఒక ఫోన్ కాల్ ద్వారా, ఒక సురక్షితమైన యాప్ ద్వారా అలర్ట్ అయి లోకల్ మెసేజెస్ పంపిస్తే, పోలీసులకు లొకేషన్‌ను షేర్ చేస్తే మహిళల్ని కాపాడడం జరుగుతుంది.

('మీకు ఒక బస్తా ఉల్లి పంపిస్తాం సార్, ఉల్లిపై చర్చ పెట్టండి' అని ప్రతిపక్ష సభ్యులు వాసుపల్లి గణేశ్ కుమార్ గారు అన్నారు)

ఇటువంటి చాలా స్కీమ్స్ ప్రవేశపెడుతూ మన ముఖ్యమంత్రి గారు జీరో ఎఫ్ఐఆర్‌ని ప్రతి జిల్లాలో తీసుకొస్తున్నారు. జీరో ఎఫ్ఐఆర్ వల్ల మొన్న హైదరాబాదు నుంచి బెంగళూరుకు బస్‌లో

ప్రయాణం చేస్తున్న ఒక సాఫ్ట్‌వేర్ అమ్మాయి గుత్తికి వచ్చిన వెంటనే మిడ్‌నైట్ కనుక బస్సు డ్రైవర్స్ రీషఫ్లింగ్ అయ్యారు. అందులో ఒక డ్రైవర్ ఆమెను టచ్ చేసి వెళ్లాడు, అది యాక్సిడెంటల్‌గా జరిగిందని అనుకుంటే, అదే సంఘటన పునరావృతం అయితే, ఎమర్జెన్సీ నంబర్ 100 (panic number) కు ఆమె డయల్ చేస్తే వెంటనే అనంతపూర్‌లో ఉండే ఎస్పీ, ఒక పోలీస్ టీం అలర్ట్ అయి, లొకేషన్ ట్రేస్ చేసి ఆ బస్సును అనంతపూర్‌లోని ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర స్టాప్ చేసి మిడ్‌నైట్‌లో ఆ డ్రైవర్‌ను రిమాండ్‌కు తీసుకొనివెళ్లారు. ఆ అమ్మాయికి న్యాయం జరిగింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

జీరో ఎఫ్ఐఆర్ వల్ల ఆరోజు ఆ ఆడబిడ్డ మానం, ప్రాణం రక్షించగలిగాం. Our Chief Minister has left no stone unturned to ensure women protection, women security, women capacity building and women empowerment in Andhra Pradesh to reduce domestic violence against women. నవరత్నాల ద్వారా మద్యపాన నిషేధం, ప్రతి అక్క చెల్లెమ్మకు నేనున్నాను మీ పిల్లలకు గడప గడపకు ఒక అన్న లాగా 'అమ్మఒడి' ద్వారా our Chief Minister ensured financial assistance to mothers, who sent their children to school.

(Thumping from Treasury Benches)

To ensure jobs in the village secretariat for women, our Government strongly believes that we have stringent laws, fast track courts, strict rules, punishments and effective monitoring ఇవన్నీ చేస్తే మహిళలు కచ్చితంగా సురక్షితంగా ఉంటారు. మన ముఖ్యమంత్రి గారు గృహహింసతోపాటు, మహిళా శారీరక భద్రత, ఆర్థిక భద్రత, మహిళా ఎమోషనల్ భద్రత కల్పించాలంటే, నవరత్నాల ద్వారా, అమ్మఒడి ద్వారా, ""Operation Muskaan" ద్వారా ప్రతి స్కీమును అమలుపరుస్తూ, strict laws pass చేస్తున్నారు. ఈరోజు వై.ఎస్.భారతి గారి పుట్టినరోజు, ఆమెకు ఈ సభాముఖంగా birthday wishes తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అలాంటి బాహుబలి ఇచ్చిన తీర్పు ఈవాళ మా జగనన్న ఇవ్వబోతున్నారని మా మహిళలందరూ నమ్ముతున్నారు. ఎందుకంటే మా ముఖ్యమంత్రి గారి మంత్రం daughters are equal to sons అనేది కనుక this law is applicable to the women of Andhra Pradesh unconditionally. ఈ అవకాశం ఇచ్చిన మీరందరికి కూడా మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. Thank you Speaker sir for giving me the opportunity.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి (SMT. KOTTAGULLI BHAGYA LAKSHMI)(పాడేరు): ధన్యవాదాలు అధ్యక్షా, సభాధ్యక్షుడు గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా నా నమస్కారాలు తెలియజేస్తున్నాను. ఈరోజు మహిళా భద్రతపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు.

ఈదేశంలో స్త్రీతత్వానికి ఒక ప్రత్యేకమైన ఔన్నత్యం ఉన్నది. ఎక్కడైతే స్త్రీ పూజింపబడుతుందో అక్కడ దేవతలు కొలువైవుంటారని పెద్దలు చెబుతుంటారు. స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు. అలాంటి స్త్రీని అణువణువున కించపరుస్తూ, ప్రతి విషయంలో వారిని వంచనకు గురిచేస్తూ, వారి మాన ప్రాణాలకు రక్షణ కరవై, అనేక సందర్భాలలో మహిళలు బలైపోతున్న సంఘటనలు చాలా చూస్తున్నాం.

(ఉల్లిపై చర్చకు పారిపోతున్న ప్రభుత్వం షేం.. షేం.., ఉల్లిపై చర్చ జరగాలి అని ప్రతిపక్ష సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

అదేవిధంగా దేశంలో అన్ని చోట్ల కూడా ఆరు సంవత్సరాల బాలిక నుంచి 60 సంవత్సరాల పండు ముసలి వాళ్ల వరకూ వయసుతో సంబంధం లేకుండా అత్యాచారాలకు, హత్యలకు గురవుతున్న సంఘటనలు మనం ఎన్నో చూస్తున్నాం. వీటినన్నంటినీ అరికట్టాలని, మనకు పటిష్టమైన చట్టాలు ఉన్నప్పటికీ, మరింత పటిష్టం చేస్తూ, వాటి అమలులో ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా, నిందితులు ఎవరైతే ఉన్నారో వారిని శిక్షించేవిధంగా, బాధితులు ఎవరైతే ఉన్నారో వారందరినీ రక్షించేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

పది రోజుల క్రితం తెలంగాణ ప్రాంతంలో జరిగిన దిశా సంఘటన యావత్ భారతదేశంలో ప్రతిఒక్కరినీ కలచివేసింది. అతి కిరాతకంగా, అతి క్రూరంగా నలుగురు యువకులు ఒక అమ్మాయిపై అత్యాచారం చేసి, మానవత్వం లేకుండా పెట్రోల్ పోసి సజీవ దహనం చేసిన ఘటన ప్రతి ఒక్కరినీ కలచివేసింది.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఇలాంటి కిరాతకానికి పాల్పడిన వారందరినీ శిక్షించాలని ప్రపంచవ్యాప్తంగా అభ్యర్థనలు వచ్చాయి. మహిళని రేప్ చేసినంత మాత్రాన ఉరిశిక్ష విధించాలా, రెండు బెత్తం దెబ్బలు వేస్తే సరిపోతుంది కదా అని చంద్రబాబు నాయుడు గారి దత్తపుత్రుడు సమర్థించుకోవడం మనం చూశాం. సభ్యసమాజం తలదించుకొనేలా ఉన్న ఆయన వ్యాఖ్యలు మనందరినీ కలచివేసింది. పవన్ కల్యాణ్ గారిని ఒకటే అడుగుతున్నాను, తన ఇంటిలో ఒక ఆడపిల్ల ప్రేమించి పెళ్లి చేసుకున్న తరువాత, ఆయన మీడియా ముందు ఒక పిస్టల్ పట్టుకుని, ఏవిధంగా డ్రామాలు చేశారో గతంలో మనందరం చూశాం. అంటే తన ఇంటి ఆడపడుచుకు అన్యాయం జరిగితే ఒక న్యాయం, వేరే ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఒక న్యాయమా అని అడుగుతున్నాను.

(అంతరాయం కొనసాగింపు)

గత ఐదు సంవత్సరాలుగా టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళలపై ఎన్నో అరాచకాలు, దాడులు జరిగాయి. ఆరోజు టీడీపీ ప్రభుత్వంలో ఒక భయానక వాతావరణం ఉండేది. తహశీల్దార్ వనజాక్షి నుంచి ఐపీఎస్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం గారి దౌర్జన్యం వరకు, దాచేపల్లిలో ఒక మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యం నుంచి పెందుర్తిలో ఒక దళిత మహిళను వివస్త్రను చేసిన సంఘటన వరకు, ఆనాడు ప్రతిపక్ష నాయకుడిపై జరిగిన హత్యాయత్నం నుంచి తన చిన్నాన్న గారైన గౌరవనీయులు పెద్దలు వై.ఎస్. వివేకానంద గారిని అతి కిరాతకంగా హత్యచేసిన సంఘటనలు గత ప్రభుత్వంలో మనందరం చూశాం. ఆనాడు మహిళలకు, మామూలు మనుషులకు భద్రత లేని సందర్భాలను మనం చూశాం.

మ.1.30

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

నిర్భయ యాక్టు, పోక్సో యాక్టు వంటి ఎన్ని చట్టాలు వచ్చినా కూడా అమలుచేయడంలో రాజకీయ పరపతిని యూజ్ చేసుకొని కేసును పక్కదోవ పట్టిస్తున్నారు. టిడిపి హయాంలో ప్రత్యూష అనే ఒక సినిమా యాక్టర్‌పై హత్యాయత్నం జరిగింది. ఆ కేసులో చాలా మంది ఆనాటి ప్రభుత్వ హయాంలో ఉన్న మంత్రులు, వారి కొడుకులు కావొచ్చు ఇన్వాల్వ్ అయ్యారు. అప్పుడు పోస్ట్‌మార్టం రిపోర్టులు కూడా తారుమారు చేసి ఎంత అన్యాయానికి గురి చేశారో ఆరోజు మనందరం చూశాం. కేవలం రాజకీయ పరపతిని అడ్డుపెట్టుకొని సాక్ష్యాలన్నింటినీ కూడా తారుమారు చేసి ఒక ఆడపిల్లకు అన్యాయం చేయడం జరిగింది. వీటన్నింటిపైన కూడా ఖచ్చితంగా విచారణ జరపాలి. ఇక కాల్‌మనీ సెక్స్ రాకెట్ విషయానికొస్తే, విజయవాడ హెడ్‌క్వార్టర్స్‌లో ఎంతోమంది ఎమ్మెల్యేలు, మినిస్టర్లు ఇన్వాల్వ్ అయి అధిక వడ్డీకి అప్పులు ఇస్తూ, అప్పులు తీర్చలేని సమయంలో వారి ఆస్తులు జప్తు చేసుకొని అంతటితో ఆగకుండా ఆడవాళ్లను లైంగికంగా లోబరుచుకొని ఆ వీడియోలను సోషల్ మీడియా ద్వారా వారిని బ్లాక్‌మెయిల్ చేయడం జరిగింది. మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి ఒకటే తెలియజేస్తున్నాను. ప్రభుత్వ హయాంలో మహిళలను కించపరిచే విధంగా ఏవైతే సంఘటనలు జరిగాయో ప్రతి ఒక్కదానిని కూడా ఖచ్చితంగా **re-investigate** చేసి బాధితులకు తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన మద్యపాన నిషేధం దశల వారీగా అమలు చేయడం వలన దాదాపుగా రాష్ట్రంలో క్రైమ్ రేటు తగ్గింది. ఈరోజు లా అండ్ ఆర్డర్ అనే సమస్య లేకుండా చాలా వరకు కంట్రోల్ చేసుకోగలిగాం. ఈరోజుమహిళల భద్రత కోసం "మహిళా మిత్ర".

(వెల్ మరియు పోడియం లోనున్న ప్రతిపక్ష సభ్యులు ఉల్లిపై చర్చ జరగాలి అంటూ నినాదాలు చేయసాగారు)

అలాగే cyber నేరాల ద్వారా చాలా మందికి ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతోనే "సైబర్ మిత్ర" అనేది కూడా లాంచ్ చేయడం జరిగింది. ఇంతమంచి సబ్జెక్టు చర్చకు వస్తుంటే, మహిళల సంక్షేమమే ధ్యేయంగా, మహిళల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్న తరుణంలో ఈరోజు టాపిక్ డైవర్ట్ చేయాలనే ఒకే ఒక్క ఉద్దేశంతో ప్రతిపక్షంలో ఉన్న వారందరూ కూడా ఉల్లిపాయల మీద సమస్యను తెర మీదకు తీసుకురావడం చాలా బాధాకరం. ఒకవైపు మా నాయకుడు ఉల్లి మీద ఖచ్చితంగా చర్చకు తీసుకొస్తామని చెప్పారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళల పరిస్థితి ప్రశ్నార్థకంగా ఉంది. వారికి ఎట్టి పరిస్థితుల్లో న్యాయం చేయాలనే ఒక మంచి ఆలోచనతో చర్చలో పాలుపంచుకోండని, మనం ఎటువంటి చట్టాలు చేస్తే మహిళలకు మరింత అండదండగా ఉండడానికి అవకాశముంటుందో చెప్పినప్పటికి, ఈరోజు వారు ఈ టాపిక్‌ని డైవర్ట్ చేయడం అనేది చాలా బాధాకరం.

(వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

అదేవిధంగా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఇంతమంది మహిళలకు 50శాతం రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు అని చెప్పి, అత్యధిక ప్రయారిటీ మహిళలకు ఇస్తూ రాజకీయ సంభాషణలు కావొచ్చు, రాజకీయ సమావేశాల్లో మనందరం మాట్లాడుకుంటున్నాం. మహిళాసాధికారత, మహిళల అభ్యున్నతికి ముందుకెళ్లాలని అంటుంటారు. ఎక్కడా ఏ నాయకుడూ చేయని సాహసోపేతమైన నిర్ణయాలు గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారు తీసుకోవడం జరిగింది. అన్ని నామినేటెడ్ పదవుల్లో, వర్కుల్లో 50శాతం రిజర్వేషన్లు మహిళలకు ఇస్తూ మహిళలకు పెద్దపీట వేసి ఒక గిరిజన మహిళ అయిన శ్రీమతి పుష్పశ్రీవాణికి డెప్యూటీ చీఫ్ మినిస్టర్ హోదాని కల్పిస్తూ, అదేవిధంగా ఎస్సీ మహిళ అయిన సుచరిత గారికి హోం మినిస్టర్ పదవి ఇవ్వడం జరిగింది.

(వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

అదేవిధంగా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెడుతున్న అనేక పథకాలు ఏవైతే ఉన్నాయో అవన్నీ మహిళలకు పెద్దపీట వేస్తూ "వైఎస్సార్ ఆసరా" అనే పథకం ద్వారా 45సంవత్సరాలు దాటిన మహిళలకు రూ.75వేలు ఇస్తూ చేయూతనిచ్చే ఆలోచన చేయడం ఒక ఎత్తైతే, ఈరోజు "అమ్మఒడి" అనే కార్యక్రమం ద్వారా ప్రతీ ఒక్క తల్లి తన పిల్లలను చదివించుకోవడానికి ఆర్థికంగా వాళ్లకు అండగా ఉండాలనే ఉద్దేశంతో "అమ్మఒడి" అనే కార్యక్రమం కింద రూ.15వేలు ఒక తల్లికి ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా డ్వాక్రా రుణ మాఫీ, ఉగాది నాటికి ఇళ్ల పట్టాలు ఇస్తూ ఆ ఇళ్ల పట్టాలు అక్కడున్న మహిళ పేరుపైన రిజిస్ట్రేషన్ చేయాలనే ఒక గొప్ప ఆలోచన గౌరవ ముఖ్యమంత్రిగారికి రావడం అనేది hats off అని తెలియజేస్తున్నాను.

సినిమాల్లో ఒక డైలాగు ఉంది. Even God must have born from mother's womb అని చెప్పి సినిమాల్లో మాత్రమే డైలాగులు ఉంటాయి. సినిమా వేరు, రాజకీయం వేరు. ఈరోజు సినిమాల్లో వాళ్ల అభిమానులు కావచ్చు, ప్రేక్షకులు కావచ్చు, వాళ్లు చెప్పిన డైలాగులకు ఈలలు కొట్టచ్చు, విజిల్స్ వేయచ్చు. కానీ నిజ జీవితంలో మహిళలపట్ల చిత్తశుద్ధితో ఈరోజు ఇన్ని పథకాలు ప్రవేశపెట్టి వారికి అండగా నిలబడిన జగన్మోహన్‌రెడ్డిగారు ఈరోజు మా అందరికీ రియల్ హీరో అని చెప్పి తెలియజేస్తున్నాను.

(బల్లలు చరిచారు)

నిజంగా 40 years ఇండస్ట్రీ అని ఎంతో అనుభవం ఉన్న వారే ఈరోజు చర్చలో పాల్గొనకపోవడమనేది చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. అదేవిధంగా each moment, each day is a challenge for every school going child and college going girl. అలాగే వర్క్ ప్లేస్‌కి వెళుతున్న ప్రతి ఒక్క మహిళకి కూడా every day is a challenge. ఈ చాలెంజ్‌ని ఫేస్ చేయాలంటే వాళ్లని ఫిజికల్‌గా, మెంటల్‌గా స్ట్రాంగ్ చేయాల్సిన అవసరముంది. ప్రతి ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్‌లో గర్ల్స్ సేఫ్టీకోసం సెల్ఫ్ డిఫెన్స్ కోర్సులను ఖచ్చితంగా ప్రవేశపెడుతూ వాళ్లందరికీ అండగా ఉండాలని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా ప్రతి ఒక్క వర్క్ ప్లేసులో కూడా ఖచ్చితంగా సీసీ కెమెరాలు పనిచేసే విధంగా ఉండాలని తెలియజేసుకుంటున్నాను. మహిళల అభ్యున్నతికోసం, మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలనే ఒక ఉద్దేశంతో ఇంత మంచి ప్లాట్‌ఫాం మా అందరికీ ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ఎల్లప్పుడూ కృతజ్ఞులుగా ఉంటామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. Thank you so much.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు మా నాయకుడు మాట్లాడేందుకు మైకు ఇవ్వండి సర్ అని అనసాగారు)

శ్రీ వైఎస్. జగన్మోహన్‌రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY) : అధ్యక్షా, మహిళా భద్రత గురించి జరిగే ఈ చర్చ సందర్భంగా ఈ చట్ట సభలోనే ఒక బిల్లును తీసుకురావాలని, ఒక చట్టం తీసుకురావాలనే ఆలోచనతో శాసనసభ్యులందరి సలహాలు, సూచనలు తీసుకునే కార్యక్రమం చేస్తున్నాం. ఇందులో భాగంగా గౌరవ ప్రతిపక్ష నాయకుడికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకుడిని ఏవైనా సలహాలు, సూచనలు ఇవ్వమని కోరుతున్నాను. ఉల్లిపాయల గురించి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందనేది వివరంగా ఇంతకుముందే చెప్పాను. ఆ తరువాత దీని మీద చర్చ చేపట్టడానికి ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పాం. వాళ్ల కోరిక మేరకు చర్చ ఖచ్చితంగా జరుగుతుంది. కౌన్సిల్‌లో ఉల్లి మీద చర్చ జరుగుతోంది. ఇక్కడ కూడా చర్చ జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇవాళ మహిళల భద్రత మీద చర్చ జరుగుతోంది. ఈ అంశం మీద ఆయనేదైనా సలహాలు, సూచనలు ఇవ్వాలనుకుంటే ఇవ్వమని కోరుతున్నాను. వారు ఈ సబ్జెక్టు మీద సలహాలు ఇస్తే మైకు ఖచ్చితంగా

ఇస్తామని చెబుతున్నాం. ప్రతిపక్ష నాయకుడు వేలు ఎత్తి చూపిస్తున్నాడు. బహుశా దీనిమీద మాట్లాడటా నికి సిద్ధంగా ఉంటే వారు మాట్లాడిన తరువాత నేను కొనసాగిస్తాను. అధ్యక్షా, వారికి మైకు ఇవ్వండి.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులందరు వారి వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, ఏదైతే ముఖ్యమంత్రిగారు అప్పీలు చేశారో, మా సభ్యులు ఎందుకు ఇంత ఆందోళనగా ఉన్నారంటే ఉదయం ఎక్కడ చూసినా నాలుగైదు కిలోమీటర్ల మేర ఉల్లిపాయల కోసం ప్రజలు క్యూలో ఉంటున్నారు. ఈరోజు గుడివాడలో ఉల్లిపాయల కోసం క్యూలో ఉన్న ఒక వ్యక్తి collapse అయి గుండెపోటుతో అక్కడికక్కడే మరణించాడు. అలాంటి తీవ్రమైన సంఘటన ఇది. దానిపైన మేము insist చేస్తున్నాం.

మ.1.40

కనీసం రేపైనా దీనిపైన స్వల్ప వ్యవధి చర్చ తీసుకోండి. ఎందుకంటే రాష్ట్రంలో ఒక మెసేజ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. రేపైనా దీనిపైన చర్చకు తీసుకోవాలని కోరుతూ ఈరోజు దేశంలో.............

(బస్ యాక్సిడెంట్‌లో 70 మంది చనిపోయారు అని వైఎస్సార్ పార్టీ మంత్రి శ్రీ కొడాలినాని అన్నారు)

బోట్ ఇన్సిడెంట్‌లో 45-50మంది చనిపోయారు గుర్తుపెట్టుకోండి ఇవన్నీ మర్చిపోతే ఎట్లా? ఇంకా చాలా ఉంది. వారి అకౌంట్ ఇప్పుడే ప్రారంభం అయ్యింది. చాలా ఫాస్ట్‌గా వారి అకౌంట్ ప్రారంభం అయ్యింది. ఏమీ బాధలేదు.

(తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సొంత మామగారినే చంపారు అని వైఎస్సార్‌పార్టీ మంత్రి అన్నారు)

ముఖ్యమంత్రి లాంటి వ్యక్తి........ నేను సబ్జెక్ట్‌లో ముందుకు పోయా. వారంతా ఇక్కడనుంచి మోసం చేసిపోయినవాళ్లే. ఎందుకు ఇవన్నీ మాట్లాడడం. తెలుగుదేశంపార్టీ జన్మనిస్తే, తల్లికి ద్రోహంచేసిన వారా ఇక్కడ మాట్లాడేది. వారు మాట్లాడతారు. అవకాశవాదం కదండీ. ఏమీ బాధలేదు. 175 గురించి నేను కూడా చెప్పగలుగుతా. ఎండగట్టగలుగుతా. గట్టిగా మాట్లాడితే ఏదో అవుతుంది అనుకుంటే వారి వల్ల ఏమీ కాదు. అదేవిధంగా ఆర్థికశాఖామంత్రిగారు హెరిటేజ్ ఫ్రెష్ గురించి మాట్లాడారు. హెరిటేజ్ ఫ్రెష్ మా దగ్గర లేదు. అది ఫ్యూచర్ గ్రూప్‌లో ఉంది. వాళ్లు అమ్ముతుంటే మేము అమ్ముతున్నామని............ వారి ఇంటెలిజెన్స్ ఉంది దాని ద్వారా కనుక్కోకుండా వారు మాట్లాడుతున్నారంటే దివాళా కోరుతనం తప్ప ఇంకొకటి కాదు. నేను మాట్లాడాలనుకుంటే భారతి సిమెంట్స్ గురించి, సాక్షి పేపర్ గురించి, వారి కుటుంబంలో ఉండే సోలార్‌విండ్ ఎనర్జీ గురించి కూడా మాట్లాడవచ్చు. అవన్నీ మాట్లాడితే వారెంత పెట్టారో తెలుస్తుంది.

(అధికారపక్షసభ్యులు కొంతమంది తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

MR.SPEAKER: I will give you opportunity. Let him complete.

(అధికారపక్షసభ్యులు సింగపూర్ హోటల్ గురించి మాట్లాడండి అని అన్నారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడు(SRI NARA CHANDRABABU NAIDU) : అన్నీ మాట్లాడదామండి.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఆయన ఏమి మాట్లాడుదామనుకున్నారో మాట్లాడనివ్వండి. తరువాత మీకు అవకాశం ఇస్తాను. మాట్లాడుదురుగానీ. నాగార్జున గారు ప్లీజ్..

(సిఎం గారు మైకు ఇమ్మంటే ఇచ్చారు మళ్లీ ఈ డిస్టబెన్స్ ఏమిటి సార్ అని ప్రతిపక్షసభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

(వ్యవసాయశాఖామంత్రిమాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): చంద్రబాబునాయుడు గారు ఒక్కనిమిషం.

శ్రీ కురసాల కన్నబాబు(SRI KURASALA KANNABABU): గౌరవ ప్రతిపక్షనాయకులు చంద్రబాబు నాయుడుగారు హెరిటేజ్ గ్రూప్ మా దగ్గర లేదు. ఫ్యూచర్‌లో ఉంది అని చెప్పారు. ఒక్కనిమిషం పుష్పశ్రీవాణిగారు మాట్లాడతారు. ఎందుకంటే ఆమెకి హెరిటేజ్ గ్రూప్ తరపున బ్రాహ్మణీ గారు ఒక చిన్న కాంప్లిమెంట్ పంపించారట. సంబంధం ఏమిటో ఆవిడ చెబుతారు.

శ్రీమతి పుష్పశ్రీవాణి(SMT.PAMULA PUSHPA SRIVANI): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు హెరిటేజ్ గ్రూప్‌తో మాకు సంబంధం లేదు. ఫ్యూచర్ గ్రూప్‌లో ఉందంటున్నారు. మొన్న దీపావళికి బ్రాహ్మణి గారు మాకు స్వీట్స్ పంపించడం జరిగింది. హెరిటేజ్ గ్రూప్‌కి, వాళ్లకి సంబంధం లేకపోతే ఆవిడ పేరుమీద మాకు ఎందుకు స్వీట్స్ వచ్చాయో చంద్రబాబునాయుడుగారు చెప్పవలసిన అవసరం ఉంది.

(ఆయన సీటు ఎక్కడ సార్ అని ప్రతిపక్షసభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): మధుసూదన్‌రెడ్డి మీ సీటుకి వెళ్లండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, హెరిటేజ్‌ఫుడ్స్‌కి, హెరిటేజ్ ఫ్రెష్‌కి డిఫరెన్స్ తెలియకుండా ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థంకావడం లేదు. నేను హెరిటేజ్ ఫ్రెష్ అని వాడాను. అందులో రెండు డివిజన్‌లు. హెరిటేజ్ ఫుడ్స్ వేరే హెరిటేజ్

ఫ్రెష్ వేరే హెరిటేజ్ ఫ్రెష్ రీటైల్ చేస్తుంటే అది ఫ్యూచర్ గ్రూప్ కిందది అని చెప్పాం. ఆమాత్రం కూడా తెలియకుండా బురద జల్లాలి కాబట్టి బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః చంద్రబాబునాయుడు గారు మహిళా బిల్లు మీద మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(SRI NARA CHANDRABABU NAIDU)ః ఈ హౌస్‌లో మిగతా సమస్యలన్నీ గాలికి వదిలిపెట్టి 24గంటలు నామీద బురద జల్లితే వారికి ఆనందం. ముఖ్యమంత్రిగారు చాలా హ్యాపీగా ఉంటారు. చల్లండి ఫర్వాలేదు. అధ్యక్షా, నిర్భయ కేసు జరిగిన తరువాత ఈ దేశంలో

(దిశ, దిశ అని అధికారపక్షసభ్యులు అన్నారు)

నిర్భయ ఎవరో తెలియకపోతే ఏమి చేస్తారు? ప్రతిఒక్కదానికి ఏదో ఒకటి అనాలి అనుకుంటే వాళ్లని ఎవరేమి చేయగలుగుతారు? నిర్భయ సంఘటన జరిగిన తరవాత దేశమంతా ఒక ఆందోళన చెయ్యడం, సంఘటన దిల్లీలో జరిగినా గ్రామీణ మారుమూల ప్రాంతాలలోని ఆడపిల్లలకు భద్రత ఉందా? బయటికి వెళితే సురక్షితంగా ఇంటికి రాగలుగుతామా? అనే భయం ఏర్పడింది. పిల్లల్ని బయటకు పంపించడానికి ఏ తల్లిదండ్రులు కూడా సాహసం చెయ్యలేని పరిస్థితి వచ్చింది. అందుకే నిర్భయ చట్టాన్ని కూడా తీసుకువచ్చి ఇందులో డబ్బులు కూడా మొబిలైజ్ చేసి కఠినంగా శిక్షించాలని ఆరోజు నిర్ణయం చేస్తూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పార్లమెంటులో చట్టాన్ని తీసుకువచ్చారు. నిన్న దిశపై హైదరాబాద్‌లో జరిగిన సంఘటన చాలా దారుణం. ఘోరాతి ఘోరం. టోల్ గేట్ పక్కనే నలుగురు మనుషులు దారుణంగా దిశపైన అత్యాచారం చెయ్యడమే కాకుండా అతి దారుణంగా చంపి చాలా మూర్ఖత్వంగా, చాలా రాక్షసంగా ప్రవర్తించారు. ఆ సంఘటనలో ఏమి జరిగిందో మనందరం కూడా చూశాం. అదేవిధంగా యూపీలో ఉన్నావ్‌లో జరిగిన సంఘటన కూడా దేశాన్ని కలచివేసింది. అందరిలో కూడా ఒక ఆందోళన. ఒక బాధ. ఒక ఆవేశం. ఈ దేశంలో ఆడపిల్లలకు రక్షణ ఉందా, లేదా? రక్షణ కావాలంటే ఏమి చెయ్యాలి అనే విషయంపైన పెద్దఎత్తున చర్చ జరుగుతున్న సందర్భంలో ఈ ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి మేము ఒక చట్టాన్ని తీసుకువస్తామని చెప్పడం సంతోషం. ఎందుకంటే చట్టాన్ని సమర్థవంతంగా మనం అమలు చేసినప్పుడే మనకు ఫలితాలు వస్తాయి. నిర్భయ చట్టంపై ఈరోజు పార్లమెంటులోగానీ, బయటగానీ చర్చ జరుగుతోంది. నిర్భయకు అన్యాయం చేసిన ఆ నిందుతులపై ఇంతవరకూ యాక్షన్ తీసుకోకుండా ఉన్నారు కాబట్టి నిన్ననే ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకి వాళ్లందరూ క్షమాభిక్ష పెట్టమని కోరితే, క్షమాభిక్ష పెట్టే సమస్యలేదు అని చెప్పి చాలా స్పష్టంగా చెప్పారు. అదేసమయంలో నేను ఇక్కడ ప్రభుత్వాన్ని కోరేది నిర్భయ, దిశ ఇలాంటి సంఘటనలు మన రాష్ట్రంలో కొన్ని జరిగాయి. జరుగుతున్నాయి కూడా. ఇక్కడ ఉండే నాయకులు చరిత్ర గురించి మాట్లాడుతున్నారు. ఇటీవల జరిగిన సంఘటన ఒకటి చూస్తే, తేదీ.08.12.2019న తిరుపతిలో

ముళ్లపూడిలో ఇద్దరు యువకులు లిఫ్ట్ ఇస్తామని చెప్పి ఒక బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితులని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తేదీ.07.12.2019 విజయవాడ బాలికపై పుట్టినరోజు పేరుతో ఇంటికి తీసుకువెళ్లి ఒక యువకుడు అత్యాచారం. బాలికపై అత్యాచారానికి సహకరించిన ఆ యువకుడి తల్లి. వారిద్దరిని అరెస్టు చేశారు. తేదీ.04.12.2019న విజయవాడ భవానీపురంలో పూల డెకరేషన్‌కి వెళ్లిన బాలికపై అత్యాచారం చేసిన సాయి, సాయితోపాటు అతని స్నేహితులు కూడా బాలికపై అత్యాచారం చేశారని పోలీసులకు తల్లి ఫిర్యాదు చేసింది. సాయితోపాటు అతని స్నేహితులపై కూడా కేసులు పెట్టారు. తేదీ.26.11.2019న గుంటూరు జిల్లా వినుకొండ మండలం నీలగంగవరం వివాహితపై కామాంధుడి అత్యాచారం. అత్యాచారం అనంతరం వివాహితపై యాసిడ్ దాడి. ఇరవైరోజులు గడుస్తున్నా ఇంతవరకూ పోలీసులు చర్య తీసుకోలేదని వాళ్ల తల్లిదండ్రుల ఆందోళన. కలికిరి, చిత్తూరు జిల్లాలో వత్తేగల్లులో 10ఏళ్ల బాలికపై యువకుడి అత్యాచారం. గుంటూరులో తేదీ.19.11.2019న సత్తెనపల్లి బాలికపై యువకుడి అత్యాచారం. ప్రేమ పేరుతో బాలికను మోసం చేసిన వెటర్నరీ హాస్పిటల్‌లో కంప్యూటర్ ఆపరేటర్ శివనాయక్. తేదీ.17.11.2019న విశాఖలో ఇద్దరు బాలికలను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసిన నిందితుడు అరవింద్. ఇంకొకపక్కన తేదీ.13.11.2019న మండవల్లి మండలం భైరవపట్నంలో మూడేళ్ల బాలికపై అత్యాచారం.

మ.1.50

తేదీ.6.11.2019న తిరుపతిలోని వెటర్నరీ విశ్వవిద్యాలయంలో అటెండర్‌పై ముగ్గురు ఉద్యోగులు సామూహిక హత్యాప్రయత్నం చేశారు. 28.10.2019న రాజానగరం సెవెన్త్ డే విద్యాసంస్థ ప్రిన్సిపాల్ తమ కుమార్తెపై అత్యాచారం చేసి చంపేశారని విద్యార్థిని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఆ ప్రిన్సిపాల్‌ను తప్పించాలని విద్యార్థులందరూ ఆందోళన చేసిన తరవాత ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకున్నారు. ఆడపిల్లలున్నచోట వారిపై చాలా దారుణాలు జరుగుతున్నాయి. ఏమరుపాటుగా ఉన్నవారిని మోసంచేసి అత్యాచారం చేయడం ఆందోళనగా మారింది. అనంతపురం జిల్లా సోమందేపల్లి మండలంలో ఈదులబలపురంలో ఒక మహిళను లైంగికంగా వేధిస్తున్న ఒక నాయకుడు ఆమె భర్తను ఒక ఇంట్లో బంధించి ఆమెపై అత్యాచారం చేశాడు. సభ్యసమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఉంది. భర్తను ఇంట్లో బంధించి భర్త కళ్లముందే భార్యపై అత్యాచారం చేయడం ఎంత దారుణమో మనమంతా అర్థం చేసుకోవాలి. తేదీ.20.10.2019న పెదగార్లపాడులో యువకుడు ఒక యువతిపై అత్యాచారం చేశాడు. తేదీ.29.8.2019న పదేళ్ల బాలికపై రాజేశ్ అనే యువకుడు అత్యాచారం చేశాడు. కారులో బాలికలను తీసుకెళ్లి అత్యాచారం చేయడం చాలా నీచమైన పని. 24.8.2019న అరకులో శరబగూడ సమీపంలో బాలికపై అత్యాచారం చేసి బండరాయితో మోది హత్య చేశారు. చిత్తూరు జిల్లా మదనపల్లిలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థినిపై ముగ్గురు యువకులు హంద్రీ-నీవా కాలువ వద్ద అత్యాచారం చేసిన వారిని ముదివేడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిత్తూరులో హార్సిలీ హిల్స్ పర్యటనకు వచ్చిన ప్రేమజంటపై అటవీశాఖ సిబ్బంది యువతిపై అత్యాచారం చేయబోతే ఆ

యువకుడు ప్రతిఘటించగా అటవీ సిబ్బంది పారిపోయారు. చింతూరులో 16.8.2019న బాలికపై అత్యాచారం చేసి హత్య చేశారు. దానిని ఆత్మహత్యగా దుండగులు చిత్రీకరించారు. 15.8.2019న విజయవాడలో వెంకీ అనే ఆటో డ్రైవర్‌తో మరో ముగ్గురు ఒక యువతికి మాయమాటలు చెప్పి ఆమెపై అత్యాచారం చేశారు. అదే విధంగా 8.8.2019లో తూర్పు గోదావరి జిల్లాలో కూడా ఇదే విధంగా ఒక అమ్మాయిపై అత్యాచారం చేశారు. 21.7.2019న యువతిపై ఇద్దరు యువకులు అత్యాచారం చేయగా పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులకోసం గాలించారు. 19.7.2019న పద్నాలుగేళ్ల యువకుడు ఒక బాలికను బెదిరించి అత్యాచారం చేశాడు. 13.7.2019న ఇంటర్మీడియట్ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం చేశారు. ఓగిశపేటలో 13 ఏళ్ల బాలికపై అన్నయ్య వరుసయ్యే యువకుడు అత్యాచారం చేశాడు. కాకినాడలో నలుగురు యువకులు అమ్మాయిని వేధించి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఇలాంటి సంఘటనలు చాలా ఎక్కువగా జరిగాయి.

ఒంగోలులో 23.6.2019న ఒక మైనర్ బాలికపై వైసీపీ కార్యకర్త షేక్ బాజీ మరో ఐదుగురితో కలసి అత్యాచారం చేశాడు. అనంతపురం జిల్లా సోమందేపల్లి మండలంలో ఈదులబలపురంలో వైసీపీ నాయకుడు ఆదినారాయణరెడ్డి ఒక మహిళను లైంగికంగా వేధిస్తున్న నాయకుడు భర్తను ఇంట్లో బంధించి అతని భార్యపై అత్యాచారం చేశాడు. తూర్పుగోదావరి జిల్లా కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో ఈ ప్రభుత్వం వాలంటీర్‌గా నియమించిన పాలెపు మాధవవర్మ ఒక మహిళను లైంగికంగా వేధించగా ఆమె ఆత్మహత్య చేసుకుంది. దాచేపల్లి మండలం పెదగార్లపాడులో నరేంద్రరెడ్డి అనే యువకుడు ఒక బాలికపై అత్యాచారం చేస్తే వారికి నేను అండగా నిలబడిన తరవాత ప్రభుత్వంనుంచి అయిదు లక్షల రూపాయల పరిహారం ఇచ్చారు. కర్నూలు జిల్లా బేతంచెర్ల మండలం సిమెంట్‌నగర్‌లో వాలంటీర్‌గా పనిచేస్తున్న చింతకుంట శేఖర్ అనే వ్యక్తి ఒక మహిళపై అత్యాచారం చేశాడు.

మిస్టర్ స్పీకర్(**MR.SPEAKER**)**:** చంద్రబాబు నాయుడుగారూ, మీ దగ్గరున్న సమాచారం ప్రభుత్వానికి ఇవ్వండి. దానితోబాటు సూచనలు ఇవ్వండి. చంద్రబాబు నాయుడు గారూ, **we are all very much concerned about the protection of women.** మహిళల కోసం చట్టాన్ని చేసేందుకు మీరు మంచి విలువైన సూచనలు ఇవ్వండి. తప్పకుండా ప్రభుత్వం మీ సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుంటుంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(**SRI NARA CHANDRABABU NAIDU**)**:** అధ్యక్షా, ఆడపిల్లలపై అత్యాచారం చేసినట్లు హిందూపురం పార్లమెంట్ సభ్యునిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదై ఉంది. పేపర్లు అన్ని కూడా ఉన్నాయి. పార్లమెంటులో కూడా కోడై కూసే పరిస్థితి ఉంది. పోలీసు స్టేషన్‌లో కూడా ఎఫ్ఐఆర్ నమోదైనది. ఈ పేపర్లు కూడా మీకు పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః మీరు పంపించండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU)ః అధ్యక్షా, నేను హిందూపూర్ పార్లమెంటు సభ్యునిపైన అత్యాచారం కేసు ఉందని చెబుతున్నాను. ఆ విషయం రికార్డులలో కూడా ఉంది, చూసుకోండి. వాటిని మీకు పంపిస్తున్నాను.

శ్రీఅంబటి రాంబాబు(SRI AMBATI RAMBABU)ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో మహిళల భద్రత మీద స్వల్పకాలిక చర్చ జరిగిన తరవాత ఒక మంచి చట్టాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేద్దామని, అందుకు ప్రధాన ప్రతిపక్ష నాయకులు మంచి సలహాలు ఇస్తే బాగుంటుందనే ఉద్దేశంతో చాలా ఉదారంగా అడిగారు. కానీ అలా అడగకూడదు. మహిళలపై అత్యాచారాల గురించి చర్చ జరుగుతున్నంతసేపు ఉల్లిపాయ, ఉల్లిపాయ అని చాలా గందరగోళం చేసినప్పటికీ సదుద్దేశంతో మహిళలపై వేధింపులు అరికట్టాలనే విషయంలో చట్టాన్ని తీసుకురావాలనే ప్రయత్నంలో ప్రధాన ప్రతిపక్ష నాయకులను సలహా అడిగితే వారు ఇవ్వాలి. సలహాలిచ్చే క్రమంలో నేరాల చిట్టా అంతా చదవడం, వైసీపీ కార్యకర్తలు అలా చేశారు, ఇలా చేశారని చెప్పడం, ఏకరువు పెట్టడం సంప్రదాయమా? ఇది మంచి పద్ధతేనా? మంచి చట్టాన్ని తీసుకొచ్చేందుకు వారికి చేతనైతే సలహాలు ఇవ్వమనండి. వారు సలహాలు ఇవ్వలేకపోతే కూర్చోవాలి. మంచి చట్టాన్ని తెచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. కానీ సందు దొరికినప్పుడల్లా వైసీపీ కార్యకర్తల మీద ఉన్న కేసులు, మరొకరి మీద ఉన్న కేసుల గురించి చెప్పడమెందుకు? సందర్భం వచ్చినపుడు చెబితే ఈ సభ వింటుంది, అసంబద్ధంగా మాట్లాడడం ప్రధాన ప్రతిపక్ష నాయకులకు సమంజసం కాదు, గౌరవం కాదు. ఈ విషయం తెలుసుకుని వీలైతే సలహాలివ్వమనండి, లేదంటే కూర్చోమనండి. చట్టం ఏవిధంగా చేయాలో జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మీద్వారా వారికి మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో మామీద విమర్శలు చేయడానికి ప్రయత్నం చేస్తే మేం కూడా ప్రతివిమర్శలు చేసే పరిస్థితి వస్తుంది కాబట్టి ప్రధాన ప్రతిపక్ష నాయకులు గమనించాలి. మీరు కూడా వారిని అంతవరకే మాట్లాడించే ప్రయత్నం చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU)ః అధ్యక్షా, గురివింద సామెతను అందరూ గుర్తుపెట్టుకోవాలి. అంబటి రాంబాబుగారు చాలా పెద్ద మనిషి, అవతలివారు మాట్లాడినపుడు కూడా వారించి ఉంటే నేను ప్రస్తుతించేవాడిని. వారికి అపుడు ఆనందం, ఇపుడు మేం విమర్శిస్తుంటే వారికి బాధ కలుగుతున్నది. నేను సభ్యుల పేర్లు చెప్పను, అలా చెప్పడం సభ్యత కూడా కాదు. నిర్భయ చట్టం వచ్చిన తరవాత నిర్భయ నిందితులమీద ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని దిశ సంఘటన జరిగిన తరవాత నిర్భయ తల్లిదండ్రులు బాధపడిన విషయం గుర్తుంచుకోవాలి. ఈరోజు ఈ సభలో ఆడపిల్లలపై అత్యాచారాలు, అఘాయిత్యాల విషయంలో మనం మాట్లాడేటప్పుడు రాజకీయ నాయకులుగా మన నాయకులను, కార్యకర్తలను నియంత్రించడమే

కాకుండా ప్రభుత్వం ఒక చట్టం తేవాలనుకున్నప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలో ఏమి జరిగిందని ఆత్మవిమర్శ చేసుకొని ఆవిధంగా ముందుకు వెళితే దానివలన ఫలితాలు వస్తాయని నేను మీద్వారా ప్రభుత్వానికి గుర్తుచేశాను.

మ. 2.00

అధ్యక్షా, నేను ఒకటే చెబుతున్నాను. ఎంత మంచి చట్టమైనా దానిని అమలు చేసే ప్రభుత్వ పెద్దలకు చిత్తశుద్ధి కూడా చాలా ముఖ్యం. నిన్న దేశమంతా చర్చ జరిగింది. న్యాయస్థానాలు గానీ, పోలీసులు గానీ ఉన్నా నిర్భయ చట్టాన్ని ఇంకా పకడ్బందీగా మనం అమలు చేసే పరిస్థితి వచ్చి ఎవరైనా సరే ఆడపిల్లల మీద చేయి వేసే పరిస్థితి వస్తే, అదే వారికి కడపటి రోజు అనే విషయం వాళ్లు గుర్తు పెట్టుకుంటే ఎవరూ ఇలాంటి సాహసం చేయరు. అలాంటి కఠిన చర్యలు తీసుకోవలసిందిగా ఈ శాసనసభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విషయాన్ని నేను చాలాసార్లు చెప్పాను. ఎవరైనా, ఎంత గొప్పవాడైనా సరే, రాజకీయంగా వారికి పలుకుబడి ఉన్నా సరే, సమాజంలో చట్టాలలో ఉండే లొసుగులను చూసుకుని ఏదో ఒక విధంగా ఆడపిల్లలను ఇబ్బంది పెట్టాలనుకుంటే మాత్రం వాళ్లపైన కఠినంగా వ్యవహరించాల్సిన అవసరముంది. ఇప్పటికే చట్టాలున్నాయి. మీరు ఇంకా ఇంప్రూవ్ చేస్తామంటున్నారు. జాతీయ స్థాయిలో ఉండే చట్టాలను ఇంకా స్టడీ చేయండి. మన దగ్గర ఉండే చట్టాలను స్టడీ చేయండి. ఇంకా పకడ్బందీగా మీరు ప్రొవిజన్స్ పెట్టండి. మీరు పెట్టే బిల్లును పూర్తిగా సమర్థించడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని ఈ సభలో ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి హామీ ఇస్తున్నాను. ఇప్పుడు కూడా మరలా ఒకసారి కోరుతున్నాను. ఇప్పటికే చాలా జరిగాయి. ఒక ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయండి. తక్షణమే న్యాయం జరిగేలా మనం వ్యవహరిస్తే, ఇలాంటి వాళ్లపట్ల చాలా నిర్మొహమాటంగా కఠినంగా వ్యవహరించి శిక్ష సత్వరమే పడేలా చేస్తే వాళ్లు భయపడతారు. ఇంకొక రు ఇలాంటి సాహసం చేయాలంటే భయపడతారు. అలాంటి సంఘటనలన్నింటికీ సంబంధించి ఒక ప్రత్యేమైన కోర్టు పెట్టి, వారి కుటుంబాలను కూడా ఆదుకునే పరిస్థితిని తీసుకురండి. వారికి కూడా ఒక భరోసాను ఇవ్వండి. ఒక నమ్మకమివ్వండి. జరగబోయే కేసులన్నింటికీ కూడా ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకుని రండి. అన్ని స్టడీ చేయండి. అందులో ఏదైనా ఉంటే మేము కూడా సలహాలు ఇస్తాము. ఫైనల్‌గా ఈ దేశంలో ఆడపిల్లలకు రక్షణ ఉండవలసిన అవసరముంది. ఎవరైనా అలాంటి కార్యక్రమాలు చేస్తే కఠినంగా వ్యవహరించే ప్రభుత్వ యంత్రాంగం, దానికి సపోర్ట్ చేసే చట్టం ఉండవలసిన అవసరముంది. అటువంటి బిల్లును తీసుకుని రావలసిందిగా మరొకసారి కోరుతూ దానికి పూర్తిగా సహకరిస్తామని మీద్వారా ప్రభుత్వానికి హామీ ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారిని సలహా ఇవ్వమని అడిగితే సలహాలు తప్ప మిగతావన్నీ ఏ రకంగా విమర్శించాలో అదే పనిగా వెతుక్కుని, వెతుక్కుని దానిమీద పిహెచ్‌డీ చేసి, స్టడీ చేసి, డేటా తీసుకుని వచ్చి పాపం ఈనాడు

పేపర్ కటింగ్‌లు, ఆంధ్రజ్యోతి పేపర్ కటింగ్‌లు తీసుకుని వచ్చి తేదీలతో సహా చెప్పడం మొదలు పెట్టారు. మంచిదే. అధ్యక్షా, ఉద్దేశాలు ఏమైనా కూడా ఫ్యాక్ట్స్‌లోకి వెళదాము. అధ్యక్షా, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికి ఆరు నెలలే అయింది. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం పరిపాలన చేసింది. చంద్రబాబు నాయుడు గారు పరిపాలన చేసిన ఈ 5 సంవత్సరాల్లో comparative statement of crimes against women in Andhra Pradesh for the years from 2014 to 2019. 2014లో crimes against women 13,549 కేసులు నమోదు కాగా, 2015లో 13,088, 2016లో 13,948, 2017 లో 14,696, 2018 లో 14,048 నమోదయ్యాయి. Dowry murders, dowry deaths, abetment of suicide, harassment, women murder, D.P.Act, Rape cases, child abduction, outraging of modesty, bigamy. అధ్యక్షా, 2014లో రేప్ కేసులు 937, 2015లో 1014, 2016లో 969, 2017లో 1046, 2018 లో 1096 నమోదయ్యాయి. Outraging of modesty చిన్న పిల్లలను వంచనతో బిస్కెట్ ఇస్తామని, లాలీపాప్ ఇస్తామని, బైక్ ఎక్కించుకునో, లేక పక్కకు తీసుకు వెళ్లి మూడేళ్ల చిన్నారులు, ఆరేళ్ల పిల్లలను, చిన్న పిల్లలని చూడకుండా అన్యాయంగా వాళ్ల మీద అత్యాచారం చేస్తున్న పరిస్థితులు. Outraging of modesty 2014లో 4032 కేసులు, 2015లో 4114 కేసులు, 2016లో 4477 కేసులు, 2017లో 4672, 2018లో 4215 కేసులు నమోదయ్యాయి. కొంత మంది పెద్ద పెద్ద నాయకులు కూడా ఈ మధ్య కాలంలో ఒకరు సరిపోరు, ఇద్దరు సరిపోరు, ముగ్గురు సరిపోరు, నలుగురు భార్యలు కావాలని రకరకాలుగా జరుగుతున్నది. దీనిని polygamy అంటారు. ఇటువంటి కేసులు 2014లో 2016, 2015లో 264 కేసులు, 2016లో 240, 2017లో 262 కేసులు, 2018లో 195 కేసులు నమోదయ్యాయి.

అధ్యక్షా, ఒకసారి మనం ఆలోచన చేయాలి. Protection of Children from Sexual Offences Act (పోక్సో యాక్టు) ఒకసారి గమనిస్తే ఎంత దారుణమైన పరిస్థితుల్లో మన రాష్ట్రం ఉందో అర్థమవుతుంది. 2016లో ఈ కేసులు 830, 2017లో 1069, 2018లో 1229 కేసులు నమోదయ్యాయి. చంద్రబాబు నాయుడు గారు వేలెత్తి చూపించాలని ఈ ప్రభుత్వం ఆరు నెలల్లో సరిగ్గా పనిచేయలేదు కాబట్టి ఇవన్నీ జరుగుతున్నాయి, ఈ ప్రభుత్వం తప్పు చేస్తున్నది. ఈ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ లేకుండా పోయింది. ఈ ప్రభుత్వంలో ఇన్ని జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వానికి సలహా ఇవ్వమని అడిగితే, సూచనలు ఇవ్వమని అడిగితే, సూచనలు, సలహాలు పక్కనబెట్టి వేలెత్తి ఎలా చూపించాలి అన్న ఆరాటంతో ఆయన చేసిన విమర్శలకు ప్రతి విమర్శ ఇది. అధ్యక్షా, నేను చెప్పేది ఒకటే.. మేము అధికారంలోకి వచ్చి కేవలం ఆరు నెలలే అయింది. అయినప్పటికీ జరుగుతున్న ఘటనలు నన్ను కలచివేశాయి. జరుగుతున్నది సరిగ్గా జరగడం లేదని నా మనసు కదిలించి వేసింది కాబట్టే దీనిని మార్చాలన్న తపన, తాపత్రయమే ఈ రోజు ఈ చట్టసభలో దీనిని పెట్టడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

ఏమి చేస్తే ఇది మారుతుంది, ఏమి చేయగలిగితే దీనిలో మార్పులు తీసుకు రాగలుగుతాము అన్న సూచనలు, సలహాలు తీసుకుని ఒక చట్టం తేవాలన్న తపనతోనే ఈరోజు నేను ఇక్కడ నిలబడి ఉన్నాను. ఈరోజు నేను సూచనలు, సలహాలు కూడా అడుగుతున్నాను.

మ. 2.10

అధ్యక్షా మొన్న ఒక ఘటన జరిగింది. హైదరాబాద్‌కు సమీపంలో దిశా ఇన్సిడెంట్. ఇది నిజంగా సమాజమంతా సిగ్గుతో తలవంచుకోవాల్సిన ఘటన. ఒక అమ్మాయి లేక ఒక డాక్టరు 26 ఏళ్ల చిన్నారి ఆమె. పాపం టోల్‌గేట్ దగ్గర టోల్ కట్టడం కోసం బైక్ దిగితే నలుగురు వ్యక్తులు వచ్చి బైక్‌ను పంక్చర్ చేసి ఆమెను అక్కడే ఉండేటట్లు చేసి, ఆ పంక్చర్‌ను రిపేర్ చేస్తామని చెప్పి ప్రక్కకు తీసుకెళ్లి రేప్ చేసి కాల్చేసిన ఘటన మన కళ్లముందే కనిపిస్తోంది. అటువంటి ఘటన జరిగినప్పుడు ఎలా స్పందించాలి? పోలీసులు ఎలా స్పందించాలి? రాజకీయ నాయకులు ఎలా స్పందించాలి? ఎవరైనా ఎలా స్పందించాలి? ఎలా స్పందించాలని ఆలోచన చేస్తే నాకు నిజంగా బాధనిపించింది. ఇటువంటి ఘటనే మన రాష్ట్రంలో మనకే జరిగితే మనమేలా స్పందించాలి. మన పోలీసులు ఎలా స్పందించాలని ఒక్కసారి మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. కారణమేమంటే ఆ సంఘటనను టీవీల్లో చూసిన తర్వాత ఆమె తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన, బాధ చూసిన తర్వాత నిందితులను కాల్చేసినా తప్పులేదని అందరూ అనుకున్నారు. నాకు కూడా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇద్దరూ ఆడపిల్లలే. నాకు చెల్లెలుంది. నాకు భార్య ఉంది. ఒక్కటే భార్య నాకున్నది. నాకు ఆడపిల్లలు ఉన్నారు. ఎవరైనా ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడితే ఒక తండ్రిగా నేను ఎలా స్పందించాలి? వాళ్లకు ఏ రకమైన శిక్ష పడితే నాకు ఉపశమనం కలుగుతుందని నేను ఆలోచన చేయాలి? కానీ జరిగిందేమిటి? మీడియా టీవీ ఛానెల్స్ అన్నీ కూడా తప్పు జరిగిందని గొప్పగా చూపించాయి. తెలంగాణ ప్రభుత్వం, **Hats off to KCR garu and Police Officers** అని ఈ చట్ట సభ నుండి చెబుతున్నాను. ఆ ప్రభుత్వం రియాక్ట్ అయ్యింది. జరగకూడని పరిస్థితుల్లో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇదే సినిమాల్లో జరిగితే, హీరో ఏదైనా ఎన్‌కౌంటర్ చేయిస్తే అందరం చప్పట్లు కొడతాము. సినిమా బాగుంటుంది, హిట్ అవుతుంది. కానీ అదే నిజజీవితంలో దమ్మున్న వాళ్లు ఎవరైనా ఏదైనా చేస్తే ఏమి జరుగుతుంది. **National Human Rights Commission** అట, ఢిల్లీ నుంచి టకటకా పరిగెత్తుకుంటూ వస్తున్నారు. వచ్చి జరిగింది తప్పట, జరిగింది ఇలా జరగకూడదట, ఇలా ఎందుకు చేశారట అని నిలదీస్తున్న పరిస్థితులను ఇవాళ చూస్తున్నాము. ఇంత దారుణమైన పరిస్థితుల్లో ఈరోజు చట్టాలు ఉన్నాయి. ఎందుకు ఈ రకమైన పరిస్థితులు వస్తున్నాయి? ఒక ఇన్సి డెంట్ జరిగితే నిర్భయ చట్టాన్ని తీసుకొచ్చామని ఇంతకు ముందు అన్నారు. అవును వాస్తవం నిర్భయ చట్టాన్ని తీసుకొచ్చాము. ఢిల్లీలో ఒక ఘటన జరిగితే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకూడదు, జరిగిన వెంటనే శిక్ష పడాలని నిర్భయచట్టాన్ని తీసుకొచ్చారు. ఆ నిర్భయచట్టం ఏమి చెబుతోంది? నాలుగు నెలల్లో తీర్పునివ్వాలి, నాలుగు నెలల్లో శిక్ష వేయాలని

చెబుతోంది. కానీ ఏమి జరుగుతోంది? ఏడేళ్లు అయిపోయింది. నిర్భయబాధితులు ఇవాల్టికి కూడా తిరుగుతున్నారు. నిర్భయకేసులో హంతకులకు ఇవాల్టికి కూడా ఎటువంటి శిక్షలు పడని పరిస్థితుల్లో చట్టాలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చట్టాలు ఉన్న నేపథ్యంలో ప్రతి మహిళ, ప్రతి చెల్లి ఇవాళ ఎదురు చూస్తున్నారు. ఏదైనా ఇన్సిడెంట్ జరిగితే వాళ్లకు కావాల్సిందేమంటే వెంటనే ఏదైన చర్య ఉండాలి, వెంటనే ఏదైనా ఉపశమనం రావాలని ఆ తల్లిగానీ ఆ చెల్లి గానీ ఆ తల్లిదండ్రులు గానీ, ఇవాళ ప్రతి ఒక్కరు ఎదురు చూస్తున్నారు. ఆ విధంగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో ఇవాళ మన రాష్ట్రం కూడా అదే దిశగా ఆలోచన చేస్తోంది. మన రాష్ట్రం కూడా అదే దిశలో ఇవాళ మన ఇంట్లో ఉన్న, మన రాష్ట్రంలో ఉన్న మన ఆడ పిల్లలందరు ఎదురు చూస్తున్నారు. ఎవరైనా చట్టాన్ని వాళ్ల చేతుల్లోకి తీసుకుని టకటక కాల్చేయాలని ఎవరూ అనుకోరు. కానీ జరుగుతున్న జాప్యం చూసినప్పుడు, శిక్షపడదు ఇక తప్పు చేసినా కూడా దోషులు తప్పించుకుని పారిపోగలుగుతారు, సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతుంటాముగానీ ఎటువంటి న్యాయం జరగదని అనిపించినప్పుడు, కోర్టులు కేసుల విషయంలో ఇంత జాప్యం చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పుడు, శిక్ష పడదని అపనమ్మకం కలిగినప్పుడు, ఇటువంటి పరిస్థితుల్లో ఆ దోషులను కాల్చేసిన వాళ్లను హీరోలుగా భావించి చప్పట్లు కొట్టే పరిస్థితుల్లో మన సమాజం ఉంది.

అందుకనే ఈ చట్టాలు మారాలి. ఏదైనా తప్పు జరిగితే స్పందించే ధోరణి మారాలి. ఏదైనా తప్పు జరిగితే వెంటనే స్పందించే పరిస్థితి రావాలి. ఆ వెంటనే స్పందించే దాని కోసం చట్టాలు ఇంకా గట్టిగా బలపడాలి. ఏదైనా శిక్ష పడే దానికి, రెడ్‌హ్యాండెడ్‌గా అంటే ఏదైనా ఒక క్రైమ్ కంక్లూజివ్ ఎవిడెన్స్‌తో ఏదైనా సంఘటన జరిగితే, కంక్లూజివ్ ఎవిడెన్స్ అంటే రెడ్ హ్యాండెడ్‌గా – అంటే మొన్న జరిగిన దిశా ఇన్సిడెంట్. కంక్లూజివ్ ఎవిడెన్స్ అంటే మన కళ్లముందే అంతా కనిపిస్తోంది. ఆ ఇన్సిడెంట్ జరిగిందని వీడియో కెమేరాల్లో చూపించారు. ఆ మనుషులు ఆ పాప దగ్గరకు వెళ్లడం, ఆ పాపను తీసుకుని పోవడం, పంక్చర్ చేయడం అన్నీ కూడా వీడియో కెమేరాల్లో కనిపిస్తున్న నేపథ్యంలో రెడ్‌హ్యాండెడ్‌గా దొరుకుతున్న పరిస్థితుల్లో, కంక్లూజివ్ ఎవిడెన్స్‌లు కనిపిస్తుంటే, కంక్లూజివ్ ఎవిడెన్స్ అంటే రెడ్‌హ్యాండెడ్‌గా దొరుకుతున్న వ్యక్తులను ఏమి చేయాలని మనమంతా ఈ చట్ట సభల్లో ఆలోచన చేయాలి. ఇలాంటి దుర్ఘటనలు జరిగినప్పుడు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికితే కొన్ని దేశాలల్లో గన్ను ఎక్కుపెట్టి కాల్చి చంపే విధానాలు అమల్లో ఉన్నాయి. మన రాష్ట్రంలోకానీ మన దేశంలో కానీ ఇంకా కొంత చట్టాలను సవరించి ఇంకా కొంత యాక్సెప్టబుల్ పరిస్థితిలోకి తీసుకురాగలిగే చట్టాన్ని తీసుకురావాలి. వారం రోజుల లోపు ఇన్వెస్టిగేషన్‌ను పూర్తి చేయాలి. ఈ లోపల డిఎన్ఏ రిపోర్టు, మిగిలిన రిపోర్టులు ఏమేమి తెప్పించుకోవాలో అవన్నీ పూర్తి చేయాలి. వారం రోజుల లోపు ఇన్వెస్టిగేషన్‌ను పూర్తి చేయాలి. ఆ తర్వాత రెండు వారాల లోపు ట్రయల్ కూడా పూర్తి చేసి, మూడు వారాల్లో 21 పని దినాల లోపల వీళ్లకు ఏకంగా ఉరి శిక్ష పడే విధంగా చట్టాలను తీసుకురాకపోతే శాటిస్‌ఫ్యాక్షన్ అనేది రాదు. అప్పుడే ఈ వ్యవస్థలో మార్పు వస్తుంది. ఏదైనా స్పీడ్‌గా డిస్పోజ్ కావాలి. క్యాపిటల్ పనిష్‌మెంట్ అన్నది ఉంటుందన్న భయం

రావాలి. అప్పుడే ఈ వ్యవస్థలో మార్పులు వస్తాయి. ఈ దిశగా ముందడుగులు వేస్తున్నాము. ఈ దిశగా ముందడుగులు వేయడమే కాకుండా, కోర్టుల విషయంలో కూడా మహిళల కోసం, ఇటువంటి నేరాల కోసం, చిన్న పిల్లల పైన అత్యాచారాలకు పాల్పడినా, మహిళలను మానభంగం చేసినా గానీ, మహిళల రక్షణ కోసం, ఇటువంటి సంఘటనలు ఏవైనా జరిగినట్లయితే ప్రతి జిల్లాలో కూడా ఒక డెడికేటెడ్ కోర్టును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. కేవలం ఇటువంటి కేసులను మాత్రమే పరిష్కరించే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా కూడా అడుగులు వేస్తాం.

అదే విధంగా ఇవాళ సోషల్ మీడియాను చూస్తున్నాము. నిజంగా సోషల్ మీడియాను చూస్తే ఒక్కొక్కసారి చాలా బాధనిపిస్తోంది. ఎందుకంటే ఆ సోషల్ మీడియా biased గా కేవలం వేరే వ్యక్తుల మీద బురదజల్లడం కోసం ఎటువంటి మనస్సాక్షి అనేది లేకుండా ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా దిగ జారిపోయిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో సోషల్ మీడియాలో కూడా ఆడవాళ్లను రక్షించే కార్యక్రమం జరగాలి.

మ. 2.20

సోషల్ మీడియాలో ఆడవాళ్ల గురించి ఎవరైనా నెగెటివ్‌గా పోస్టింగ్ చేస్తే వాళ్లకు శిక్ష పడుతుంది అన్న భయం ఉంటేనే తప్ప ఇది ఆగదు అధ్యక్షా. ఆ దిశగా కూడా చట్టాల్లో మార్పులు తీసుకువచ్చేందుకు అడుగులు వేస్తున్నాం. ఇటువంటి పోస్టింగ్స్ చేసిన వారిని Section 354E ద్వారా శిక్షించే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ముందు ఉంది. మన ప్రభుత్వం ఏర్పడిన తరువాత జీరో ఎఫ్ఐఆర్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. Zero FIR means, anywhere, an FIR can be lodged in any Police Station. ఇది ఇప్పటికే తీసుకు వచ్చాము. దీనిని కూడా చట్టం పరిధిలోనికి తీసుకువచ్చే కార్యక్రమం చేయబడుతుంది, అటువంటి కార్యక్రమాలు కూడా జరగాలి. అధ్యక్షా, ప్రధానంగా మనిషి రాక్షసుడు ఎప్పుడు అవుతాడంటే మనిషి తన సెన్స్ ఎప్పుడు కోల్పోతాడన్నది గమనిస్తే మనిషి మద్యం సేవిస్తే.. ఆ సేవించే సమయంలో మరో నలుగురు తోడైతే వారంతా మద్యం తాగుతూ ఒక చోట కూర్చుంటే మనుష్యుల ఆలోచనలు మారుతాయి, మనుష్యులు రాక్షసులు అవుతారు. ఇటువంటివి నిలుపుదల చేయడం కోసమే, నిజంగా ఇటువంటివి జరుగకూడదనే ఉద్దేశంతోనే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పర్మిట్ రూమ్‌లు రద్దు చేశాం. ఐదారు మంది మనుషులు కూర్చొని మద్యం సేవించే సమయంలో మనుష్యులు మృగాలు అవుతారు. ఆ పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతోనే ఒక పద్ధతి ప్రకారం మద్యాన్ని నియంత్రించే కార్యక్రమం చేస్తున్నాం. గ్రామాలలోని 43వేల బెల్టు షాపులను కూడా తొలగించామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

Sir, another thing is Pornography. ఈ మధ్యకాలంలో చిన్నపిల్లలను చెడగొడుతుంది ఏంటంటే the advent of phone. ఈ స్మార్ట్ ఫోన్స్‌తో జరిగే నష్టం ఏమిటంటే ఫోన్‌లో ఇంటర్నెట్ కనెక్షన్, ఇంటర్నెట్‌తోపాటు pornography websites మీద ఎంత బ్యాన్ ఉన్నా కూడా pornography

ఇప్పటికీ కట్టడి చేయలేని పరిస్థితి. **Porn Sites** కు సంబంధించి ఐపీ అడ్రస్‌లు అన్నీ కూడా బ్లాక్ చేసే పరిస్థితి ఉన్నా కూడా ఇంకా **pornography** కనిపిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఇవన్నీ మార్పులకు లోను కావాలి. వీటన్నింటినీ మార్పులకు లోను చేస్తూ బుధవారం ఇదే చట్టసభలో మరో విప్లవాత్మకమైన చట్టాన్ని తీసుకురాగలమని ఈ సభద్వారా సగర్వంగా తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 9.00 A.M. tomorrow.

(The House then adjourned at 2.23 P.M. to meet again at 9.00 A.M. on Tuesday, the 10th December, 2019)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”